
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 27, ఆగష్టు 2025 | 16 పేజీలు



విఘ్నేశ్వరుడి పూజకు అత్యంత ప్రాధాన్యత

నిర్విఘ్నంగా పనులు పూర్తి కావాలని పూజలు

భారతీయులు జరుపుకునే ముఖ్యమైన పండుగ

వినాయక చవితి విఘ్నేశ్వరుడి పుట్టినరోజును వినాయక చవితిగా జరుపుకుంటారు

ఉత్సవాలకు స్ఫూర్తి బాలగంగాధర్ తిలక్

ఉత్సవాలపై పోలీసు శాఖ నిఘా

ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచన

నేడు వినాయక చవితి పర్వదినం

# కొలువుదీరిన గణనాథులు

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట) : తెలుగు సంవత్సరంలో మొదటి పండుగ వినాయక చవితి తో ప్రారంభమవుతుంది. ఏ శుభ కార్యక్రమం తలపెట్టిన మొదటగా విగ్నేశ్వరుడు పూజతో ప్రారంభిస్తారు. ఎలాంటి విఘ్నాలు కలగకుండా పనులు నిర్విఘ్నంగా ముందుకు సాగాలని విఘ్నేశ్వరుడి పూజ చేస్తారు. ఆ తర్వాతనే మిగిలిన కార్యక్రమాన్ని కొనసాగిస్తారు. ఈ క్రమంలోనే తెలుగు సంవత్సరం లో ప్రథమ పండుగ వినాయక చవితిగా చెప్పుకుంటాం. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా నేడు గణనాథులు కొలువు దీరనున్నారు. ఈ మేరకు వినాయక మండపాలను సిద్ధం చేశారు. వినాయక విగ్రహాలను మండపాల వద్దకు చేర్చారు. వినాయక నవరాత్రుల ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసుకున్నారు.

పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ వేడుకలకు సిద్ధమయ్యారు. పోలీసుల అనుమతి తీసుకొని మండపాలను ఏర్పాటు చేశారు. విద్యుత్ శాఖ అధికారుల ఆదేశం మేరకు 500 రూపాయలు డిడి చెల్లించి విద్యుత్ కనెక్షన్ పొందారు. అంతేకాకుండా ఆయా శాఖల అధికారుల సూచనలను, నియమ నిబంధనలను పాటిస్తూ నవరాత్రుల వేడుకలు జరుపుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారు. డీజే లకు అనుమతి ఇవ్వలేదు. వినాయక మండపాల వద్ద అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని అధికారు లు సూచించగా అందుకు అనుగుణంగా ఉత్సవ కమిటీల సభ్యులు కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు. భారతీయులు జరుపుకునే అతి ముఖ్యమైన పండుగలలో వినాయక చవితి ఒక పండుగ. పార్వతీ పరమేశ్వరుల కుమారుడైన వినాయకుడి పుట్టినరోజును వినాయక చవితిగా జరుపుకుంటారు. భాద్రపద మాసం శుక్ల చతుర్థి మధ్యాహ్న శుభ సమయంలో హస్తా నక్షత్రంలో చవితి ఉత్సవాలు ప్రారంభమవుతాయి.

2 లో..







## సహకారంలో వాళ్లదే.. హవా



ప్రభాతవార్త -భువనగిరి

పదవీ కాలం ముగిసినా సహకార సంఘాల పొడిగింపు ఉత్తర్వుల అస్పష్టత చట్ట విరుద్ధ పాలనకు దారి తీసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సహకార సంఘాల పదవీ కాలాన్ని తిరిగి రెండో పర్యాయం పొడిగించింది. వాస్తవానికి ఫిబ్రవరి 14, 2025న రాష్ట్ర వ్యాప్తంగా సహకార సంఘాల పదవీ కాలం ముగిసింది.

అందని ఉత్తర్వులు..

కుర్చీ వదలని చైర్మన్లు

జిఓ జారీ అయినా మౌకిక ఆదేశాలతో నిల్చిన ఉత్తర్వులు

ఇదే అదునుగా కొనసాగుతున్న ఆరోపణలు ఎదుర్కొంటు కొనసాగుతున్న చైర్మన్లు

ఉత్తర్వులు లేకుండా పదవుల్లో కొనసాగడం చట్ట విరుద్ధమంటున్న నిపుణులు..

అవినీతి వరకలు ఉన్నా అధికారం వదలరు

గాడి తప్పుతున్న సహకార వ్యవస్థ

2 లో..



## తాగునీటి పనులు పూర్తి చేయాలి

ఎస్.డి.ఎఫ్ ద్వారా చేపట్టిన రూ. 109 కోట్ల పనులను 3 నెలల్లో పూర్తి చేయాలి

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశం

నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 26

నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన తాగునీటి పనులను ఈ డిసెంబర్ లోగా పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన

2 లో..

## పోలింగ్ కేంద్రాలు ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్





ఈనెల 28 నుంచి 30 వరకు అభ్యంతరాల స్వీకరణ

ఈనెల 31న అభ్యంతరాల పరిష్కారం

ఈనెల 29న జిల్లాస్థాయిలో రాజకీయ పక్షాల నేతలతో సమావేశం

ఈనెల 30న మండల స్థాయిలో రాజకీయ పక్షాల నేతలతో సమావేశం

సెప్టెంబర్ 2న ఓటర్ల జాబితా విడుదల షెడ్యూల్ ప్రకటించిన ఎన్నికల సంఘం

2 లో..

## కొలువుదీరిన గణనాథులు

**(మొదటి పేజీ తరువాయి..)**

కైలాసంలో పార్వతీ దేవి రాక గురించి విని ఎంతో సంతోషించి తల స్నానం చేయడానికి నలుగు పెట్టుకుంటూ ఆ నలుగుతూ ఒక బాలుని రూపాన్ని తయారుచేసి బొమ్మకు ప్రాణం పోసి ద్వారం వద్ద కాపలాగా ఉంచి ఎవరిని రానివ్వ వద్దని చెప్పింది. బాలుడు సాక్షాత్తు పరమేశ్వరుని ఎదుర్కొని తల్లి ఆనతి నెరవేర్చాడు. ఆ దిక్కారానికి కోపం వచ్చిన పరమశివుడు అతని శిరచ్చేదం గావించి లోపలికి వెళ్ళాడు. ఈ క్రమంలో పార్వతీ దేవి స్నానం ముగించి చక్కగా అలంకరించుకొని పతిదేవుని రాకకై ఎదురుచూస్తుంది. శివునికి ఎదురు వెళ్లి ప్రియ సంభాషణలు చేస్తుండగా ద్వారం దగ్గర ఉన్న బాలుని విషయము చర్చకు వచ్చింది. శివుడు చేసిన పని విని ఎంతో దుఃఖించగా శివుడు కూడా చింతించి గజాసురుని శిరస్సును అతికించి బాలుడిని బతికించాడు. దీంతో గజాననుడిగా పేరుపొందాడు వినాయకుడు. వాహనము ఎలుక. గజాననుడు తల్లిదండ్రులను భక్తిశ్రద్ధలతో కొలిచాడు. కొన్ని సంవత్సరాల తర్వాత పార్వతీ పరమేశ్వరులకు కుమారస్వామి జన్మించాడు. ఆయన వాహనము నెమలి. మహాబలశాలి. ఇది ఇలా ఉండగా 1892 లో ప్రజా వ్యతిరేక అసెంబ్లీ చట్టం ద్వారా హిందూ సమావేశాలపై బ్రిటిష్ ప్రభుత్వం నిషేధాన్ని విధించింది. స్వాతంత్ర సమరయోధుడు లోకమాన్య బాలగంగాధర్ తిలక్ బ్రిటిష్ వారిపై భారత స్వాతంత్రోద్యమం కు మద్దతుగా ప్రజలందరిలో జాతీయ స్ఫూర్తి రగిలించే వచ్చిన అవకాశాలను వదిలిపెట్టలేదు. దేశవ్యాప్తంగా అందర్నీ ఒకటి చేసే సంకల్పంతో నిరంతరంగా సాగుతున్న గణపతి ఉత్సవాలు, శివాజీ ఉత్సవాలు మొదటిసారిగా ప్రారంభించి సాధించాడు. భారతీయుల పూజా మందిరాల్లో జరిగే గణేశ పూజకు సామూహికమైన సామాజికమైన ప్రాధాన్యత అందించడంలో బాలగంగాధర్ తిలక్ చేసిన కృషి ఎనలేనిది. వినాయక చవితి సందర్భంగా నిర్వహించే పూజలో విగ్నేశ్వరుని కథ కూడా అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. సూత మహాముని శవనకాది మహామునులకు విగ్నేశ్వరుని కథ వివరించాడు. గజరూపం గల రాక్షసుడు ఒకరు పరమశివుని కొరకు చేసిన ఘోరమైన తపస్సు ఈ క్రమంలో పరమశివుడు గజాసురుని కడుపులో ప్రవేశించటం ఆ తర్వాత పార్వతీ దేవి మహావిష్ణువును పరమేశ్వరుడిని కాపాడమని ప్రార్థించటము అందుకు మహావిష్ణువు స్పందించిన విషయము విగ్నేశ్వరుని కథలో వివరించడం జరిగింది. విగ్నేశ్వర పూజ సందర్భంగా 21 రకాల ఆకులతో పూజిస్తారు. పుష్పాలతో ఆడంగ పూజ చేస్తారు. విఘ్నేశాధిపత్యం కథను కూడా ఈ సందర్భంగా తెలుసుకుంటారు. విఘ్నేశ్వరుడు, కుమారస్వామి కి సంబంధించిన అంశాలను విగ్నేష్ ఆధిపత్యానికి కారణాలను వివరిస్తారు. గృహాల గుమ్మాలకు మామిడి ఆకులను అలంకరించి, గృహాలను శుభ్రంగా నీటితో కడిగి వినాయక చవితి వేడుకలను జరుపుకుంటారు. పసుపు, కుంకుమ, గంధం, పాలు, పండ్లు, ఉండ్రాళ్ళు, నైవేద్యంగా సమర్పిస్తారు. నవరాత్రుల సందర్భంగా పూజా కార్యక్రమంలో పలువురు దంపతులు పీటలపై కూర్చుంటారు. ఎంతో నిష్టతో కార్యక్రమాలను నిర్వహిస్తారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఈ సందర్భంగా చేపడతారు. ఈ సంవత్సరం వినాయక చవితి పర్వదినం వచ్చేనాటికి భారీ వర్షాలు పడి చెరువులు, కాలువలు, బావులు, ప్రాజెక్టులు పూర్తిగా నిండాయి. గణేష్ నిమజ్జనాలకు నీటి సమస్య లేదు. నవరాత్రుల అనంతరం గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేస్తారు. ఎక్కువ శాతం మట్టి విగ్రహాలను వినియోగించాలని ప్రజలను చైతన్యపరిచారు. అయినప్పటికీ కొందరు రంగురంగుల రసాయనాలతో కూడిన విగ్రహాలను కూడా ఏర్పాటు చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాలను వాడమని సూచించారు. వివిధ పార్టీల నాయకులు మట్టి విగ్రహాలను కూడా పంపిణీ చేయడం జరిగింది. ఉచితంగా విగ్రహాలను ప్రజలకు అందజేశారు. ఇది ఇలా ఉండగా అధికారుల సూచన మేరకు గణేష్ మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా మండపాలను ఏర్పాటు చేసుకున్నారు. రాత్రి 10 గంటల వరకు మాత్రమే ఉత్సవాలను జరుపుకోవాలి. ఉత్సవాల సందర్భంగా ఇబ్బందులు కలిపితే డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని పోలీస్ శాఖ అధికారులు సూచించారు. మండపాల ఏర్పాటుకు ఇనుప పైపులను వస్తువులను ఉపయోగించకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు పోటు చేసుకుంటే టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు ఫోన్ చేయాలని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. వినాయక ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ నిఘా పెట్టింది. గ్రామాల్లో వినాయక విగ్రహాల ఏర్పాటు వివరాలను సేకరించింది. ఎలాంటి ఘర్షణలకు తావు ఇవ్వకుండా ఉత్సవాలను జరుపుకోవాలని పోలీస్ శాఖ అధికారులు సూచించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గణనాథులు వేడుకలకు సిద్ధమయ్యారు. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామాలు ఐదు మున్సిపాలిటీలు, నల్లగొండ జిల్లాలో 844 గ్రామాలు 8 మున్సిపాలిటీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామాలు ఆరు మున్సిపాలిటీల పరిధిలో వినాయక చవితి వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఉత్సవ కమిటీల సభ్యులు కార్యాచరణతో సిద్ధమయ్యారు.

## తాగునీటి పనులు పూర్తి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

నల్గొండ మున్సిపల్ సమావేశ మందిరంలో నల్గొండ మున్సిపల్ పరిధిలో చేపట్టిన తాగునీరు, రోడ్లు, మురికి కాలువలు, పారిశుధ్యం తదితర అంశాలపై మున్సిపల్, ప్రజారోగ్య ఇంజనీరింగ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పట్టణంలో అమృత్ పథకం కింద సుమారు రూ. 56 కోట్ల 75 లక్షలతో చేపట్టిన తాగునీటి ట్యాంకుల నిర్మాణ పనులు డిసెంబర్ లోగా పూర్తిచేసి ప్రజలకు తాగునీరు అందించాలని ఆదేశించారు. అలాగే తాగునీటి ట్యాంకులకు సోర్స్ నుండి నీరు అందించేందుకుగాను అవసరమయ్యే అదనపు నిధులకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. నల్గొండ మున్సిపాలిటీలో రూ. 109 కోట్ల ఎస్డిఎఫ్ నిధులతో చేపట్టిన సిసి రోడ్లు, మురికి కాలువల పనులను 3 నెలల్లో పూర్తి చేయాలని ఆయన ఇంజనీరింగ్ అధికారులతో చెప్పారు. ఒకవేళ నిధులు సరిపోనట్లయితే తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే రాత్రి ,పగలు పనులు నిర్వహించి రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. ఇకపై ఈ పనులపై ప్రతి మంగళవారం తాను సమీక్షిస్తానని మంత్రి తెలిపారు. చందనపల్లి బయోమైనింగ్ డంపింగ్ యార్డ్ ను త్వరితగతిన శుభ్రం చేయించాలని ఆదేశించారు. నల్గొండ మున్సిపలిటీ లోని అన్ని గృహాల నుండి తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా సేకరించాలని, దీనికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి ఇంట్లో యజమానితో పాటు, కిరాయిదారుకు వేరువేరుగా తడి చెత్త, పొడి చెత్త బుట్టలను సరఫరా చేయాలని, ఇందుకుగాను ఎక్కువ చెత్తబుట్టలను కొనుగోలు చేయాలని మంత్రి ఆదేశించారు. వార్డుల వారిగా వార్డు అధికారులు ఇంటి నెంబర్ రాసి చెత్తబుట్టలను సరఫరా చేయాలని చెప్పారు. అంతకుముందు మంత్రి మున్సిపాలిటీలో ఆయా విభాగాలను తనిఖీ చేశారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, పబ్లిక్ హెల్త్ సూపరింటిండెంట్ వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాములు, డీఇ లు కార్తీక్, అశోక్ ,శ్రీధర్ రెడ్డి, ఏఈలు దిలీప్, ప్రవీణ్, అసిం బాబా, ఏసీపీ కృష్ణవేణి, తదితరులు హాజరయ్యారు.

## పోలింగ్ కేంద్రాలు ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్

**(ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణలో భాగంగా ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది. ఏ క్షణాన నోటిఫికేషన్ వచ్చిన ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం సిద్ధమవుతుంది. ఈనెల 29న జరిగే రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ప్రభుత్వము స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై స్పష్టత ఇచ్చే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణకు సిద్ధమవుతుంది. మంగళవారం ఓటర్ల జాబితాలను, పోలింగ్ కేంద్రాల వివరాలను సిద్ధం చేసి ప్రకటించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మేరకు షెడ్యూల్ కూడా ప్రకటించింది. ఓటర్ల జాబితాలను గ్రామపంచాయతీ, మండల పరిషత్ కార్యాలయాల నోటీస్ బోర్డులపై ఈనెల 28న ఉంచాలని ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్ షెడ్యూల్లో పేర్కొంది. ఈనెల 29న జిల్లాస్థాయిలో వివిధ రాజకీయ పక్షాల నాయకులతో సమావేశం నిర్వహిస్తారు. మండల స్థాయిలో వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులతో ఈ నెల 30న సమావేశం మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సమక్షంలో జరుగుతుంది. ఓటర్ల జాబితాలపై అభ్యంతరాలను ఈనెల 28 నుంచి 30 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. జిల్లా పంచాయతీ అధికారి ద్వారా వచ్చిన అభ్యంతరాలను ఈనెల 31న పరిష్కరిస్తారు. తుది ఓటర్ల జాబితాలను సెప్టెంబర్ 2న జిల్లా పంచాయతీ అధికారులు విడుదల చేస్తారు. రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్లు షెడ్యూల్లు పరిశీలిస్తే ఇక స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే సమయం దగ్గర పడుతుంది. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయతీలు ఉండగా కొత్తగా 11 ఏర్పడ్డాయి. నల్లగొండ జిల్లాలో 844 గ్రామ పంచాయతీలు ఉండగా కొత్తగా 24 గ్రామపంచాయతీలు ఏర్పడ్డాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలు ఉండగా కొత్తగా ఏడు గ్రామపంచాయతీలు ఏర్పడ్డాయి. సూర్యాపేట జిల్లాలో 23 జడ్పిటిసి స్థానాలు 235 ఎంపిటిసి స్థానాలను ఖరారు చేస్తూ గతంలోనే ప్రభుత్వం ప్రకటించింది. నల్లగొండ జిల్లాలో 33 జెడ్పిటిసి స్థానాలు 353 ఎంపిటిసి స్థానాలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 జెడ్పిటిసి స్థానాలు 178 ఎంపిటిసి స్థానాలు ఉన్నాయి. కొత్తగా ఏర్పడ్డ గ్రామపంచాయతీలు కాకుండా పాత గ్రామపంచాయతీలను పరిశీలిస్తే ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1741 గ్రామపంచాయతీలు ఉన్నాయి. 20,880 వార్డులు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో పాత గ్రామ పంచాయతీల ప్రకారం 5700 వార్డులు, నల్లగొండ జిల్లాలో 10,128 వార్డులు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 5,052 వార్డులు ఉన్నాయి. ఇంతకుముందే అధికారులు పోలింగ్ కేంద్రాల సంఖ్య, ఓటర్ల జాబితాలను సిద్ధం చేసి ఉంచారు. మరోసారి చూసి సెప్టెంబర్ 2న తుది ఓటర్ల జాబితాలు పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రకటించనున్నారు. ఇప్పటికే జిల్లా కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులు చేరిన సంగతి తెలిసిందే. ఈనెల 18న ఆయా జిల్లా కేంద్రాలకు ఎన్నికలు ఉపయోగించే సిరా సీసాలు తెచ్చారు. పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు సిరాసీసాలు హైదరాబాద్ లోని ప్రింటింగ్ స్టేషనరీ విభాగం నుండి తీసుకురావడం జరిగింది. ఓటర్ల జాబితా మ్యాపింగును అధికారులు పూర్తి చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం జారీచేసిన తాజా హోటల్లో జాబితాను అనుసరించి స్థానిక ఎన్నికలకు ఓటర్ల జాబితా మ్యాపింగ్ చేశారు. కొత్తగా ఏర్పడ్డ గ్రామపంచాయతీలో కూడా ఇక ఈసారి ఎన్నికలు జరగనున్నాయి. ఆయా గ్రామాలలో కొత్త పాలకవర్గాలు కొలువు దీరనున్నాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాలు పోలింగ్ కేంద్రాలను ప్రకటించాలని నోటిఫికేషన్ విడుదల చేయడంతో ఇక గ్రామాల్లో ఎన్నికల వాతావరణము వేడెక్కనుంది.

## "సహకారం"లో వాళ్లదే హవా

**(మొదటి పేజీ తరువాయి..)**

స్థానిక సంస్థలకు ఎన్నికలను నిర్వహించని ప్రభుత్వం పిఎసిఎస్లకు కూడా ఎన్నికలను నిర్వహించలేదు. కాకపోతే సహకార సట్టం బైలా ప్రకారం ఆరు నెలలు పదవీ కాలాన్ని పొడిగించింది. ఈ నెల 14తో పొడిగించిన పదవీ కాలం సైతం ముగిసింది. దీంతో సహకార సంఘాల పదవీ కాలం మరోసారి ఆరు మాసాలు పెంచుతూ ప్రభుత్వం జీఓ జారీ చేసింది. కానీ ప్రభుత్వం జారీ చేసిన జీఓ ఆధారంగా జిల్లాలోని సహకార శాఖ అధికారులు పిఎసిఎస్ల పాలకవర్గాల పొడిగింపును కొనసాగించేలా ప్రత్యేక ఉత్తర్వులు ఇవ్వాల్సి ఉంది. రెండు వారాలు గడిచినా నేటికీ పిఎసిఎస్ పాలకవర్గాలకు డిసిఓల నుంచి పొడిగింపు ఉత్తర్వులు అందలేదు. ఈ పరిణామం పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లను ఒక రకంగా గందరగోళంలో పడేసినా మరో పక్క చట్ట విరుద్ధంగా దర్జాగా పదవులను అనుభవిస్తుండటం విస్మయం పరిచే విషయం. పర్సన్ ఇంచార్జి కమిటీ సభ్యుల కొనసాగేందుకు ఉత్తర్వులు అధికారికంగా అందనంత వరకు పిఎసిఎస్ల లావాదేవీల వ్యవహారాలను కూడా ఆపాల్సి ఉంది. కానీ ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో ఎక్కడా కూడా ఈ నిబంధనలను పాటిస్తున్న దాఖలాలు కన్పించడం లేదు. చట్ట ప్రకారం అయితే పర్సన్ ఇంచార్జీలుగా చైర్మన్లు ఉన్న వారు అధికారిక ఉత్తర్వులు అందేంత వరకు అధికారిక కుర్చీల్లో కూర్చోవడం కూడా సరైంది కాదని సహకార శాఖలో పనిచేసే సీనియర్ ఉద్యోగులు అభిప్రాయ పడుతున్నారు. పదవుల్లో లేని పర్సన్ ఇంచార్జీ చైర్మన్లు కొంత మంది జాయింట్ చెక్ పవర్తో పిఎసిఎస్ సీఈఓలు జరిపే ఆర్థిక లావాదేవీలను కూడా అనుమతించకూడదు. జిల్లా సహకార శాఖ అధికారులు మాత్రం కళ్లు ఉండి చూడలేని గుడి వారన్న చందంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు. ఇదిలా ఉంటే రెండో దఫా పర్సన్ ఇంచార్జీల పదవీ కాలాన్ని పొడిగింపు నిమిత్తం జారీ చేసిన జీఓ ప్రభుత్వం ఈ పర్యాయం కొత్త మార్గదర్శకాలను చేర్చింది. ఏ సహకార సంఘం అయితే ప్రస్తుతం పర్సన్ ఇంచార్జీ కమిటీలుగా కొనసాగే పాలకవర్గ సభ్యులు తమ పదవీ కాలంలో సహకార సంఘాల నిర్వాహణను సహకార చట్టం నిబంధనలకు విరుద్ధంగా పనిచేసినట్లు గానీ, అవినీతి అక్రమాలకు తెరదీసినట్లుగా గుర్తించిన సంఘాలకు పదవీ కాలం పొడిగింపు వర్తింప చేయరాదని స్పష్టంగా పేర్కొన్నా డిసిఓలు మాత్రం దాన్ని ఏమి పట్టించుకోనట్లు వ్యవహరిస్తున్న తీరు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పదవీ కాలం పొడిగించకపోయినా పదవీ కాలం దర్జాగా అనుభవిస్తున్న పర్సన్ ఇంచార్జీల చైర్మన్ల వ్యవహారంపై బహటంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. యాదాద్రి జిల్లాలో కొన్ని సహకార సంఘాలు ధాన్యం కొనుగోళ్ల, పెట్రోల్ బంకుల ఏర్పాటు, రికార్డుల తారుమారు చర్యలకు పాల్పడినట్లు బహిరంగా ఆరోపణలు ఉన్నా సదరు సంఘాలు పొడిగింపు ఉత్తర్వులను ఆసరాగా చేసుకుని పదవుల్లో కొనసాగుతున్నారు. వాస్తవానికి జిల్లా సహకార శాఖ అధికారి ఆ సంఘాలను పదవీ కాలం పొడిగింపు జాబితా నుంచి తొలగించి కొత్త పర్సన్ ఇంచార్జీల కమిటీలను నియమించుకునేలా డిసిఓలకు ప్రభుత్వం అధికారం ఇచ్చినా రాజకీయ ఒత్తిళ్లు ఎదురౌతాయోనన్న అనుమానంతో ప్రభుత్వం జారీ చేసిన ప్రత్యేక ఉత్తర్వుల మేరకు పాలకవర్గాలను నియమించడానికి జాప్యం కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. గత 12 రోజుల క్రితం సహకార సంఘాల పర్సన్ ఇంచార్జీ కమిటీల పొడిగింపును జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ రాష్ట్ర స్థాయి ఆ శాఖ ఉన్నతాధికారుల నుంచి వచ్చిన మౌకిక ఆదేశాల మేరకు జిల్లాలో డిసిఓలు పర్సన్ ఇంచార్జీల కమిటీల పొడిగింపు ఉత్తర్వులను క్షేత్ర స్థాయిలో జారీ చేయలేకపోతున్నట్లు తెలుస్తుంది.

## నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన 8 మంది దళ సభ్యులు లొంగుబాటు

**-జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

**కొత్తగూడెం క్రైం, ఆగష్టు 26 – ప్రభాతవార్త:** జిల్లా పోలీసులు, 81, 141 సీఆర్పీఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిర్వహిస్తున్న ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా ఒంగిపోయిన సభ్యులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్‌శాఖ కల్పిస్తున్నర్న సదుపాయాల గురించి తెలుసుకొని నక్సలిజాన్ని విడనాడి ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని నిర్ణయించుకొని వివిధ స్థాయిలో పనిచేస్తున్న 8 మంది నిషేధిత మావోయిస్టు పార్టీ సభ్యులు జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్‌రాజు మాట్లాడుతూ... జిల్లా పోలీసులు నిర్వహిస్తున్న ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా ఈ సంవత్సరం జనవరి నుంచి ఇప్పటి వరకు 314 మంది మావోయిస్టు దళ సభ్యులు వివిధ హోదాల్లో డీవీసీఎంలు 4, ఏసీఎంలు 21 మంది, పీఎంలు 40 మంది, మిలీషియా సభ్యులు 116 మంది, పీఆర్సీ మెంబర్లు 35 మంది, డీఏకేఎంఎస్, కేఏఎంఎస్లు 47 మంది, సీఎన్ఎం మెంబర్లు 30 మంది, జీఆర్డీ మెంబర్లు 21 మంది జనజీవన స్రవంతిలో కలిసి తగిన పునరావాస సౌకర్యాలను పొందడం జరిగిందని అన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో రోడ్లు, వైద్యశాలలు, పాఠశాలలు, తాగునీటి, విద్యుత్ సౌకర్యాలు లాంటి చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని, ప్రతీ మారుమూల గిరిజన ప్రాంతానికి నాణ్యమైన విద్య, వైద్య సౌకర్యాలు కల్పించడానికి పోలీస్‌శాఖ కృషి చేస్తుందని అన్నారు. భద్రాద్రి జిల్లా నుంచి ప్రస్తుతం 5 మంది సభ్యులు మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రం నుంచి 81 మంది ఉన్నారని, తెలంగాణ పోలీస్‌శాఖ, భద్రాద్రి కొత్తగూడెం పోలీసుల తరపున మావోయిస్టు పార్టీలో సభ్యులుగా పనిచేస్తున్న వారు, మావోయిస్టు పార్టీని వీడి ఇకపై వారి కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని విజ్ఞప్తి చేశారు. లొంగిపోయిన 8 మంది సభ్యులకు తక్షణ సహాయం కింద ప్రతీ ఒక్కరికీ రూ.25 వేల చొప్పున మొత్తం రూ.2,00,000 నగదును అందించారు.

# మేకల దొంగిలించే అంతర్ జిల్లా నాలుగు ముఠాలు అరెస్ట్

నాలుగు ముఠాలలో 16 మంది సభ్యులు అరెస్ట్
26 నేరాలలో 200 లకు పైగా మేకలను దొంగలించిన గ్యాంగ్ సభ్యులు
నిందితుల నుండి రూ 2,46,000 నగదు, రూ2,75 ,000
విలువైన 22 గొర్రెలు, రూ 47 లక్షల విలువ గల 8 కార్లు సీజ్.
నిందితులంతా 30 కి పైగా నేరాలు పాల్గొన్న రికార్డు
నల్లగొండ జిల్లా యస్పీ శరత్ చంద్ర పవార్



**నల్గొండ ప్రతినిధి, ఆగష్టు 26 , ప్రభాతవార్త :** ఖరీదైన కార్లలో తిరుగుతూ పలు జిల్లాల్లో మేకలు దొంగతనానికి పాల్పడే నాలుగు అంతర్ జిల్లా దొంగల ముఠా సభ్యులను అరెస్ట్ చేసినట్లు నల్లగొండ జిల్లా యస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీసు కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. జిల్లాలో పలు పోలీసు స్టేషన్ల పరిధిలో మేకలు , గొర్రెలు దొంగతనం జరిగినట్లు కేసులు నమోదయ్యాయి. నెలవారీ నేర సమీక్షా సమావేశాల్లో గుర్తించిన ఎస్పీ ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నిఘా పెంచినట్లు ఎస్పీ తెలిపారు . ఈ క్రమములో ఈ నెల 25 న శాలిగౌరారం పోలీస్ స్టేషన్ పరిధిలో భైరవోనిబండ క్రాస్ రోడ్ లో వాహనాలు తనిఖీ చేపట్టారు. తనిఖీలను గమనించిన ఓ షిఫ్ట్ డిజైర్ కారు డ్రైవర్ పోలీసుల నుండి తప్పించు కోవడానికి వేగముగా పారిపోయే ప్రయత్నం చేశాడు. అలర్ట్ అయిన పోలీసులు కారును వెంబడించి చెస్ చేసి పట్టుకుని కారులో ఉన్న ఒక మహిళా తోపాటు మరో ముగ్గురిని కారుతో సహా పోలీసుస్టేషన్ తరలించినట్లు ఎస్పీ పేర్కొన్నారు .పట్టుబడిన నేరస్థులు అంగీకరించిన వివరాల ప్రకారంగా నల్గొండ జిల్లాలో మొత్తం 15 చోట్ల , రాచకొండ, సైబరాబాద్, మహబూబ్ నగర్, నాగర్కర్నూల్ జిల్లాల పరిధిలో 10 చోట్ల మేకల దొంగతనాలకు పాల్పడినట్లు అంగీకరించినట్లు తెలిపారు. దొంగలించిన మేకలను సంతలలో అమ్మి వచ్చిన డబ్బుతో జల్సాలు చేసుకుంటారని ఎస్పీ చెప్పారు .వీరంతా కలిసి ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు , రాచకొండ, సైబరాబాద్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో వీరు చేసిన 26 నేరాలలో 200 లకు పైగా మేకలను దొంగ లించిన మేకలకు సంబందించిన రూ 2,46,000 నగదు, రూ2,75 ,000 విలువైన 22 గొర్రెల తోపాటు రూ 47 లక్షల విలువైన 8 కార్లు సీజ్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు . పట్టుబడిన చోరులు ఇచ్చిన సమా చారంతో వరికుప్పల రవి అలియాస్ చింటూ , గండికోట శివ కుమార్ , అమ్ములూరి విజయ్ , వరికుప్పల రాజు , లింగాల అశోక్ , ఉండం కళ్యాణి , గ్యాంగ్ వినోద్, ప్రసాద్, సహదేవ్, వల్లెపు ప్రసాద్ , మద్యాల సహదేవ్ ,కోడిసే వంశీ కృష్ణ , కంపాటి హుస్సేన్ ,కంపాటి అజయ్ కుమార్, మట్టి సురేష్ ,లను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ తెలిపారు . కొటేశ్ అలియాస్ లడ్డు , కసుకుల బేబీ లు ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. నల్గొండ డి ఎస్ పి కెశవరాం రెడ్డి పర్య వేక్షణలో ముఠా సభ్యులను పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచిన నల్గొండ సి.సి.ఎస్ ఇన్స్పెక్టర్ ఎమ్.జితేందర్ రెడ్డి, యం.నాగభూషణ్, శాలి గౌరారం ఇన్స్పెక్టర్ కె.కొండల్ రెడ్డి, నార్కట్ పల్లి సిఐకె.నాగరాజు,యస్.ఐలు శివ కుమార్, విజయ్ కుమార్,రవి,రవి కుమార్, సి.సి.ఎస్ హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన గిరి, వహీద్ పాషా, సూఫియాన్ అలీ,రామ్ ప్రసాద్,నాగరాజు, సిసిఎస్, కానిస్టేబుల్ అశ్రార్,మహేష్,వెంకట్ రామ్ ,సాయి సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించి రివార్డులను ప్రకటించి ప్రశంశా పత్రాలు అందజేసారు.

# నేరాలు-దారుణాలు

## న్యాయవాదుల పై భౌతిక దాడులుహేయమైన చర్య

విధులను బహిష్కరించిన న్యాయవాదులు



**హుజూర్‌నగర్ క్రైమ్,ఆగస్టు 26,ప్రభాతవార్త:** హైదరాబాదులోని కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తన్నీరు శ్రీకాంత్ పై కొందరు దుండగులు దాడి చేసారు. అందుకు నిరసన గా హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం తమ విధులను బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన తెలిపారు.ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ తరచుగా న్యాయవాదుల పై భౌతిక దాడులు చేయటం హేయమైన చర్యగా అభివర్ణించారు. చట్ట పరిధిలో చట్ట ప్రకారం విధులు నిర్వహిస్తున్న న్యాయవాదులపై భౌతిక దాడులకు పాల్పడడం అత్యంత దుర్మార్గం అన్నారు. న్యాయవాదుల రక్షణ కొరకు వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. తమ విధుల బహిష్కరణ కార్యక్రమానికి సహకరించవలసిందిగా అభ్యర్థిస్తూ రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి లక్ష్మీశారద,సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహాన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్,మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనాలకు న్యాయవాదులు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చనగాని యాదగిరి,ఉపాధ్యక్షులు జక్కుల నాగేశ్వరరావు,అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు, న్యాయవాదులు వట్టికూటి అంజయ్య, కమతం నాగార్జున, ఉదారి యాదగిరి, నాగేష్ రాథోడ్, శ్రీను నాయక్, వెంకటేష్ నాయక్, రమణారెడ్డి, రామ లక్ష్మారెడ్డి,కొట్టు సురేష్, పాలేటి శ్రీనివాసరావు, చనగాని మహేష్, బుడిగె నరేష్, అడవి రాముడు, రామినేని వెంకటేష్, కుక్కడపు సైదులు, శంకర్ నాయక్, చక్రాల వెంకటేశ్వర్లు, దాసరి మోహన్, కుక్కడపు నరసింహారావు, జుట్టుకొండ సంధ్య, రామారావు, మద్దుల నాగేశ్వరరావు, మంత్రి ప్రగడ నరసింహారావు, నాగపాష తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియాతో ఖర్చు తక్కువ ప్రయోజనం ఎక్కువ

మండల వ్యవసాయ అధికారి రవికుమార్



**దేవరకొండ, ఆగస్టు 26, ప్రభాతవార్త:** లిక్విడ్ రూపంలో ఉన్న నానో యూరియా ను రైతులందరూ వినియోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రవికుమార్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో రైతులకు ఆయన యూరియా ను పంపిణీ చేసి అనంతరం లిక్విడ్ యూరియా పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ పంట పొలాలకు ఎరువుల వినియోగాన్ని దశలవారీగా తగ్గించేందుకు ప్రభుత్వం కొత్త సంస్కరణలు చేపట్టిందన్నారు. సారవంతమైన భూముల స్వభావం దెబ్బ తినకుండా ఉండేందుకు, కాలుష్యం లేకుండా మార్పులు చేపడుతుందన్నారు. అందులో భాగంగా చిన్న చిన్న గుళికల రూపంలో ఉండే యూరియా స్థానంలో లిక్విడ్ నానో యూరియాను అందుబాటులోకి తీసుకువచ్చి సాగు ఖర్చు తగ్గడమే కాకుండా అధిక దిగుబడికి దోహదపడుతుందన్నారు. రైతులు ఎరువుల వినియోగానికి కూలీలకు అధిక మొత్తంలో పెట్టుబడులు పెడుతున్నారు, ఈ పరిస్థితిని అధిగమించేందుకు ప్రభుత్వం నానో యూరియా లిక్విడ్ రూపంలో అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు. ఈ లిక్విడ్ యూరియాను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సాధారణంగా ఎకరం పంటకు 2 నుంచి 3 బస్తాల యూరియాను ఉపయోగిస్తున్నారని ఒక్క బస్తా కేవలం 35 శాతం పంటకు మాత్రమే వస్తుందని అదే నానో యూరియా అర లీటర్ తో ఎకరం పంట సాగు చేసుకోవచ్చని 80 శాతం పంటకు అందుతుందని ఆయన రైతులకు అవగాహన కల్పించారు. లిక్విడ్ రూపంలో ఉన్న నానో యూరియా వాడకంతో రైతుకు ఖర్చు తక్కువ ప్రయోజనం ఎక్కువగా ఉంటుందని సాగు దిగుబడులు పెంచుకోవచ్చని, రైతులందరూ వినియోగించుకోవాలని రవికుమార్ చెప్పారు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఉద్యోగులు హనుమంతు, శంకర్, రైతులు ఉన్నారు,

## యూరియా కోసం ఇబ్బందులు పడుతున్న రైతులు: మాజీ ఎమ్మెల్యే భగత్

హాలియా, ప్రభాత వార్త, ఆగష్టు 26:



రైతులకు కావాల్సిన యూరియాను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మంగళవారం కొత్తపల్లి పిఎసిఎస్ యూరియా పంపిణీ కేంద్రాన్ని పరిశీలించగా అక్కడి రైతులు యూరియా కోసం తెల్లవారుజాము నుంచే లైన్లు నిలబడుతున్నామని ఆయన సరిపోను యూరియా అందుతలేదని రైతులు తమ ఆవేదన వెళ్ళబుచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు రాష్ట్రమంతా యూరియా కోసం ఇదే విధంగా కష్టాలు పడుతున్నారని రైతులకు కావాల్సిన యూరియాను అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఇప్పటికైనా రైతులకు యూరియాను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం అక్కడ హాలియా ఏడిఎ సరితతో మాట్లాడి రైతుల కష్టాలను వివరించగా అలాట్మెంట్ ప్రకారం ప్రతిరోజు రైతులకు యూరియా అందిస్తున్నా మని ఆమె సూచించారు. కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య, మాజీ ఎంపీపీ సుందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్,మాజీ ఎంపీటీసీ ఊర్లగొండ వెంకటయ్య, మాజీ మార్కెట్ డైరెక్టర్లు పొదిల్ల శ్రీనివాస్, సురభి రాంబాబు, పట్టణం యూత్ అధ్యక్షులు పగడోజు సైదా చారి, 12 వార్డ్ ఇంచార్జ్ మాతంగి కాశయ్య, పెద్దిరాజు, బొడ్డుపెల్లి మురళి,శంకర్,గార్లపాటి ఎల్లయ్య,దూపాటి మధుసూదన్ రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నిడమనూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ... శరత్ చంద్ర పవార్

నిడమనూరు ప్రభాతవార్త ఆగష్టు 26

నిడమనూరు పోలీస్ స్టేషన్ ను మంగళవారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్లో సిబ్బంది పనితీరు, పరిధిలో ని భౌగోళిక పరిసరాలు, స్థితిగతుల గురించి ఎస్సై సురేష్ ని అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్, స్టేషన్ రైటర్, లాక్ అఫ్, హెచ్ సి ఓ రూమ్ తదితరులు ప్రదేశాల గురించి కేటాయించిన కిట్లను తనిఖీ చేయడం జరిగింది. స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న నమోదు కేసులపై వివరాలు స్టేషన్ క్రైమ్ రికార్డ్, జనరల్ రికార్డ్స్ తనిఖీ చేసి రౌడీషీటర్స్ వివరాలపై అడిగి తెలుసుకున్నారు తనిఖీ చేసి మాట్లాడుతూ కేసులో దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని ఆయన అన్నారు పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధిత ఫిర్యాదు లలో ఎటువంటి జాప్యం చేయకుండా వారి పట్ల తక్షణమే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని అన్నారు. స్టేషన్ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తీర్చాలని సూచించారు పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు నేర నియంత్రణకు దొంగతనాలు నివారణకు స్టేషన్ పరిధిలో సీసీటీవీలను ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. సైబర్ క్రైమ్, డైలీ హండ్రెడ్ వాటి వినియోగంపై విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది పని చేయాలని అసాంఘిక కార్యకలాపాలు అయినా గంజాయి పిడిఎస్ రైస్ అక్రమ రవాణా జూదం లాంటి వాటిపై ఉక్కుపాదం మోపాలని స్టేషన్ పరిధిలో గతంలో నిందితులుగా ఉన్న వారిపై ఎన్నిగా ఉంచి గంజి తాగే వారిపై వాటిని సరఫరా చేసే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు హాలియా సీఐ సతీష్ రెడ్డి నిడమనూరు ఎస్సై ఉప్పు సురేష్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## మట్టి విగ్రహాలని పూజించి పర్యావరణాన్ని కాపాడాలి

కోదాడ,ఆగస్టు 26,ప్రభాతవార్త:

మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నంబాబు అన్నారు. వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆయన నివాసంలో 500 మట్టి విగ్రహాలను పట్టణ ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో మండపాల వద్ద నవరాత్రి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ వారు అన్ని జాగ్రత్తలు పాటించి పూజలు జరుపుకోవాలని అన్నారు.అదేవిధంగా ప్లాస్టఆఫ్ప్యారిస్ తో రంగు రంగుల రసాయనాలతో తయారుచేసిన విగ్రహాలు నీటిలో కలుషితమై ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది కాబట్టి మట్టి తో తయారు చేసిన విగ్రహాలనే వాడాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్



కౌన్సిలర్ తిప్పిరిశెట్టి రాజు,కాజా గౌడ్,ఒంటిపులి రమా శ్రీనివాస్, ఎర్రవరం సొసైటీ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు,కాంగ్రెస్నాయకులు రావిళ్ళ కృష్ణారావు, లైటింగ్ ప్రసాద్, నెమ్మాది దేవమణి ప్రకాష్ బాబు, మేకపోతుల సత్యనారాయణ,గంధం పాండు,ఆర్ వెంకటేశ్వరరావు,గోల్డ్షాప్ రమేష్,పారా వెంకటేశ్వరరావు, మల్లు నాగిరెడ్డి, తోకల విజయ, చామర్తి బ్రహ్మం, వేమూరి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలపై అవగాహన

నడిగూడెం,ఆగస్టు 26,ప్రభాతవార్త:



స్థానిక కొల్లు లక్ష్మీనరసమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ చైర్మన్,ప్రిన్సిపాల్ డి.విజయ నాయక్ అధ్యక్షతన మంగళవారం ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థినీ, విద్యార్థులకు జాతీయసేవా పథకం గురించి అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి ఇంటర్ కళాశాల దశనుండే సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని తమ శక్తి మేరకు సహాయపడాలని ఈ సందర్భంగా అన్నారు.తదనంతరం ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ షేక్ జాన్పాషా,కర్నాటి శ్రీధర్ గార్లు ఎన్ఎస్ఎస్, మోటో,లక్ష్యం,కార్యక్రమాల ప్రాముఖ్యత, జాతీయ సమైక్యత శిబిరాలు, శీతాకాల శిబిరాలు, ప్రీ రిపబ్లిక్ డే రిపబ్లిక్ డే క్యాంపుల వివరాలు,కళాశాలలో రోజువారి నిర్వహించే జాతీయ నాయకులు చేసిన సేవలకు గుర్తుగా నిర్వహించే కార్యక్రమాలు, జాతీయ పర్వదినాలు, మానవసేవయే, మాధవ సేవగా ఎన్నో విషయాలను విద్యార్థులకు సవివరంగా వివరించారు. అదే విధంగా ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లుగా నమోదు పత్రాలను విద్యార్థులకు అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకటించిన హామీలు అమలు చెయ్యాలి

కోదాడ, ఆగస్టు 26, ప్రభాతవార్త:



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 మాసాలు పూర్తయినప్పటికీ నేటికీ తన ఎన్నికల వాగ్దానాలు అమలుకు నోచుకోలేదని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ములకలపల్లి రాములు అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ పరిధిలోని లోని 9వ వార్డు సాలార్జింగ్ పేటలో ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారు. సర్వే లో స్థానిక ప్రజలు పలు సమస్యలను బృందం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ నేటికీ ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,పెన్షన్లు అర్హులైన పేదలకు అందలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వృద్ధులకు 2000 పెన్షన్ నుండి 4000 వరకు పెంచుతామని చెప్పిన వాగ్దానం నేటికీ అమలు జరగలేదన్నారు . ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలుకు నోచుకోలేదని వారు తెలిపారు. పట్టణంలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. పట్టణంలోని ప్రజాసమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ మొదటి వారంలో మున్సిపల్ కమిషనర్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు,పట్టణ సిపిఎం కార్యదర్శి మిట్టగనుపుల ముత్యాలు, పట్టణ కమిటీ సభ్యులు దాసరి శ్రీను,సాలార్జంగ్ పేట సిపిఎం శాఖ కార్యదర్శి ఇటుకాల వెంకన్న,రమేష, కైరునిస, శిరీష ,విజయ,వెంకటేష్,రవి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాల పంపిణీ

నడిగూడెం, ఆగస్టు 26, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన నడిగూడెంలో మంగళవారం మట్టి వినాయక విగ్రహాలను బిజెపి ఆధ్వర్యంలో ప్రజలకు పంపిణీ చేశారు. ఆ పార్టీ జిల్లా నాయకులు ఒరుగంటి పురుషోత్తం ఆధ్వర్యంలో విగ్రహాలను అందజేశారు. మట్టి విగ్రహాలను ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండారు వీరబాబు యాదవ్, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బోధనోపకరణ మేళా లో యుపిఎస్ జగన్నాధపురం అర్హత

మునగాల ,ఆగస్టు 26 ,ప్రభాతవార్త:



మండలకేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన పాఠశాలల సముదాయాల బోధనోపకరణ మేళాలో జగన్నాధ పురం ప్రాథమికోన్నత పాఠశాల కు తెలుగు విభాగములో రెండవ బహుమతి సాధించటం పట్ల తెలుగు ఉపాధ్యాయుడు ఒక్క వంతుల భరత్ బాబు ని మండల విద్యాధికారి పి. వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు అభినందించారు. అనంతరం ఉపాధ్యాయుడు వి. భరత్ బాబు మాట్లాడుతూ బోధనోపకరణాల ద్వారా,లో కాస్ట్ నో కాస్ట్ విద్యార్థుల్లో దాగి ఉన్న సామర్థ్యాలను నైపుణ్యాలను వెలికి తీయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సరిత ఆర్ ఐ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సీజన్ వ్యాధుల పై తాడ్వాయిలో గ్రామసభ

మునగాల ,ఆగస్టు 26 ,ప్రభాతవార్త :



సీజన్ వ్యాధులపై మండల పరిధిలోని తాడ్వాయిలో అధికారులు గ్రామ సభ నిర్వహించారు.వర్షాకాలం సీజన్ లో ఉన్న వచ్చే వ్యాధులు జ్వరాలు మలేరియా డెంగ్యూ అరికట్టడానికి కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక గ్రామ సభ నిర్వహించినట్లు ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్ల పై నిరు నిలువ ఉన్న మురికి నీరు ఇళ్లల్లో వాడుకున్న నీరు బజార్లోకి రాకుండా నీటినిలువ ద్వారా దోమలు చేరి వ్యాధులు సోకే అవకాశం ఉందన్నారు. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మాణం చేసుకోవాలని అన్నారు.ఇంకుడు గుంతకి జాతీయ ఉపాధి హామీ పథకం కింద 6000 రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకఅధికారి శిరీష కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలిశెట్టి బుచ్చి పాపయ్య, మాతంగి బసవయ్య,జిలేపల్లి వెంకటేశ్వర్లు, మాలోత్ మహేష్ నాయక్,జిల్లేపల్లి అరుణ ప్రసాద్,కోలా ఉపేందర్, కోల ఆంజనేయులు, మునుకుంట్ల శ్రీను,కోలశ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి వేడుకలకు ఏర్పాట్లు

నడిగూడెం, ఆగస్టు 26, ప్రభాతవార్త:

మండలంలోని వివిధ గ్రామాలలో వినాయక చవితి వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేశారు.గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవ కమిటీలను ఏర్పాటు చేసుకున్నారు.మండపాలను గ్రామ వీధుల్లో నిర్మించారు. వినాయక విగ్రహాలను మంగళవారం సాయంత్రానికి వినాయక మండపాల వద్దకు చేర్చారు.పోలీస్శాఖ అనుమతి తీసుకుని ఉత్సవాల నిర్వహణకు సిద్ధమయ్యారు.అధికారులు జారీచేసిన సూచనలు పాటిస్తూ వేడుకలు జరుపుకోనున్నారు.వినాయక నవరాత్రులను అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు.సంవత్సరంలో మొదటి పండుగ వినాయక చవితి తోటే ఆరంభమవుతుంది.ఈ క్రమంలో వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకునేందుకు ఏర్పాట్లుచేశారు.నడిగూడెం,బృందావనపురం,సిరిపురం,రామాపురం, వల్లపురం, రామచంద్రాపురం, నారాయణపురం,రత్నవరం,చాకిరాల,శ్రీరంగా పురం తదితర గ్రామాలలో వినాయకనవరాత్రులు జరగనున్నాయి.నిలువెత్తు విగ్రహాలను గ్రామాలకు చేర్చారు. విద్యుత్ శాఖ, పోలీస్ శాఖ అధికారుల సూచనల మేరకు వినాయక మండపాలను ఏర్పాటు చేసుకున్నారు. నేడు గ్రామ వీధుల్లో గణనాథులు కొలువు తీరనున్నారు.




## సన్నాహక మహాసభను విజయవంతం చేయాలి

నడిగూడెం,ఆగస్టు 26,ప్రభాతవార్త:



వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత గీత బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 31న కోదాడలో జరిగే వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల నియోజకవర్గ స్థాయి సన్నాహక మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం మండలం లోని చాకిరాల గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. వికలాంగులకు 6000 రూపాయలు, వితంతువులకు ఒంటరి మహిళలకు, నేత గీత బీడీ కార్మికులకు 4 వేల రూపాయలు, అంగవైకల్యం ఉన్నవారికి 15000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంఎస్పి మండల అధ్యక్షుడు మిట్టగనుపుల మోషే తెలిపారు. మహాసభకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వరికుప్పల కళింగరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక చట్టాలను వ్యతిరేకించండి

కోదాడ, ఆగస్టు 26, ప్రభాతవార్త:




కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా యావత్ కార్మిక వర్గం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కే ఈశ్వర్ రావు కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణం సిఐటియు కార్యాలయంలో సిఐటియూ జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు అధ్యక్షతన జరిగిన సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి దేశంలో ఉన్న కార్మిక వర్గాన్ని దెబ్బతీసేందుకు పార్లమెంట్లో ఈ చట్టాన్ని అమలు చేస్తున్నారని, దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పోరేట్ శక్తులకు దారా దత్తం చే స్తూ కార్మికులను వీధుల పాలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయక, దొడ్డిదారిన కార్మికులకు నష్టం చేస్తుందని, కనీస వేతన చట్టం అమలు కోసం రాష్ట్రంలో వివిధ రంగాల కార్మికులు ఉద్యమాలు చేయాలన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 29న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాల ముందు నిర్వహించనున్న ధర్నాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పోరాటాల ద్వారానే కార్మికుల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, కోశాధికారి కోటగిరి వెంకట్ నారాయణ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ రాధాకృష్ణ, శీలం శ్రీను, చెరుకు ఏకలక్ష్మి, ఎలక సోమయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరతతో అవస్థలు

నడిగూడెం,ఆగస్టు26,ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వము రాష్ట్రానికి యూరియా కేటాయింపులు వివక్ష చూపుతోందని, రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియా సరఫరా చేయాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కోరారు. ఎక్కడ చూసినా రైతులు యూరియా కోసం ఆందోళనలు చేపడుతున్నారు అన్నారు. 10 ఎకరాలు ఉన్న రైతుకు ఒక బస్తా యూరియా ఇస్తే ఏ మూలకు అన్నారు.రైతులు యూరియా కోసం ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల ముందు బారులు తీరుతున్నారని అన్నారు.సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టినప్పటికీ కేంద్ర ప్రభుత్వము స్పందించడం లేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విన్నవించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల ఇబ్బందులను గుర్తించి సరిపడ యూరియా కేటాయించేలా చూడాలని లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను దాతలు దత్తత తీసుకోవాలి : జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ

-పాముకుంట హై స్కూల్ లో ఉచిత సైకిల్స్ పంపిణీ

– ఉచిత నేత్ర శిబిరం



**రాజాపేట,ఆగస్టు 26 ప్రభాతవార్త:** దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకోవాలని, పాఠశాల మౌలిక సదుపాయాలు,విద్యార్థులకు వివిధ రకాల వసతులు కల్పించాలని జిల్లా విద్యాశాఖాధికారి కందుల సత్యనారాయణ కోరారు. మంగళవారం రాజాపేట మండలం పాముకుంట ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చందా రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దాతలు, ప్రభుత్వం కల్పించే ఈ సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. పాముకుంట ఉన్నత పాఠశాలలో ఉచిత సైకిల్స్ పంపిణీ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందా రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డిఇఓ కందుల సత్యనారాయణ ముఖ్య అతిథి గా పాల్గొన్నారు.రోటరీ క్లబ్ సెంట్రల్ , భువనగిరి ఆధ్వర్యంలో ఎంపల్లి బుచ్చిరెడ్డి, సకినాల మురళి ల ఆర్థిక సహాయంతో ఉపాధ్యాయుడు బుస్సా రమేష్ సమన్వయంతో జాల, పాత జాల,మల్లగూడెం నుండి పాముకుంట ఉన్నత పాఠశాలకు వచ్చే 10 మంది విద్యార్థులకు ఉచితంగా సైకిల్స్ ను జిల్లా విద్యాశాఖాధికారి ద్వార పంపిణీ చేశారు.అనంతరం రోటరీ క్లబ్ సెంట్రల్ భువనగిరి ఆధ్వర్యంలో ఎంపల్లి బుచ్చిరెడ్డి ఆర్థిక సహాయంతో అహుజా మైక్ సెట్ ను పారుపల్లి ఉన్నత పాఠశాల కు ప్రధానోపాధ్యాయులు ఎం. శశికుమార్ కి అందజేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు బుస్సా రమేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భువనగిరి సుమంత్ నేత్రాలయ ఆధ్వర్యములో పాముకుంట ఉన్నత పాఠశాల, పారుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులందరికీ నేత్ర పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ సుమంత్ రెడ్డి సభ్యులు యాదగిరి, కొండల్ రెడ్డి, పద్మారెడ్డి,అశోక్ రెడ్డి,ఉపేందర్ రావు గ్రామస్థులు పట్నం గణేష్,గుంటి అశోక్ ఇంచార్జ్ హెచ్ ఎం సత్యానంద్,ఉపాధ్యాయులు పారిజాత,గణేశ్, నారాయణ,విజయలక్ష్మి,బాలరాజు,రమా, ప్రభ, శ్రీనివాస్, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## వాసాలమర్రిలో వైద్య శిబిరం

**తుర్కపల్లి ,ఆగస్టు 26 ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో పీహెచ్సీ ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్ఎన్ బిస్మిల్లాబి మాట్లాడుతూ వర్షాకాలంలో విష జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహించాలని పీహెచ్సీ డాక్టర్ రుచిరా రెడ్డి ఆదేశాల మేరకు గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విష జ్వరాలు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఏ జానీ పాషా, పంచాయతీ కార్యదర్శి ఒగ్గు మధు, ఆశా వర్కర్లు పలుగుల హంస వేణి, పలుగుల విమల, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సాకుతో అక్రమ ఇసుక రవాణా చేస్తే కేసులు తప్పవు

-చట్టాలను గౌరవించిన వారికే ఫ్రెండ్లీ పోలీస్.

- దిక్కరించిన వారికి చట్టపరమైన చర్యలు

- వివాదాస్పద స్థలాల్లో వినాయకుల విగ్రహాలు ఏర్పాటు చేయవద్దు

- యాదగిరిగుట్ట రూరల్ సీఐ మాదాసు శంకర్ గౌడ్



**రాజపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త:** నిబంధనలు పాటిస్తూ వినాయక నవరాత్రి ఉత్సవాలను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని, స్థల యజమానుల అనుమతి లేకుండా వివాదాస్పద స్థలాల్లో గణేష్ మండపాల ఏర్పాటు చేయవద్దని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరుతో అక్రమ ఇసుకరవాణా చేసిన నిబంధనలు పాటించని వారిపై కేసులు తప్పవని యాదగిరి గుట్ట రూరల్సీఐ మాదాసు శంకర్గౌడ్ హెచ్చరించారు. మంగళవారం రాజపేట లోని పోలీస్ స్టేషన్ ను ఆయన ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఎస్సై అనిల్కుమార్ ద్వారా మండలంలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలు జరుపుకునే మంటపాలు ఏర్పాటు చేసుకునేవారు ఆన్లైన్ ద్వారా తప్పకుండా దరఖాస్తు చేసుకోవాలని ఆ తర్వాత పోలీసుల అనుమతి లభిస్తుందన్నారు. ఇప్పటివరకు అతి తక్కువ దరఖాస్తులు వచ్చాయని మిగతా వారందరూ వెంటనే ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సీఐ కోరారు. మంటపాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్తు కనెక్షన్ శిక్షణ పొందిన వ్యక్తితో బిగించుకోవాలని, వర్షాలు పడుతున్న సందర్భంగా నాణ్యమైన విద్యుత్ వైరుని వాడాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా అనేక ప్రయోజనాలు ఉంటాయని సిఐ వివరించారు.డీజే లకు ఎలాంటి అనుమతి లేదని, డీజేలు వినియోగిస్తే కేసులు అవుతాయని,సాంప్రదాయ భక్తిపాటలను మంటపాల వద్ద వినిపించాలని, అశ్లీల, ద్వంద్వ అర్థాల పాటలు వేయవద్దని, ఎవరికి ఇబ్బంది కలగకుండా మంట పాలు ఏర్పాటు చేసుకోవాలని వివాదాస్పద స్థలాల్లో గణేష్ మండపాలు వేయవద్దని స్థల యజమాని అనుమతి పొంది మంటపం ఏర్పాటు చేసుకోవాలన్నారు.వినాయక మంటపం వద్ద ఏర్పాటుచేసిన దీపం అడుగున ఇసుక ఏర్పాటు చేసుకోవాలని పలు జాగ్రత్తలను సీఐ తెలిపారు. రాత్రివేళ తప్పకుండా మండపం వద్ద నిర్వాహకులలో ఒకరు ఉండాలని, కేటాయించిన కుంటలు, చెరువులలోనే వినాయక నిమజ్జనం సకాలంలో చేయాలని సిఐ సూచించారు. ఈ సందర్భంగా రాజపేట మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరుతో అక్రమఇసుక దందా కొనసాగుతుందని గతంలో కేసులు నమోదు చేసినట్లు అలాగే కొనసాగితే ముమ్ముందు కూడా మరిన్ని కేసులు నమోదు అవుతాయని అవసరమైతే రౌడీషీటర్ గా కేసులో నమోదు చేయనున్నట్లు సిఐ హెచ్చరించారు. అక్రమ ఇసుక డంపులు చేసి లారీలలో హైదరాబాద్ కు తరలించిన సందర్భంగా గతంలో కేసులు నమోదైనట్లు రాజపేట మండలంలో మాత్రమే అనుమతి పొందిన ప్రదేశంలో నిబంధనల ప్రకారం ఇసుక రవాణా చేయాలన్నారు.తహసిల్దార్ ఉత్తర్వుల మేరకు లబ్ధిదారిని ఇంటివద్ద ఇసుక డంప్ చేయాలని, ట్రాక్టర్ ఇంజన్ లకు నెంబర్ లతో కూడిన నెంబర్ ప్లేట్ ఉండాలని, నెంబర్ ప్లేట్ లేకున్నా ఉత్తర్వులో పేర్కొన్న నెంబర్ కాకుండా వేరే ట్రాక్టర్ నెంబరు ఉన్న కేసు నమోదు చేనున్నట్లు, ప్రత్యేక పోలీసు బృందం నిఘా కొనసాగిస్తున్నట్లు చెప్పారు. కొందరు ట్రాక్టర్ రవాణా చేసే వారు అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చినట్లు అధికారులు ఫిర్యాదు చేసిన వెంటనే చర్యలు ఉంటాయన్నారు. అధికారులకు పోలీసుల భద్రత ఎప్పుడూ ఉంటుందని ముమ్ముందు అధికారులను బెదిరించినట్లు తెలిస్తే చట్టపైనపైన చర్యలు కేసులు నమోదవుతాయన్నారు.చట్టాన్ని గౌరవించిన వారికే ఫ్రెండ్లీ పోలీస్ అని ఉల్లంఘించిన వారికి చట్టపరమైన చర్యలు ఉంటాయని ఇకనుండి జాగ్రత్తగా మసలుకోవాలని ఇసుక మాఫియా దారులను సిఐ హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీడీవో

**తుర్కపల్లి ,ఆగస్టు 26 ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం రుస్తాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఎంపీడీవో లెంకల గీతారెడ్డి పరిశీలించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 468 ఇందిరమ్మ ఇండ్లు మంజూరి అయినట్లు తెలిపారు. 468 ఇండ్లు గవర్నమెంట్ నియమ నిబంధనల ప్రకారం లబ్ధిదారులు నిర్మించుకుంటున్నారని అన్నారు. 400 చదరపు అడుగుల నుండి 600 లోపు నిర్మించుకుంటున్నారని అన్నారు. రుస్తాపూర్ గ్రామంలో 12 మంజూరయ్యాయని అన్నారు. లబ్ధిదారుల ఖాతాలోనే డబ్బులు పడుతున్నాయని అన్నారు. మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని అన్నారు. నాలుగు విడతలుగా లబ్ధిదారుని అకౌంట్లోనే ఐదు లక్షలు జమవుతాయని అన్నారు. లబ్ధిదారులకు ఇల్లు డబ్బులు సకాలంలో ఎకౌంట్లో పడుతున్నాయని, కొందరికి బ్యాంకు ఖాతాలు రెండు ,మూడు ఉండటం వల్ల ఆధార్ అనుసంధానం లేకపోవడం వల్ల డబ్బులు ఖాతాలో ఆలస్యంగా పడుతున్నాయని అన్నారు. పిల్లర్ నుండి పిల్లర్ 400 నుండి 600 చదరపు గజాల లోపే ఉండాలని అన్నారు. లేని పక్షంలో బిల్లు రాదని తెలిపారు. కొందరు కావాలని ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ నరేష్ పాల్గొన్నారు.

## వార్త ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన డాక్టర్ నల్లగాటి ప్రసన్నరాజ్



**కట్టంగూర్,ఆగస్టు 26, ప్రభాతవార్త,** సమాజాభివృద్ధిలో తమవంతు పాత్రను పోషిస్తూ జర్నలిజంలో వృత్తి విలువలను కాపాడే పత్రిక వార్త దినపత్రిక అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్ అన్నారు. మంగళవారం ఆయన కట్టంగూరులో ప్రజల అండగా 29వ ఏళ్ల పండగ జరుపుకుంటున్న శుభ సందర్భంలో వార్త జాతీయ దినపత్రిక ప్రచురించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా చరిత్ర ప్రత్యేక కథనాల సంచికను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు మేకల రమేష్, తండు సోమయ్య, ఊట్కూరి నాగయ్య, చెరుకు వెంకటాద్రి, చెవుగోని శంకర్, నిమ్మనగోటి శివ, సత్తి రెడ్డి, నాగరాజు, జాని, చింతమల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ హితంగా మట్టి గణపతి..

విజయవాణి పాఠశాల ఆదర్శం!!

మట్టి ప్రతిమలతో పర్యావరణ పరిరక్షణ



**చిట్యాల రూరల్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** పండగలు ఆనందానికే కాదు.. అవగాహనకు, విలువల పెంపుకూ వేదిక కావాలని వెలిమినేడు విజయ వాణి విద్యానికేతన్ చూపిస్తోంది. వినాయక చవితి పండుగను పర్యావరణహితంగా మార్చడంలో ఈ పాఠశాల దశాబ్దంగా ఆదర్శంగా నిలుస్తోంది. ప్రతి సంవత్సరం వినాయక చవితి ముందురోజే గ్రామ చెరువు మట్టి తెప్పించి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో విద్యార్థుల చేతుల మీదుగానే మట్టి గణపతి విగ్రహాలు తయారు చేస్తారు. వాటిని ఇంటికి తీసుకెళ్లి పూజలు జరుపుతారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వలిగొండ శంకర్, కరస్పాండెంట్ అర్రూరి రాజు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, రసాయన రంగులు నీటి వనరులకు హానికరం అని, అందుకే విద్యార్థులే మట్టి విగ్రహాలను మలచేలా చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ పద్ధతితో విద్యార్థుల్లో సాంప్రదాయ విలువలు, ఆధ్యాత్మికత, సృజనాత్మకత పెంపుతో పాటు ప్రకృతి సంరక్షణపై అవగాహన కలిగించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని చెప్పారు.

## రేవంత్ రెడ్డి ప్రజాపాలనను చూసే కాంగ్రెస్‌లో చేరికలు!!

తెలంగాణ డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి



**చిట్యాల రూరల్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలో నడుస్తున్న ప్రజాపాలనను చూసి ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలంగాణ డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు మంగళవారం అమిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా కాంగ్రెస్‌లో చేరిన సాగర్ల యాదయ్య, ఉయ్యాల యాదయ్య, జనపాల కుమార్, చిక్కుడు సందీప్, చిక్కుడు శ్రీదేవి, రూపని రమ్య, మర్రి రాము లతో పాటు పలువురికి ఆయన కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, ఉయ్యాల లింగయ్య, పట్ల జనార్ధన్, జనపాల శ్రీను, కురుపటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ప్రభుత్వ ఆసుపత్రి బిల్డింగ్ నిర్మించాలి

### ...ఆర్డీవోకు బిజెపి నాయకుల వినతి

**చండూరు,26ఆగష్టు,ప్రభాతవార్త:** చండూరు మున్సిపల్‌లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి శిధిలావస్థకు చేరి,బిల్డింగ్ కృంగిపోయి, కూలిపోయే పరిస్థితిలో ఉండి, ప్రమాద సంకేతాలు తెలియజేస్తుందని ,వెంటనే నూతన బిల్డింగ్ నిర్మించాలని బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో శ్రీదేవికి బిజెపి నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి భవనంమొత్తం పగుళ్లతో నిండి పాములు, విష పురుగులకు నిలయంగా మారిందన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు పాములు దర్శనమిస్తున్నాయని, గతంలో ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగినా పట్టించుకునే నాధుడులేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.గతంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రాథమిక ఆసుపత్రి పరిస్థితులను పరిశీలించి,తక్షణం ఇక్కడినుండి ఏదైనా ప్రైవేట్ స్థలానికి మార్చాలని ఆదేశాలు జారీ చేశారని గుర్తు చేశారు.అయినా ఇంతవరకు జరగలేదని,ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, ప్రజా ప్రయోజనాల కొరకు ఆసుపత్రిని తక్షణమే మరోచోటుకు మార్చాలని, శిథిలావస్థలోఉన్న భవనం స్థానంలో నూతనంగా 30పడకల ఆసుపత్రతి భవనం నిర్మించాలని కోరుతూ వినతి పత్రం అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం,జిల్లా



కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి,సింగిల్‌విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి అన్నపర్తి యాదగిరి, జిల్లా కిసాన్‌మోర్చా కార్యదర్శి సామ వెంకట్‌రెడ్డి,జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి ఇరిగి ఆంజనేయులు,జిల్లా నాయకులు కళ్లెం సురేందర్‌రెడ్డి, తడకమల్ల శ్రీధర్,పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి,సోమ శంకర్,ఉపాధ్యక్షులు కోమటి ఓంకారం,చేనగోని శేఖర్,పార్టీ కోశాధికారి మంచుకొండ సాగర్,పార్టీ కార్యదర్శులు ముష్టిపల్లి జీవన్,బూత్ అధ్యక్షుడు తోకల రవీందర్,చిట్టిపోల వెంకట,తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతితో పర్యావరణాన్ని కాపాడుకుందాం



### ...ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి

**చింతపల్లి,26ఆగష్టు,ప్రభాతవార్త:** మట్టి గణపతి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో చింతపల్లి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ సహకారంతో ఉచితంగా మట్టి గణపతుల పంపిణి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఐ రామ్మూర్తి హాజరై మట్టిగణపతి ప్రతిమలను పంపిణీ చేసి మాట్లాడారు.వినాయక చవితి పర్వదినం సందర్భంగా రసాయనాలతో తయారుచేసే వినాయక ప్రతిమల వాడకంతో జలకాలుష్యం పెరిగి పర్యావరణం దెబ్బతింటుందని,ముప్పు వాటిల్లుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తు తరాలకు కాలుష్యరహిత వాతావరణం కల్పించడం, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.మట్టివినాయక విగ్రహాలను వాడాలని స్థానికులకు అవగాహన కలిగించారు.పర్యావరణాన్ని పరి రక్షించాలని తెలుపుతూ మట్టిగణపతులను పూజిద్దాం..... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం...అనే నినాదంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఆర్యవైశ్య సంఘంవారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడు వందనపు ఆంజనేయులు,చెట్లపల్లి హరిప్రసాద్, సముద్రాల నగేష్,దాచేపల్లి మధు,జిల్లా యాదగిరి,కొమిరిశెట్టి వినోద్,కొర్వి యాదగిరి,కొర్వి కోటేష్,సరాబు వెంకటయ్య,తేరటుపల్లి గురునాథం,బచ్చు సురేష్,వంగాల రమేష్, వీరమళ్ల యాదయ్య, అగిరు రవి,ఆగారు నరేందర్;వికె.శ్రీనివాస్,ఉప్పల మోహన్, జూలూరు శంకర్,ఆలంపల్లి పాండురంగయ్య,తేరటుపల్లి కిషోర్,కుంచకూరి రాము, తేరటుపల్లి రాములు, బొలుసాని సత్యనారాయణ,నాళ్ల శివ,నీలతా కోటేష్, మంచుకొండ జంగయ్య,వందనపు ప్రవీణ్;పొట్టు ముత్తు భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుతంగా వినాయక ఉత్సవాలు నిర్వహించుకోవాలి

### ..ఎస్సై ఇరుగు రవి

**మునుగోడు ఆగస్టు 26 ప్రభాత వార్త** వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణం లో శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎస్సై ఇరుగు రవి అన్నారు. మంగళవారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో యుగేందర్ రెడ్డి అధ్యక్షతన మండలాధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రవి మాట్లా డుతూ వినాయక విగ్రహ నిమర్జనం సజావుగా ఏర్పాట్లు చేసుకోవాలని, విద్యుత్ తీగల నుండి జాగ్రత్తలు వహించాలన్నారు. డీజే సౌండ్లకు ఎలాంటి అనుమతులు లేవని తెలిపారు. తదనంతరం మండల ఇన్చార్జి తహశీల్దార్ నేలపట్ల నరేష్ మాట్లాడుతూ జాతీయ కుటుంబ ప్రయోజన పథకం క్రింద



అర్హులైన కుటుంబ సభ్యుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. 2017 సంవత్సరం నుంచి నేటి వరకు 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు గల కుటుంబ పెద్ద మరణించినట్లయితే ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుల స్వీకరణకు ఈనెల 30 చివరి తేది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పర్వీజ్, గ్రామపంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.




# కస్తూరిబా పాఠశాలను తనిఖీ చేసిన ...మున్సిపల్ కమీషనర్ ఎల్.మల్లేశం

*చండూరు,26ఆగష్టు,ప్రభాతవార్త:*



చండూరు మున్సిపాలిటీలోగల కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని మున్సిపల్ కమీషనర్ ఎల్.మల్లేశం మంగళవారం తనిఖీ చేశారు.అక్కడ విద్యార్థుల కోసం చేసిన వంటలను పరిశీలించారు. అదేవిదంగా గీతా విద్యాలయం, సన్‌షైన్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ వీధికుక్కల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంజుల, మండల విద్యాధికారి సుధాకర్‌రెడ్డి, అరవింద్,తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మీషన్లు

*చింతపల్లి,26ఆగష్టు,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతినుండి 8వ తరగతివరకు,అదేవిదంగా ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపిసి, బైపిసి,సిఈసి గ్రూపులలో మిగిలిఉన్న ఖాలీల భర్తీకి స్పాట్ అడ్మీషన్స్ తీసుకోవడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ ఆమ్తుల్‌జమాల్ అస్రా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు తమ టిసి,స్టడి కండక్ట్,ఆధార్ జీరాక్స్,2పాస్‌ఫోటోలతో పాఠశాల కార్యాలయంలో ఈ నెల 29లోగా ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.అదేవిదంగా ఇంటర్ ప్రథమ సంవత్సరంలో పరిమితి సీట్లు ఉన్నాయని,పదోతరగతి పూర్తి చేసిన విద్యార్థులు వెంటనే సంప్రదించాలని తెలిపారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గ్రామాల్లో మౌలిక సదుపాయాలకు నిధులు కేటాయించాలి

### ...బండ శ్రీశైలం




**గట్టుప్పల్,26ఆగష్టు,ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు.మంగళవారం మండల పరిధిలోని తేరటుపల్లి గ్రామసమస్యలపై పంచాయతీ కార్యదర్శి శివకు మెమొరాండం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను విస్మరించి కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ లాభంకోసం ప్రయత్నిస్తున్నాయని ఆవేధన వ్యక్తం చేశారు.తేరటుపల్లి గ్రామంలో సిసి రోడ్లు,డ్రైనేజీ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,గ్రామాలకు బిటి రోడ్డు నిర్మాణం అవసరమని డిమాండ్‌చేశారు.ప్రభుత్వాలు సాగుకోసం ముందస్తు ప్రణాళికలు చేయకుండా విస్మరించాయని,,యూరియా లేని కారణంగా గంటల తరబడి రైతులు కూఇ్యలైన్‌లో అవస్థలు పడుతున్నారని వాపోయారు.గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిభిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యం అందించా లన్నారు. అనంతరం మండలంలోని నామాపురం, అంతంపేట గ్రామపంచాయతీ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.ఈ కార్య క్రమంలో సిపిఎం నాయకులు అచ్చిన శ్రీనివాసులు,పగిళ్ల శ్రీనివాస్,వల్లూరి శ్రీశైలం,కట్ట యాదగిరి,వల్లూరి జంగయ్య,జోగు మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# గట్టుప్పల్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**గట్టుప్పల్,26ఆగష్టు,ప్రభాతవార్త:** గట్టుప్పల్ మండల కేంద్రంలోని ఎస్టీ హాస్టల్‌ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఆకస్మి కంగా తనిఖీ నిర్వహించారు. హాస్టల్‌లో విద్యార్థు లకు అందు తున్న సౌకర్యాలు, భోజన వసతులు, వసతి గృహాల పరిస్థితి, తదితర అంశాలను స్వయంగా కలెక్టర్ పరిశీ లించారు. అనంతరం మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులను పరిశీలించి ,పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో చండూరు ఆర్డీవో టికె.శ్రీదేవి, గట్టుప్పల్ తహసీల్దార్ కె.రాములు,ఎంపిడివో జె.మాధవరెడ్డి,స్థానిక పంచాయతీ కార్యాదర్శి ఎండి షఫీ,తదితర అధికారులు ఉన్నారు.



# పిఆర్వోల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక హర్షనీయం

### ..మాజీ సర్పంచ్ పాలకూరి యాదయ్య

**మునుగోడు ఆగస్టు 26 ప్రభాత వార్త** మునుగోడు మండలంలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన ప్రజా సేవకుడు ఏరుకొండ నాగరాజ్ నల్లగొండ జిల్లా ప్రైవేట్ ఆసుపత్రుల పిఆర్వోల సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక హర్షనీయమని గ్రామ మాజీ సర్పంచ్ పాలకూరి యాదయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా నాగరాజు ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పేదల పక్షపాతి, సేవామూర్తి, ఆపద సమయంలో“నేను ఉన్నాను“ అని నిలుస్తున్నాడని కొనియాడారు. ఈ పదవి మరింత ప్రజా సేవకు ఇది ఒక బలమైన మెట్టు అవుతుందని మనస్పూర్తిగా ఆశిస్తున్నానని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో డి.వి. రావు,కొమ్మనేని పద్మారావు, కంభంపాటి శంకర్, కోర్పోల్ అశోక్, జీడమడ్ల శివరాజ్, జీడిమడ్ల స్వామి,బండారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మర్రి చెట్టుగా మారిన విద్యుత్ స్తంభం

### చూసి చూడనట్టు విద్యుత్ అధికారులు....!!



**ప్రభాతవార్త కేతేపల్లి ఆగస్టు 26** కేతేపల్లి మండల ముత్యాలమ్మ వీధి గొల్ల బజారు కాలనీలో గత సంవత్సరం కాలం నుండి, విద్యుత్ వీధి లైట్ వెలగడం లేదు, వర్షాకాలం రావడంతో కరెంటు స్తంభం నుండి విద్యుత్, కరెంటు షాక్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కాలనీ వాళ్ల చెప్తున్నారు, కరెంటు స్తంభం నుండి చెట్టు తీగలను తొలగించాలని గ్రామ పంచాయతీ అధికారులకు, విద్యుత్ అధికారులకు,చెప్పిన కూడా పట్టించు కోవడం లేదని కాలనీ వాళ్ల చెప్తున్నారు, కొన్ని వార్డులలో రేయి,పగలు విద్యుత్ లైట్లు వెలుగుతున్నాయి, వాటిని పట్టించుకునే నాధుడే లేడు, ఉదయం పూట విద్యుత్ లైట్లు వెలగకుండా స్విచ్ ఆన్ ఆఫ్ ఏర్పాటు చేయాలని చెప్పినా కూడా పట్టించుకోని గ్రామపంచాయతీ, అధికారులు, విద్యుత్తు అధికారులు, ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారు తెలియని పరిస్థితి విద్యుత్ అధికారులది, సమాచారం కోసం నోటీస్ బోర్డ్ లో కూడా విద్యుత్ అధికారుల పేర్లు ఉండవు, వీరిపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కేతేపల్లి గ్రామ ప్రజలు కోరుచున్నారు.

## తెలుగుదేశం పార్టీ నకిరేకల్ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం

### ఎన్నికల పరిశీలకుని నియామకం

### తుంగతుర్తి నియోజకవర్గ మాజీ ఇంచార్జి ఆకారపు రమేష్



**ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు 26** తెలుగుదేశం పార్టీ నకిరేకల్ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం నకిరేకల్ లోని శకుంతల పంక్షన్ హల్ యందు నియోజకవర్గ మాజి ఇన్చార్జి ప్రస్తుత కన్వర్ యాతాకుల అంజయ్య అధ్యక్షతన జరిగిన జరిగినది, ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి పార్లమెంటు కమిటీ కన్వీనర్ కుందారపు క్రృష్ణాచారి, హాజరైనారు, ఈ కార్య క్రమాన్ని ఉద్దేసించి వారుమాట్లాడుతు తెలుగుదేశం పార్టీ నిబలోపేతంలో భాగంగా నియోజకవర్గం లోని అన్ని మండలాల, మున్సి పాలిటీల మరియు గ్రామ కమిటీలను ఏర్పాటు చేయాలని వారున్నారు, నియోజకవర్గ హడ్ హక్ కమిటీ కన్వీనర్ సబ్యుల సలహాల మేరకు కమిటీలు వేయలని, నకిరేకల్ ఎన్నికల పరిశీలకుని గా తుంగతూర్తి నియోజకవర్గ మాజి ఇన్చార్జి, ఆకారపు రమేష్ నియనియమించనైది,ఇంకా ఈకార్య క్రమంలో, భువనగిరి పార్లమెంటు కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి ప్రస్తుత ఎన్నిక కమిటీ మెంబర్ నూకల శ్రీధర్ రెడ్డి, భువనగిరి పార్లమెంటు కమిటీ మాజీ అధికార ప్రతినిధి ఎన్నికల కమిటీ సభ్యులు నక్కా రాంభనేష్ ముదిరాజ్, నకిరేకల్ మండల పార్టీ అధ్యక్షుడు,అంతటి రాములు గౌడ్,నకిరేకల్ పట్టణ పార్టీ అధ్యక్షుడు పసుపు లేటి క్రృష్ణా రెడ్డి, రాష్ట్ర యస్సి సెల్ ప్రధాన కార్యదర్శి గద్దపాటి వెంకటేశ్వర్లు, బాదిని భిక్షం గౌడ్,అరూరి సత్తయ్య,కొంపెల్లి సైదులు, కుంచం నాగయ్య,బూర్గుల భిక్షం తదితరులు పాల్గొన్నారు, ఈసందర్భంగా ఎన్నికల పరిశీలకుగా నియమితులైన ఆకారం రమేష్ ని అభినందించారు.

## నిత్యవసర సరుకుల అందచేత

**చిట్యాల, ఆగస్టు 26, ప్రభాతవార్త** చిట్యాల హామాలి సంఘం మాజీ అధ్యక్షుడు ఏర్పుల లచ్చయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా, చౌటుప్పల్ లోని అమ్మానాన్న అనాథ ఆశ్రయంలో నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఏర్పుల నరేష్, జిట్ట స్వామి, సుందర్, అవిరెండి బొలుగూరి నాగరాజు, జీడిమెట్ల రాజు, పిల్లి శ్రీకాంత్, జిట్టా దుర్గేష్, రుద్దవరం స్వామి తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొల్లు నర్సయ్య గౌడ్ మృతి

*ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు 26*



ఈ రోజు నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నీటి సంఘం మాజీ చైర్మెన్ కొల్లు నర్సయ్య గౌడ్ గుండెపోటుతో ఆకాలంగా మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్,చందుపట్ల గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మలిగిరెడ్డి రంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దాసరి రవీందర్ రెడ్డి, కొప్పు సత్తయ్య,మాజీ సర్పంచ్ జిల్లా వెంకటయ్య, సైదులు, నాగరాజు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాలలో ఘనంగా రాశి బోనాలు

*చిట్యాల, ఆగస్టు 26,ప్రభాతవార్త*



మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారం రాశి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గౌడ కుల దైవం శ్రీ కంఠమహేశ్వర స్వామి, శ్రీ రేణుక ఎల్లమ్మ, శ్రీ వనమైసమ్మకు పెద్ద గౌడ్ మేకల శివ గౌడ్ లక్ష్మి ప్రియా దంపతులు, చిన్న గౌడ్ కునూరి బిక్షం గౌడ్ బోనాలు సమర్పించారు. ఈ వేడుకకు గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు మారగోని రమేష్ గౌడ్, ఉపాధ్యక్షులు పంతంగి వెంకన్న గౌడ్, యువజన అధ్యక్షులు మారగోని శ్రవణ్ కుమార్ గౌడ్, కుల పెద్దలు కాసుల రాములు గౌడ్, బొడ్డు లింగయ్య గౌడ్ తదితరులు హాజరయ్యారు.




## మండల సమస్యలపై బీజేపీ ఆధ్వర్యంలో వినతి



**కట్టంగూర్ ఆగస్టు 26, ప్రభాతవార్త,** బీజేపీ రాష్ట్ర, జిల్లా పార్టీ ఆదేశాల మేరకు కట్టంగూర్ మండల అధ్యక్షుడు నీలం నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం కట్టంగూరు మండలంలోని ప్రధాన సమస్యలపై ర్యాలీగా వెళ్లి మండల డిప్యూటీ తహశీల్దార్ ఫ్రాంక్లిన్ ఆల్బర్ట్ కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్ మాట్లాడుతూ కట్టంగూర్ మండల కేంద్రంలో 2వ అండర్‌పాస్ నిర్మాణం చేయాలని, రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని, రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు ఇవ్వాలని, అయిటిపాముల, పెద్దోనిభవి వాగుపై వంతెన నిర్మించాలని, అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వాలని, కట్టంగూర్ మండలంలో ఉన్నా లింక్ రోడ్లు మరమ్మతులు చేయాలని, కాలువ మర్మతులు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సంక్షేమ వసతి గృహాల విద్యార్థిని విద్యార్థులకు మోలిక వసతి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోమటి భాస్కర్, పులకర్రం శంకర్, మండల ప్రధాన కార్యదర్శి ఊట్కూరి చిరంజీవి, మండల ఉపాధ్యక్షులు చెరుకు నాగరాజు, పందుల యాదయ్య, బూత్ ప్రెసిడెంట్ అంతటి రాజు, పబ్బు వినయ్, పబ్బు ప్రశాంత్ బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియా కొరత ఉందని అసత్య ప్రచారాలు నమ్మవద్దు

### డీసీఎంఎస్ చైర్మన్ బోల్ల వెంకటరెడ్డి....!!



ప్రభాతవార్త కేతేపల్లి ఆగస్టు 26 కేతేపల్లి మండల కేంద్రంలో యూరియా కొరత ఉందని బిఆర్ఎస్ నాయకులు వాళ్ల ప్రైవేట్ ఫెర్టిలైజర్ షాపులు నడవట్లేదు అనే ఉద్దేశంతో దుష్ప్రచారం చేసి ఆందోళనకు గురి చేస్తున్నారు, గత పది సంవత్సరాల నియంత పాలనలో టబి ఆర్ఎస్ నాయకులు కృత్తిమ కొరత సృష్టించి, రైతులను ఇబ్బందులకు గురి చేశారు, నేటి ప్రజా పాలనలో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పాటు పడుతుంటే ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విషం చిమ్ముతున్నారని రైతులెవరు ఆందోళన చెందవద్దని కేతపల్లి కేతేపల్లి డిసిఎంఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి రైతులకు భరోసా ఇచ్చాడు,చేతనైతే ప్రజలకు సాయం చేయండి సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారం చేస్తూ రైతులను ఆందోళనకు గురి చేయిస్తే ఏ కాంగ్రెస్ కార్యకర్త ఊరుకోడు, కాంగ్రెస్ పార్టీ దేనికి పనికిరాని నిన్ను జడ్పిటిసి,గా ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే ఈరోజు కాంగ్రెస్ తల్లి పాలు తాగి రొమ్మున తన్నే నీ తత్వం మారలేదు,కోమటిరెడ్డి సోదరులకు ద్రోహం చేసిన వాళ్లు నీ గురించి ఎప్పుడు చెడిగా మాట్లాడలేదు,నాటి ప్రభుత్వంలో అభివృద్ధికి దూరంగా నువ్వు పోయినావు, ప్రస్తుతం మా ఎమ్మెల్యే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లాని అభివృద్ధి పథంలో తీసుకు వెళుతున్నారు,కనీసం ఒక్కసారైనా జనరల్ బాడీ మీటింగ్ కి హాజరూ కాలేదు, నూట నలభై సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర గల పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ గురించి చెడుగా మాట్లాడడం నీ పతనానికి ప్రతీక, రైతులకు ఇబ్బంది కలగొద్దు అనే ఉద్దేశంతో ప్రత్యక్షంగా రైతు అయినటువంటి మా ఎమ్మెల్యే వేముల వీరేశం వ్యవసాయ అధికారులతో, వాళ్లతో రివ్యూ మీటింగ్ లు కూడా నిర్వహించారు,రైతులకు ఈ సీజన్లో బోనస్ పడలేదు, అంటూ మాట్లా డడం సరైన విషయం కాదు,నాటి రైతుల ప్రధాని నెహ్రూ నుండి నేటి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు రైతుల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారు, కేతేపల్లి మండల కేంద్రంలో యూరియా గురించి రైతులు ఎవరు ఆందోళన చెంద వద్దనీ ఈ సమావేశంలో డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి తెలియ జేశారు, ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి జటంగి వెంకటలక్ష్మి నర్సయాదవ్,కోట మల్లికార్జున్, జడ్పిటిసి బొజ్జ సుందర్, మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ కంపసాటి యాదవ్, కోట పుల్లయ్య,బీరం జాన్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఇసాక్, కేశయ్య, చింత ఆంధ్రయ్య, జట్టంగి ముత్తయ్య యాదవ్, సీతారాం రెడ్డి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ పథకానికి దరఖాస్తులు

*చిట్యాల, ఆగస్టు 26, ప్రభాతవార్త*

జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద బాధిత కుటుంబాలకు రూ.20,000 ఆర్థిక సాయం అందించబడును. ఈ పథకానికి అర్హులు వయస్సు 18 నుండి 59 సంవత్సరాల మధ్యన కుటుంబ పెద్ద 12 ఏప్రిల్ 2017 తరువాత మరణించి ఉండాలని. కుటుంబ ఆదాయం రూ.60,000 లోపు ఉండాలని, మరణ ధృవీకరణ, ఆదాయ, కుల పత్రాలు, ఆధార్, రేషన్ కార్డు, బ్యాంకు ఖాతా ప్రతులు, లబ్ధిదారుడి మూడు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు జతపరచి దరఖాస్తు చేసుకోవాలని తాసిల్దార్ కృష్ణా నాయక్ తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తులు తహశీల్దారు కార్యాలయంలో సమర్పించవలసి ఉంటుందనీ, దరఖాస్తు ఫారాలు జిరాక్స్ సెంటర్లలో దొరుకుతాయని ఆయన తెలిపారు.

# మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడండి

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి



వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను ప్రతిష్టించి పూజించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ నల్గొండ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సుమారు 4100 మట్టి వినాయకులను ప్రజలకు ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. వినాయక చవితిని పురస్కరించుకొని ప్రజలందరూ వాతావరణ కాలుష్యం కాకుండా మట్టి వినాయకులను పూజించాలని తెలిపారు. దీనివల్ల వాతావరణ సమతుల్యంతో పాటు, వినాయకులను నిమజ్జనం చేసే చెరువులు కలుషితం కాకుండా ఉంటాయని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారుచేసిన వినాయక విగ్రహాలను వాడడం వల్ల అన్ని రకాలుగా హానికరమన్నారు. అడిషనల్ కలెక్టర్ అమిత్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు ఉన్నారు.

# భర్త ఇంటి ఎదుట భార్య ధర్నా ..

### కాపురానికి తీసుకెళ్లడం లేదని ఆరోపణ .. అక్కడే భోజనాలు చేసి నిరసన.. పోలీసులు నచ్చచెప్పడంతో ధర్నా విరమించిన బాధితురాలు



**నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 26 :** కట్న కానుకలు దండిగా అందుకున్న ఓ భర్త.. పెళ్లయిన మూడు నెలలకే భార్యను వదిలించుకునే ప్రయత్నాలు మొదలు పెట్టాడు. సూటిగా కారణాలు చెప్పకుండా.. సూటిపోటి మాటలతో ఇబ్బందులు పెట్టి తల్లిగారింటికి వెళ్ళగొట్టారు. దీంతో అమ్మాయి తల్లిదండ్రులు కన్నీటి పర్యాంతమై.. పలుమార్లు అల్లుడిని బ్రతిమలాడారు. తమ కూతురుని కాపురానికి తీసుకెళ్లాలని వేడుకున్నారు. అయినప్పటికీ అల్లుడు ససేమిరా వినకపోవడంతో.. ఆవేదన చెంది.. పెద్ద మనుషులు.. పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగారు. అయినప్పటికీ అల్లుడులో మార్పు రాలేదు. కూతుర్ని కాపురానికి తీసుకెళ్లలేదు. దీంతో అమ్మాయి తల్లిదండ్రులు తీవ్రంగా దుఃఖిస్తుండగా.. ధైర్యం చేసిన అమ్మాయి.. తన భర్త కోసం.. న్యాయం కోసం.. సరాసరి తన భర్త ఇంటి ఎదుట ధర్నాకు దిగింది. బంధువులతో కలిసి తనకు న్యాయం చేయాలంటూ వేడుకుంటుంది. వివరాల్లోకి వెళితే.. త్రిపురారం మండలానికి చెందిన బాధిత వివాహితురాలు.. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని హనుమాన్ నగర్ గల లకడాపురం సత్యనారాయణ ఇంటి ఎదుట ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా బాధితురాలు విలేకరులతో మాట్లాడుతూ నల్గొండ పట్టణానికి చెందిన లకడాపురం సత్యనారాయణ కుమారుడు మహేందర్ తో తనకు ఆరునెలల క్రితం వివాహం జరిగిందని తెలిపింది. వివాహం జరిగిన రెండుమూడు నెలల నుండి తన అత్త సైదమ్మ, ఆడబిడ్డ శ్రీలత ల చెప్పుడు మాటలతో వివిధ కారణాలతో తన భర్త మహేందర్ తనను ఇబ్బందులకు గురిచేస్తూ కాపురానికి తీసుకెళ్లడం లేదని ఆవేదనతో తెలిపింది. ఈ విషయంపై త్రిపురారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పెద్ద మనుషుల సమక్షంలో పరిష్కరించుకోవాలని సూచించినట్లు తెలిపారు. అయితే ఇరుకుటుంబాల సభ్యుల వాదనలు విన్న పెద్దమనుషులు.. వివాహ సమయంలో తాము ఇచ్చిన బంగారు ఆభరణాలు, వరకట్నం తిరిగి ఇవ్వాలని తీర్మానించగా.. అవి ఇవ్వకుండా.. తనను కాపురానికి తీసుకెళ్లకుండా.. తన భర్త మహేందర్ తప్పించుకొని తిరుగుతున్నాడని తెలిపింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి.. తన జీవితంతో చెలగాటం ఆడుతున్న భర్త మహేందర్.. అతని కుటుంబసభ్యులపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని బాధితురాలు కోరారు.

# జాతీయ కుటుంబ ప్రయోజన పథకంపై విస్తృతంగా ప్రచారం కల్పించాలి

### అన్ని ఎంపీడీవో, తహసిల్దార్, మున్సిపల్ కార్యాలయాలలో ఎన్ఎఫ్ బిఎస్ పై ప్లెక్సీ బ్యానర్లు ఏర్పాటు చేయాలి.. గ్రామ సమాఖ్యలతో సమావేశం నిర్వహించండి.. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశం

**నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త, ఆగస్టు 26 :** జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద నల్గొండ జిల్లాలో 3500 మందికి లబ్ధి చేకూర్చవచ్చుని, ఇందుకుగాను అర్హులైన లబ్ధిదారులందరూ దరఖాస్తు చేసుకునే విధంగా జాతీయ కుటుంబ ప్రయోజన పథకంపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. మంగళవారం ఆమె జాతీయ కుటుంబ ప్రయోజన పథకం పై ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసిల్దార్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ పథకం గురించి అందరూ తెలుసుకునే విధంగా తహసిల్దార్ కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాల్లో ప్లెక్సీ బ్యానర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు .అలాగే గ్రామ సంఘాలతో సమావేశం నిర్వహించి పథకం వివరాలను వెల్లడించి చనిపోయిన కుటుంబ పెద్ద కుటుంబం నుండి పథకానికి దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు . ఆర్డీవోలు ,తహసిల్దార్లు, ఎంపీడీవోలు వారి స్థాయిలో మంగళవారమే (26.8.2025) జాతీయ కుటుంబ ప్రయోజన పథకం పై ప్రెస్ నోట్ జారీ చేయాలని ఆదేశించారు. ఈ పథకం కింద ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా సుమారు 2070 దరఖాస్తులు రావడం జరిగిందని, జిల్లాలో 1 ఏప్రిల్ 2017 నుండి చనిపోయిన వారు చాలామంది ఉంటారని, మరోసారి గ్రామ, మున్సిపల్ పట్టణ స్థాయిలో పరిశీలించి వివరాలను సేకరించి జాగ్రత్తగా నివేదికలు పంపించాలన్నారు. గ్రామ సమాఖ్య సంఘాలతో సమావేశం నిర్వహించాలన్నారు. జిల్లాకు నిర్దేశించిన 3500 లక్ష్యం చేరుకునే విధంగా అధికారులు దరఖాస్తులను స్వీకరించాలని, వచ్చిన దరఖాస్తులన్నింటిని తహసిల్దార్లు పూర్తిస్థాయిలో పరిశీలించి ఆర్డీవోల కు సమర్పించాలని, ఆర్డీవోలు ఆన్లైన్లో డిఆర్ఓ కు సమర్పించాలని ఆదేశించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ , నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దారులు ,ఎంపీడీవోలు ఈ టెలికాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# జాతీయ న్యాయ సేవా అధికారం సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవా క్లినిక్ ప్రారంభం

*నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 26:*

జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో నల్గొండ సైనిక వెల్ఫేర్ కార్యాలయంలో ఉచిత న్యాయ సేవా క్లినిక్‌ను మంగళవారం జిల్లా జడ్జి ఎం. నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ "దేశ భద్రత కోసం సైనికులు చేసిన త్యాగం అమూల్యం అని సైనికులు, మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులకు ఎటువంటి న్యాయపరమైన ఇబ్బందులు వచ్చినా, వారికి ఉచిత న్యాయ సహాయం అందించేందుకు ఈ క్లినిక్‌ను ప్రారంభించాం" అని తెలిపారు. క్లినిక్‌లో ప్రతి నెలా శనివారం ఒక న్యాయవాది, వాలంటరీ న్యాయవాది జి. శ్రీనివాస్ చక్రవర్తి, పారా లీగల్ వాలంటీర్ శ్రీకాంత్ సేవలు అందించనున్నారు. సైనికులు, మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులు ఈ క్లినిక్‌ను సందర్శించి తమ సమస్యలు వివరించి న్యాయ సలహాలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికారి సంస్థ



కార్యదర్శి పి. పురుషోత్తం రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కట్ట అనంత రెడ్డి గారు కార్యదర్శి మంద నాగేష్, కౌన్సిల్ మెంబర్ భీమర్జున్ రెడ్డి, సైనిక వెల్ఫేర్ అధికారి టి. వనజ, జిల్లా న్యాయ సేవా అధికారి సంస్థ సభ్యులు, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.




# బలవుతున్న పేద విద్యార్థులు ఏబీవీపీ జిల్లా హాస్టల్స్ కన్వీనర్ గోపీచంద్



**దేవరకొండ, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రూ. 8300 కోట్ల స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ ప్రభుత్వం విడుదల చేయక పోవడంతో ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ పూర్తి చేసిన పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు కాలేజీ యజమాన్యానికి, ప్రభుత్వానికి మధ్యలో బలై తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఏబీవీపీ నల్లగొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల్ల గోపీచంద్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలో సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత విద్యా వ్యవస్థ పూర్తిగా నాశనం అయిందని విమర్శించారు. ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాట మాడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. స్కాలర్ షిప్ లు అందని కారణంగా కళాశాల యజమాన్యాలు విద్యార్థులకు టీసీలు, మెమోలు ఇవ్వట్లేదని ఆరోపించారు. దీంతో పైచదువులకు అడ్డంకులు ఏర్పడు తున్నాయని గుర్తు చేశారు.కనీసం మోలిక వసతులు కల్పించక పోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్న విద్య వ్యవస్థ తీరు మాత్రం మారడం లేదన్నారు. ప్రభుత్వం పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్ర జరుగుతుందని, ఈ విషయాన్ని విద్యార్థులు గమనించి పోరాటాలకు సిద్ధం కావాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో గోపీచంద్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పరిస్థితిని చక్కదిద్దాలని ఈ సందర్భంగా గోపీచంద్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులు ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో నగర కార్యవర్గ సభ్యులు విక్రమ్, భూష రాజు ఈశ్వర్, దమ్ముజు అమితేష్, సుశాంత్, చిన్ను, హనుమంతు ఉన్నారు.

# క్షయ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి..

### ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులకు క్షయ వ్యాధిపై అవగాహన

నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 26 : క్షయ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ ముభశిర ఫాతిమా అన్నారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నల్గొండ లో జంతుశాస్త్ర, మైక్రోబయాలజీ మరియు గ్రంథాలయ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థినులకు క్షయ వ్యాధి గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీబీ అనేది మానవాళిని చాలా కాలంగా బాధిస్తున్న ఒక ప్రధాన అంటువ్యాధి అని, ఇది ముఖ్యంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుందని, అలాగే మానవ శరీరంలోని మెదడు, ఎముకలు, మూత్రపిండాలు, గ్రంధులు మొదలైన భాగాలనూ ప్రభావితం చేస్తుందని తెలిపారు. టీబీ ల్యాబ్ సూపరింటెండెంట్ అనిల్ మాట్లాడుతూ, టీబీ రోగి దగ్గు, తుమ్ము లేదా ఉమ్మివేయడం ద్వారా గాలిలో సూక్ష్మ బిందువులు వ్యాపిస్తాయని, ఆ బిందువుల్లోని బాక్టీరియాను ఆరోగ్యవంతుడు శ్వాస ద్వారా లోపలికి పీల్చుకుంటే అతనికి టీబీ సోకుతుందని, అలాగే టీబీ చేతులు కలపడం, ఆహారం పంచుకోవడం, దుస్తులు వాడుకోవడం ద్వారా మాత్రం వ్యాప్తి చెందదని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ, పొగ త్రాగడం మద్యం సేవించడం మత్తు పదార్థాల వాడకంఇవన్నీ ఊపిరితిత్తుల పనితీరును తగ్గించి టీబీకి దారితీస్తాయని తెలిపారు. కళాశాల గ్రంథాలయ శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ సుంకరి రాజారామ్ మాట్లాడుతూ విద్యార్థినిలు క్షయ వ్యాధి గురించి సరైన అవగాహన చేసుకుని సమాజంలో, వారు నివసించే గ్రామాలలో క్షయ వ్యాధి నివారణకు తమ వంతు కర్తవ్యంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ సమత, డాక్టర్ అరవింద, వనజ, మిస్కిన్, డాక్టర్ మల్లేష్, వైష్ణవి, సంతోష్, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలి



**జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు**

*భువనగిరి, ఆగస్టు 26 ప్రభాతవార్త*

: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.మంగళవారం ఆయన భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి లో ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించారు.గ్రామంలోఎన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని, ఇప్పటి వరకు ఎంత మేర నిర్మాణ పనులు జరిగాయని, నిర్మాణపు పనులుజరిగినంతవరకు లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అయ్యాయా అని సంబంధిత అధికారులనుఅడిగితెలుసుకున్నారు.గ్రామంలో మొత్త 15 ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయ, అన్ని కూడా లెంటల్ వరకు పనులు జరుగుతున్నాయని వివరించారు.ఇప్పటి వరకు 15 ఇండ్లకు సంబంధిచి వారి అందరికీ అకౌంట్లోకి డబ్బులు వచ్చాయని తెలిపారు.లబ్ధిదారులు అందరూ కూడా ఇండ్లు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. డబ్బులు మీ ఖాతాల్లో ప్రతి సోమవారం జమ అవుతాయని తెలిపారు.గ్రామంలో ఎవరు అయినా ఇందిరమ్మ ఇండ్ల ఇప్పిస్తాం, వెంటనే డబ్బులు వేయిస్తామని డబ్బులు అడిగితే నా దృష్టికి తీసుకురావాలి అన్నారు. అటువంటి వారిపై క్రిమినల్ కేసు నమోదు జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పోస్టుమాస్టర్లకు కొత్త మొబైల్ ఫోన్లు, ఫింగర్ ప్రింట్ల డివైస్ల పంపిణీ

*భువనగిరి, ఆగస్టు 26 ప్రభాతవార్త :*



అర్హులైన వారికి పింఛన్ల పంపిణీ మరింత మెరుగ్గా జరిగేందుకు జిల్లాలోని బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లకు కొత్త మొబైల్ ఫోన్లు, ఫింగర్ ప్రింట్ డివైస్లు ఇతర సాంకేతిక పరికరాలు కిట్లను మంగళవారం కలెక్టరేట్ లో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో మొత్తం 229 సెట్లు మంజూరయ్యాయని,ఆధునిక పరికరాల ద్వారా ఫేస్ రికగ్నైజేషన్ సులువుగా జరుగుతుందన్నారు.లేదంటే మంత్ర డివైస్ ద్వారా గాని ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా గాని ఫించను పంపిణీ చేయవచ్చున్నారు. అతి తక్కువ సమయంలో ఈ పరికరాలతో ఎక్కువ మందికి పింఛన్లు పంపించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగిరెడ్డి, పెన్షన్ ఎపిఓ శ్రీనివాస్,బ్రాంచ్ పోస్ట్ మాస్టర్స్ పాల్గొన్నారు.

## గ్రామాలను అభివృద్ధి పరచడమే కాంగ్రెస్ లక్ష్యం

*బీబీనగర్, ఆగస్టు 26 ప్రభాతవార్త*

:తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మారుమూల ప్రాంతాన్ని అభివృద్ధి పరచడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్ యం అని, భువనగిరి నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి పరచడం కోసం తాను కృషి చేస్తున్నట్లు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని మక్త అనంతారం, మీది తండా, జమిలాపేట, జియాపల్లి, జియా పల్లి తండా, అన్నంపట్ల, ఎర్రబెట్టు తండా, రాముని గుండ్ల తండా, పెద్ద పలుగు తండా, రహీంఖాన్ గూడ గ్రామాలలో రూ.16.80 లక్షల హెచ్ఎండిఏ నిధుల ద్వారా మంజూరైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం 56 కోట్ల ప్రత్యేక నిధులు తీసుకొచ్చినట్లు తెలిపారు. నియోజకవర్గంలో గతంలో ఏనాడు జరగని విధంగా అభివృద్ధి జరుగుతున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుమారు 750 కోట్ల రూపాయలతో మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మూసి ప్రక్షాళనతో ఈ ప్రాంతమంతా పరిశుభ్రమైన నీరు లభించడంతోపాటు అందరి ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. గత కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసినప్పటికిని, ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మీరు ఇచ్చిన ఆశీర్వాదాన్ని ఇకముందు కూడా రానున్న స్థానిక ఎన్నికల్లో కూడా మీ ఆశీర్వాదాన్ని అందించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొలిచెల్మె శ్యామ్, నాయకులు గడ్డం బాల్ రెడ్డి, సంధి గారి బసవయ్య, బండారి ఆగమయ్యగౌడ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ యువజన నాయకులు బద్దం వాసుదేవరెడ్డి, నిఖిల్ రెడ్డి, ఉప్పలంచి శ్రీకాంత్, సోమశివ దేశం విజయ్ గౌడ్, కేలేందర్, బింగి ఐలయ్య, కొమ్మిడి సుభాష్ రెడ్డి, మన్నె రాజేశ్వర్, తాళ్ల శ్రీనివాస్ గౌడ్, రాములు నాయక్, రాజేందర్ నాయక్, వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యాలయాన్ని సందర్శించిన రీజనల్ డైరెక్టర్

*భువనగిరి, ఆగస్టు 26ప్రభాతవార్త*



శిశు సంక్షేమ శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ యన్ . మోతి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంక్షేమ శాఖ కార్యాలయాన్నీ సందర్శించారు . అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంత రావును కలిసి అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది కి సమీక్ష సమావేశం నిర్వహించారు. శాఖా పరమయిన అభివృద్ధి పనులల్లో యాదాద్రి జిల్లాను ముందజ లో ఉంచాలని ఆదేశించారు. అనంతరం బాలసదనం సందర్శించి జిల్లా బాలల పరి రక్షణ విభాగ సిబ్బంది ఇన్ ట్యూషన్ పిల్లలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచనలు సలహాలు. ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ నరసింహ రావు. సిడిపివోలు శ్వేత, విజయలక్ష్మి ్మ,. అనంతలక్ష్మి ్మ .జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

*మోతె ఆగస్టు 26 ప్రభాత వార్త..*




పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు,ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ నెల 31 వ తారీఖున కోదాడ నియోజకవర్గం లో ఆర్ఎస్వి ఫంక్షన్ హాల్ లో జరగబోయే భారీ బహిరంగ సభ ను విజయవంతం చేయాలని వృద్ధులు వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు ,బీడీ, చేనేత, గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మారపంగు రామంజన్ మాదిగ,మోతె మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బైరుపంగు విజయకుమార్ మాదిగ, ఎంఎస్పి అధ్యక్షులు బొర్రా సునీల్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి గురిజాల వెంకన్న మాదిగ, ఉపాధ్యక్షులు దైద శ్రవణ్ మాదిగ, రవి మాదిగ తదితరులు పాల్గొన్నారు.




## యజ్ఞ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

*రామన్నపేట, ఆగస్టు 26 ప్రభాతవార్తా*



మన్నపేట మండల తహశీల్దార్ కార్యాలయ అవరణంలో యజ్ఞ ఫౌండేషన్ అధ్వర్యంలో మంగళవారం 108 మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక తహశీల్దార్ సి.లాల్ బహుదూర్ చేతుల మీదుగా ప్రారంభించి, పంపిణీ చేశారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ ప్రకృతి, పర్యావరణం కాపాడటంలో యజ్ఞ ఫౌండేషన్ వారు చేపట్టిన వినూత్న కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలిచి పర్యావరణం కాపాడటంలో తమవంతుగా కృషి చేస్తూ చక్కటి కార్యక్రమం చేపట్టినా వారందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శైలజ, సీనియర్ అసిస్టెంట్ గాలయ్య, సంస్థ అధ్యక్షులు పాలెం వెంకటేష్ అధ్వర్యంలో వారి ప్రతినిధులు మహేందర్ కుమార్, హరినాథ్, ఉదయ్ కిరణ్ , సాయి, రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## వరద కాల్వ నిర్మించాలనిపంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం

*రామన్నపేట, ఆగస్టు26 ప్రభాతవార్తా*

మన్నపేట సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ ంలో వరద కాలువ నిర్మిం చాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం అందించారు. అన ంతరం సిపిఎం మండల కాం వర్గ సభ్యులు కందుల హనుమంతు.కార్యదర్శి మునుకుంట్ల,లెనిన్లు మాట్లాడుతూ సాకలి కుంట నుండి హాస్పటల్ వరకు వరద కాలువ నిర్మించాలని, నేతాజీ క్లబ్ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా చుట్టూ ఫినిషింగ్ ఏర్పాటు చేయాలని, అన్ని వార్డుల్లో చేతిపంపు బోర్లను పునరుద్ధరించాలని కోరారు. పద్మశాలి కాలనీ లో మంచినీటి సమస్య పరిష్కరించాలని. మోకాళ్ళ సోమయ్య ఇంటి వద్ద మోరిని నిర్మించాలని. సిసి రోడ్లు డ్రైనేజీ సమస్య పరిష్కరించి పందుల బెడద లేకుండా. ప్రజలు రోగాల బారిన పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు. భావండ్లపల్లి బాలరాజు . గొరిగే సోములు తరిగొప్పుల వెంకటరెడ్డి, పల్లె లింగస్వామి, సల్ల చిన్న రాజు, నకిరేకంటి సురేష్.యట విష్ణు, దేవయ్య. తదితరులు పాల్గొన్నారు

## అక్రమ వసూళ్లకు పాల్పడితే క్రిమినల్ కేసు నమోదు చేస్తాం

**జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు**

*భువనగిరి, ఆగస్టు 26 ప్రభాతవార్త:*

అక్రమ వసూళ్ల కుపాల్పడే ఉద్యోగులు ఏ స్థాయిలో ఉన్న బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.మోత్కూరు తహశీల్దార్ కార్యాలయంలో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న రికార్డు అసిస్టెంట్ చరణ్ రాజ్ కలెక్టర్ హనుమంతరావు సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఆర్డీవో మండల కార్యాలయాన్ని సందర్శించి, బాధితుల వాంగ్మూలాలు సేకరించారు. పూర్తి నివేదికను కలెక్టర్ సమర్పించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎక్కడ ఎటువంటి అక్రమాలకు పాల్పడ్డ బాధ్యులపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

## గర్భిణీ లు మానసిక ఒత్తిడికి గురి కావద్దు భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి

*భువనగిరి, ఆగస్టు 26 ప్రభాతవార్త*

గర్భిణీ లు మానసిక ఒత్తిడికి దూరంగా ఉండాలని భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం భువనగిరి పట్టణంలోని రాంనగర్ లో అమ్మకు భరోసా కార్యక్రమంలో భువనగిరి తహసీల్దార్ అంజిరెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొదటి కాన్పుకు సిద్ధంగా ఉన్న గర్భిణీ శరణ్య తో మాట్లాడారు. సమయానికి భోజనం చేయాలని, ఎలాంటి మానసిక ఒత్తిడికి గురి కావద్దద్దని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే పోషకాహారం కిట్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవానికి వెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి తహసీల్దార్ అంజిరెడ్డి, ఏఎన్ఎమ్ ప్రేమలత, ఆశావర్కర్ ఇందిరా, అంగన్వాడీ టీచర్ సరోజ, రాంనగర్ కు చెందిన గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంది

త్రిపురారం. ప్రభాత వార్త:

గ్రామాల సత్వర,సమగ్రాభివృ ద్ధి తో నే రాష్ట్ర అభివృద్ధిఅని అదే లక్ష ్యంగా ప్రభుత్వం పని చేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి అన్నారు. మండలంలోని బొర్రాయిపాలెం గ్రామంలో ఉపాధి హామీ పథకం, 15వ ఆర్థిక సంఘం, ఇతర నిధులతో రూ 12 లక్షల వ్యయంతో పాఠశాల ఆవరణలోనిర్మిస్తున్న అంగన్ వా డి నూతన భవన నిర్మాణానికి మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డితో కలిసి మంగళవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగర్ శాసనసభ్యులు కుందూ రు జయవీ ర్ రెడ్డి సహకారంతో అభివృద్ధి పనుల్లో నియోజకవర్గం ముందుందని, అందులో భాగంగానే పనుల జాతర కార్యక్రమంలో మండలంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నట్లు తెలిపారు. పేదల సంక్షేమమే



ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులే ప్రచారకర్తలుగా మారి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయ న్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు అనుముల అనంతరెడ్డి, పి ఆర్ ఏ ఈ గోగులసైదులు, అంగన్ వా డి సూపర్ వై జర్ గోపిశెట్టి మల్లేశ్వరి, పంచాయతీ కార్యదర్శి గజ్జె ల అనిత తదితరులున్నారు.

## ప్రభుత్వ విద్యను ప్రజలకు చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యం

మిర్యాలగూడ. ఆగస్టు 26 ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యకు ప్రాధాన్యతనిస్తూ చేరు వాగా చేయడమే ప్రభుత్వ లక్ష ్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్) అన్నారు. మంగళవారం దామర చర్ల మండల కేంద్రంలో రూ 2 కోట్ల వ్యయంతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం జూనియర్ కళాశాల అ దనపు భవన సముదాయాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు మెరుగైన నాణ్యమైన విద్యను అందించేందుకు ఏర్పాటు చేసిన గురుకులాలలో విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ పోషక విలువలతో కూడిన బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందించేందుకు మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచారన్నారు. గురుకులాల్లో మౌలిక వసతుల కల్పనకు సి ఎస్ ఆర్ పథకం ద్వారా నిధులు



సమకూర్చేందుకు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు నివేదించినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రతి పేద విద్యార్థి చదువుకొని అభివృద్ధి చెందుతే వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని ఆ దిశగా ప్రభుత్వం ఏర్పాటు చేసింద న్నారు. ప్రభుత్వం వినూత్నంగా ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నియోజకవర్గానికి ఒకటి ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జవ హార్ లాల్, ఎంపీడీవో అలివేలు మంగమ్మ, ఎంఈఓ బాలాజీ నాయక్, ప్రత్యేక అధికారిని కవిత. సీనియర్ నాయకులు ధీరావ త్ స్కైలాబ్ నాయక్. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్. నరసింహారెడ్డి. మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ తదితరులున్నారు.

## అంతర్రాష్ట్ర గంజాయి ముఠా అరెస్టు

మిర్యాలగూడ, ఆగస్టు 26 ప్రభాతవార్త

గంజాయి వ్యసనానికి బానిసలై, ఈజీ మనీ కోసం మరికొందరిని గంజాయి కి అలవాటు చేస్తూ, ఇతర రాష్ట్రాల నుండి అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న అంతర్రాష్ట్ర గంజాయి అక్రమ రవాణా నిందితులు 11 మందిని మాడుగులపల్లి మండల కేంద్రం శివారు పాత రైల్వే క్వార్టర్స్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద 1350 గ్రాముల గంజాయి, 22 గంజాయి చాక్లెట్లను, మూడు ద్విచక్ర వాహనాలను.8 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. మిర్యాలగూడ గ్రామీణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితులను హాజరు పరిచి, వివరాలను డీఎస్పీకే రాజశేఖర్ రాజు వెల్లడించారు. బీహార్ రాష్ట్రానికి చెందిన రాజ్ కుమార్ పటేల్ మిర్యాలగూడ సమీపంలోని వైష్ణవి రైస్ మిల్లు హమాలీగా పనిచేస్తున్నాడు, పట్టణానికి చెందిన షేక్ సమీర్ తో కలిసి గంజాయి సేవిస్తూ ఉండేవాడని, గంజాయి అక్రమ రవాణా చేసి డబ్బులు సంపాదన సంపాదించాలనే ఆలోచనతో వారికి పరిచయం ఉన్న బీహార్ రాష్ట్రానికి చెందిన సికిందర్ వద్ద తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి తీసుకువచ్చి మాడుగుల పల్లి మండలం పూసలపాడు గ్రామానికి చెందిన కొండేటి యశ్వంత్, కోడెల శివ, బొల్లంపల్లి విష్ణు, బుర్రి లోకేష్, ధైద సందీప్, గుండెబోయిన వంశీ, ఇందుగుల గ్రామానికి చెందిన పందిరి చరణ్ తేజ, మిరియాల వివేకానంద రెడ్డి, దాచారం గ్రామానికి చెందిన బుర్రి నవీన్ లకు గంజాయి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. ఇదే క్రమంలో ఈనెల 25న నిందితులకు గంజాయి అందుతుందన్న



సమాచారంతో సిబ్బంది తో దాడి చేసి నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద సరుకును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిలో ప్రధాన నిందితులు సికిందర్.షేక్ సమీర్ లు పరారీలో ఉండగా మిగిలిన నిందితులందరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ సంఘటనలో నిందితులపై కేసు నమోదు చేసి, రిమాండ్ కు తరలించి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆపరేషన్ పరివర్తనలో భాగంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు కేసును చాకచక్యంగా ఛేదించిన మిర్యాలగూడ రూరల్ సీఐ పి.నాగదుర్గ ప్రసాద్, మాడుగులపల్లి ఎస్సై ఎస్ కృష్ణయ్య, ఏఎస్ఐ లు నరసింహారావు,జాఫర్, వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్లు ఎస్.సైదులు, ఏం సైదిరెడ్డి, పి అనిల్, ఎస్ ఆంజనేయులు. వై యాదయ్య జి నరేష్, బి సైదులు,వి. శ్రీను నాయక్, సురేష్ లను డి.ఎస్.పి రాజశేఖర్ రాజు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ గంజాయి సేవించిన విక్రయాలు జరిపిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన పై నిత్యం పర్యవేక్షి స్తూ ఉండాలని కోరారు.

## పోలీస్ నిబద్ధతతో పని చేయాలి

మిర్యాలగూడ.ఆగస్టు 26



పోలీస్ సిబ్బంది వృత్తి పట్ల, శారీరక సామర్థ్యం పట్ల శ్రద్ధ, నిబద్ధత కలిగి ఉండాలని మిర్యాలగూడ డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు అన్నారు. సాధారణ తనిఖీలలో భాగంగా మంగళవారం రూరల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది డిఎస్పి కి పరేడ్ సెల్యూట్ చేశారు. అనంతరం ఆయన పోలీస్ స్టేషన్ లో రికార్డులను పరిశీలించారు. సిబ్బంది కిట్ బాక్సులను పరిశీలించారు. విధి నిర్వహణకు అవసరమైన సామాగ్రి అంత ఉందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ సిబ్బంది వివరాలపై, కేసుల నమోదు, పరిష్కారంపై ఆరా తీశారు. గణేష్ నవరాత్రులు, రాబోయే ఎన్నికల బందోబస్తు విధి విధానాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. అనంతరం మొక్కల సంరక్షణ గురించి చెబుతూ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో సిఐ పి. నాగ దుర్గాప్రసాద్, ఎస్సైలు ఎం లక్ష్మయ్య, సైదులు, ఏఎస్ఐ రాములు నాయక్, రైటర్ సైదా నాయక్.సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కి మట్టి గణపతిని పూజించాలి

మిర్యాలగూడ. ఆగస్టు 26 ప్రభాత వార్త



పర్యావరణ పరిరక్షణ కి మట్టి గణపతిని పూజించాలని మిం ్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి అన్నారు. వ ంంగళవారం ము ని ్స పల్ కార్యాలయం వద్ద పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రజలకు మట్టి గణపతులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాట్లాడారు. స్నేహ పూర్వక వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. పర్యావరణ హితాన్ని కాంక్షి స్తూ ఉత్స వాల నిర్వాహకులు మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాజశేఖర్ రాజు, మున్సి పల్ కమిషనర్ శ్రీనివాస్, డి ఈ వెంకన్న . పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి తాజా మాజీ కౌన్సి లర్ దేశిడి శేఖర్ రెడ్డి. పురుషోత్తం రెడ్డి.25 వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్. కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## మిర్యాలగూడ




## వ్యక్తి గత పరిశుభ్రత పై అవగహన డాక్టర్ భార్గవి


మాడుగులపల్లి, ఆగస్టు 26ప్రభాత వార్త



వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై పాముల పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ద్వారా తెలియపరిచిన పాముల పాడు ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ భార్గవి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలు ముక్యంగా వ్యక్తి గత పరిశుభ్రత పై అవగాహన కలిగి ఉండాలని, అలాగే వాతావరణం లో కలిగే మార్పుల వలన సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున తగిన జాగ్రతలు తీసుకోవాలని, అవసరమయితే డాక్టర్ ను సంప్రదించాలని సూచించారు.కార్యక్రమం లో ఆశాలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

వ్యక్తి గత పరిశుభ్రత పై అవగహన డాక్టర్ భార్గవి

మాడుగులపల్లి, ఆగస్టు 26ప్రభాత వార్త



వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై పాముల పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ద్వారా తెలియపరిచిన పాముల పాడు ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ భార్గవి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలు ముక్యంగా వ్యక్తి గత పరిశుభ్రత పై అవగాహన కలిగి ఉండాలని, అలాగే వాతావరణం లో కలిగే మార్పుల వలన సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున తగిన జాగ్రతలు తీసుకోవాలని, అవసరమయితే డాక్టర్ ను సంప్రదించాలని సూచించారు.కార్యక్రమం లో ఆశాలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి సన్మానం ప్రిన్సిపాల్ దీన సుజాత వేములపల్లి, ఆగస్టు 26ప్రభాత వార్త తెలంగాణ ఆదర్శ పాఠశాల 202425 విద్యాసంవత్సరా నికి చెందిన,వేములపల్లి విద్యార్థినీ లు భవిత, ఇందుశ్రీ పదవితరగతి పబ్లిక్ ఫలితాలలో,ఉత్తమ ప్రతిభ కనబర్చినందున వారిని,వారి తల్లిదండ్రులను,పాఠశాల ఆవరణంలో,శాలువాతో సన్మానించిన, ప్రిన్సిపాల్ దీనాసుజాత.ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూవిద్యార్థులు చదువుకునే వయసులో చక్కటి ప్రతిభ కనబర్చి, భవిష్యత్తు కు బంగారు బాటలు వేసుకొని,గొప్ప ప్రయోజకులై,తల్లిదండ్రులకు, పాఠశాల కు మంచి పేరు తీసుకురావాలని మాట్లాడారు. కార్యక్రమం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జీవాలకు పిపిఆర్ వ్యాక్సినేషన్

మాడుగులపల్లి, ఆగస్టు 26ప్రభాత వార్త



గొర్రెలకు, మేకలకు, పశువుకు, మరిబిల్లవైరస్ వలన పిపిఆర్ అను అంటు వ్యాధి సోకుత ుందని,మండల పశు విద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ తెలిపారు.ఈ వ్యాధి జీవలకు సరైన గాలి, వెలుతురు లేకపోవడం వలన కలుషిత ఆహారం తినడం, కలుషిత నీరు త్రాగడం, వర్షాల వలన, వాతావరణం లో జరిగే మార్పులకు జీవలలో ఒకదాని నుంచి మరొక జీవాలకు వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందున మండల వ్యాప్తంగా, పాడి రైతులు వారి పశువులకు, గేదెలకు, జీవాలకు సెప్టెంబర్ 10 తారీకు వరకు ఈ,పిపిఆర్ వ్యాక్సి న్ ప్రక్రియ జరుగుతుందని,రైతులు అందుబాటులో ఉండి ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలన్నారు.

## ఘనంగా హనుమా చాలీసా పారాయణములు

మేళ్లచెరువు ఆగష్ట్ 26 ప్రభాతవార్త

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో మంగళవారం సందర్భంగా శ్రీహ నుమా చాలీసా పారాయణములు, అర్చనలు, అభిషేకములు, మంగళ హారతులు, దైవనామస్మరణ భజనలు, కీర్తనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో శెట్టి రాజకుమార్,సుదర్శనం



ప్రసాదాచార్యులు,మోహనకృష్ణమాచార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవా చార్యులు,బట్టర్ శేషు,స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామదేవ శివాచార్య,మారేపల్లి పవన్క ుమారాచార్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీస్వయంభును దర్శించుకున్న సీఐ ప్రతాప్‌లింగ

మేళ్లచెరువు ఆగష్ట్ 26 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న శ్రీస్వయంభు శివలింగమును మంగళవారం కోదాడరూరల్ సిఐ ప్రతాప్‌లింగ దర్శించుకున్నారు. అభిషేకములు, అర్చనలు, మంగళ హారతులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం సిఐను ఆశీర్వదించి సత్కరించి తీర్ధ ప్రసాదములను అందజేశారు. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి నాగెళ్ల శంభిరెడ్డి,చైర్మన్ చాగంరెడ్డి శంభిరె డ్డి,కొంకపాక శివవిష్ణువర్ధన



శర్మ,శివధనుంజయశర్మ,కూన్‌రెడ్డి కొండారెడ్డి,లంకెల నర్సింహారెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రేమ శాంతిని పంచిన అమృతమూర్తి

హుజూర్ నగర్ టౌన్, ఆగస్టు 26, ప్రభాత వార్త



దేశంలో ప్రజలందరికీ ప్రేమను శాంతిని పంచిన గొప్ప మానవతా మూర్తి దివంగత భారతరత్న మదర్ తెరిసాని డి ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుబాటి బాబురావు అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ పట్ట ణంలోని టౌన్ హాల్లో మదర్ థెరిసా జన్మదినం సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర దేశంలో జన్మించి భారతదేశంలోని కలకత్తా నగరంలో పేద, అనాథ విద్యార్థులకు చదువు చెప్పడంతో పాటు, కుష్టు రోగులకు సేవ చేసిన గొప్ప మహిళ మూర్తి మదర్ థెరిసా గా అభివర్ణిం చారు. సమాజంలో ఎవరికైనా సాయం చేయడానికి ఉండాలసింది డబ్బు కాదు మంచి మనసు అని ఆమె చాటి చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ సభ్యులు టైలర్ పాశం నరసింహారావు కామళ్ల రాజా, బండి నాగేశ్వరరావు, కోల్లపూడి ప్రవీణ్, షేక్ హన్ను, కొల్లూ రి చిట్టి, నేమ్మాది మహేష్, గోపి, రాజేష్, నాగుల్ మీరా, జయరాజు, జయమ్మ, లలితమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు

## తడి చెత్త పొడి చెత్త పై విద్యార్థులకు అవగాహన

నేరేడుచర్ల ఆగస్టు 26 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీ లో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 86 వ రోజు మంగళవారం 3వ వార్డులోని పోస్టాఫీస్ రోడ్ ఏరియా నందు తడి చెత్త పొడి చెత్త పైఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం డెంగ్యూ మలేరియాపై శ్రీ చైతన్య విద్యార్థులకు ప్రజలకు మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి అవగాహన కల్పించారు, పోస్టాఫీస్ రోడ్ ఏరియా నందు రోడ్డు వెంట వున్న పిచ్చి మొక్కలు తొలగించారు ,పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు వీధి వ్యాపారులు సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు సర్వే నిర్వహించారు. నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను గుర్తించుటకు ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టారు , రహదారుల వెంట పిచ్చి మొక్కలు పెరుగకుండా గడ్డిమందు స్ప్రే చేయించారు ,ఈ కార్యక్రమంలో కార్యాలయ, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సంఘంసభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు



## మట్టి గణపతి విగ్రహాలను పూజించాలి



మేళ్లచెరువు ఆగష్ట్ 26 ప్రభాతవార్త

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులందరికీ మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్బంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి నాగెళ్ల శంభిరెడ్డి,ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి మాట్లాడుతూ ప్రజలంతా మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,దేవాదాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న కమిషనర్ అశోక్ రెడ్డి మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

నేరేడుచర్ల ఆగస్టు 26 ప్రభాతవార్త



వినాయక చవితి పండుగ సందర్భంగాప్రభుత్వం సరఫరా చేసిన మట్టి వినాయక విగ్రహాలను నేరేడుచర్ల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సురగీ సైదులు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డిలు మంగళవారం పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ. వాతావరణ సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పూజించుకోవాలని సూచించారు, రెవల్యూషన్ సూర్యాపేట ఆధ్వర్యంలో పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల యూత్ ఎకో క్లబ్ విద్యార్థిని విద్యార్థులకు పర్యావరణహితమైన మట్టి గణపతి ప్రతిమల తయారీ విధానం పై అవగాహన కల్పిస్తూ విద్యార్థిని విద్యార్థులతో మట్టి గణపతిప్రతిమ తయారు చేయించారు ఆయాకార్యక్రమాలలో క్రాంతి కేతన స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సుంకర క్రాంతి కుమార్, ప్రధానోపాధ్యాయులు బట్టు మధు చింతకుంట శ్రీనివాస్ జంపాల వెంకన్న చారుగుండ్ల వెంకటేశ్వర్లు తాసిల్దార్ కార్యాలయ మున్సిపల్ కార్యాలయ సిబ్బంది వార్డు అధికారులుసిజిఆర్ బృందం మామిడి శంకర్, కత్తి కోటయ్య ఎర్త్ లీడర్స్ విద్యార్థులు గైడ్ టీచర్ పిడి ఎం యాదగిరి ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## నానో యూరియాతో అద్భుత ప్రయోజనాలు

మేళ్లచెరువు ఆగష్ట్ 26 ప్రభాతవార్త



స్థానిక మండల వ్యవసాయ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో మండల వ్యవసాయాధికారి జాకోత్ పద్మ మాట్లాడుతూ నానో యూరియాతో రైతులంతా అద్భుత ప్రయోజనాలు పొందవచ్చని అన్నారు. ఎకరవ ునకు అర లీటర్ నానో యూరియాను అన్ని రకాల పురుగుమందులతో కలిపిపిచికారీ చేసుకోవచ్చని సూచించారు. వ్యవసాయ రంగంలో నానో యూరియా, నానో డిఏపి మెరుగైన ఫలితాలను ఇస్తూ విప్లవాత్మక మార్పునకు నాందిపలుకుతుందని, మొక్కలకు నానో యూరియా అధిక నత్రజని ందిస్తుందని, దీనిని మొక్కలు సులభంగా గ్రహిస్తాయని, పైర్లకు ఎక్కువ ప్రయోజనాలుకలిగిస్తుందని అన్నారు. 1 బస్తా యూరియాకు సమానమైన ఫలితాన్ని అర లీటర్ నానో యూరియా అందిస్తుందని అన్నారు.సాధారణంగా బస్తాల యూ రియా భూమిలోకి వెళ్లడం వలన భూమికి కాలుష్యం కలుగుతుందని, ద్రవరూపంలో ఉండే నానో యూరియా మొక్కలకు నేరుగా ఉపరితలానికి చేరుతు ందని తద్వారా భూగర్బ జలకాలుష్యం ఉండదని అన్నారు. నానో యూరియా వల్ల తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులను పొందవచ్చని అన్నారు. నానో యూరియా అన్ని రకాల పైర్లకు వాడవచ్చని తెలిపారు. బస్తా యూరియా ధర రూ.270లు కాగా అర లీటర్ నానో యూరియా ధర రూ.220లకు లభిస్తుందని, బస్తా డిఏపి ధర రూ.1350లు ఉండగా, అర లీటర్ నానో డిఏపి రూ.600లకు లభిస్తుందని అన్నారు. ఎకరానికి అర లీటర్ నానో యూరియాను, 130 లీటర్ల నీటిలో అర లీటర్ నానో యూరియాను బాగాకలిపి పైర్లకు పిచికారీ చేయాలన్నారు. సాధారణ యూరియాతో పోలిస్తే నానో యూరి యా ప్రబావం మొక్కలపై ఎక్కువ రోజులు ఉంటుందని అన్నారు. నానో యూరియా వల్ల, నానో డీఏపి వల్ల రైతులకు అనేక లాభాలు ఉన్నాయని వివరించారు. ఈ సమావేశంలో రైతులు,వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పురవీధుల పరిశుభ్రత పట్ల శ్రద్ధ చూపాలి

మేళ్లచెరువు ఆగష్ట్ 26 ప్రభాతవార్త



మండలంలోని హేమ్లతండ, రేవూరు, రామాపురం, వేపలమాదారం గ్రామాలలో మంగళవారం ఎంపివో కుడుముల జగదీష్‌కుమార్ శానిటేషన్, పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్బంగా ఎంపివో మాట్లాడుతూ గ్రామాలలో పుర వీ ధుల, మురికి కాలువల పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, దోమలను పూర్తి స్థాయిలో నివారించాలని కోరారు. ఈ కార్యక్రమాలలో గ్రామ కార్యద ర్శులు కనిశెట్టి నాగేంద్రబాబు,కాంపాటి వెంకటేశ్వర్లు,దొంతగాని శ్యాంకుమార్,పందిళ్లపల్లి గురవారెడ్డితోపాటు గ్రామ పంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న మండలస్థాయి టీఎల్‌ఎం మేళా

మేళ్లచెరువు ఆగష్ట్ 26 ప్రభాతవార్త



స్థానిక మండల విద్యాకార్యాలయంలో మంగళవారం మండలంలోని 19 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు నిర్వహించిన టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్ టీఎల్‌ఎం మేళా అందరినీ ఆకట్టుకుంది. 19 పాఠశాలల నుంచి ప్రదర్శన నిర్వహించగా 10 పాఠశాలల టీఎల్‌ఎం మేళా డివిజన్ స్థా యి కార్యక్రమాలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి,ప్రధానోపాధ్యాయులు పొనగండ్ల నారపురెడ్డి,అనిల్‌కుమార్,ఫాతిమాబేగం,న్యాయ నిర్ణేతలు షేక్ జాఫర్,రవీందర్‌రావు,మోహన్‌లాల్,ఉపేందర్‌తోపాటు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వార్తాపత్రికల సేవలు అభినందనీయం

తుర్కపల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త:



ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వార్తాపత్రికలు అందిస్తున్న సేవలు అభినందనీయమని తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, ఎస్సై తక్యుద్దీన్ లు అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో, ఎంపీడీవో కార్యాలయంలో,



పోలీస్‌స్టేషన్లో వార్త దినపత్రిక 29వ వార్షికోత్సవ సంచికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎలగల రాజయ్య, ఎంపీఓ వెంకటేశ్వర్లు ,డిప్యూటీ తహసిల్దార్ కల్పన, సూపరింటెండెంట్ వినోద్ రెడ్డి, ఆర్ఐలు జహంగీర్, రఘు రామారావు, ఏఎస్ఐ లతీఫ్ సీనియర్ అసిస్టెంట్లు సాలెం, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## ఆరుట్ల రామచంద్రారెడ్డి 40వ, వర్ధంతి

రాజాపేట ,ఆగస్టు 26,ప్రభాతవార్త:



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ఆరుట్ల రామచంద్రారెడ్డి 40వ, వర్ధంతి రాజాపేట మండలం బేగంపేట లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సిపిఐ జిల్లాకార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం రామచంద్రా రెడ్డి ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జల్ల వెంకటయ్య, ఒగ్గ కరుణాకర్, కుట్టు మిషన్ కేంద్ర కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు లో ఘనంగా టిఎల్ఎం మేలా

ఆలేరు ఆగస్టు 26 ప్రభాతవార్త:



ఆలేరు మండలంలోని వైఎస్ఎన్ ఫంక్షన్ హాల్ లో మండల స్థాయి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళా మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఎర్ర లక్ష్మి, తాసిల్దార్ ఆంజనేయులు ,,ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్ ,కమీషనర్ శ్రీనివాస్ లు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ. చిన్నారులను సమాజంలో ముందుకు తీసుకువెళ్ళేది ఒక్క ఉపాధ్యాయులే. వారు టి.ఎల్.ఎం.ను ఉపయోగించి పాఠాలు బోధిస్తే విద్యార్థులు మంచి ప్రావీణ్యాన్ని సంపాదిస్తారు అని, ఈ కార్యక్రమం ద్వారా ఒకరికొకరు విషయ పరిజ్ఞానాన్ని పెంచుకొని, పాఠశాలకు వెళ్లి టి.ఎల్.ఎం. ద్వారా చక్కటి బోధన అందించాలి" అని సూచించారు. ఉపాధ్యాయులు వీటిని సమర్థంగా వినియోగించి విద్యార్థులను అన్ని విధాల ముందంజలో ఉంచాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దాసరి మంజుల, ఆకుల వేణుగోపాల్,ప్రధానోపాధ్యాయులు రమాదేవి,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులురమాదేవి,కోట శ్రీనివాసరావు , రాణి , సుదర్శన్ ,ఎమ్ఐఎస్ కోఆర్డినేటర్ చైతన్య,ఎల్ డి ఏ రాధిక, సీఆర్పీలు తిరుపతి, శ్రీను , పరశురాం , ఐఆర్పి శ్రీను, బాబా పాల్గొన్నారు.

## రాజపేటలో వ్యవసాయ శాఖ బృందం పంటల సర్వే

రాజాపేట ,ఆగస్టు 26,ప్రభాతవార్త:

రాజపేట మండలంలో మంగళవారం 2024-25 సంవత్సరము రబీ సీజన్ కు సంబంధించి రేణికుంట, బేగంపేట గ్రామాలలో ఏఈఓ నమోదు చేసిన పంటల వివరాలనుండి ఎంపిక చేసిన 20 సర్వే నెంబర్లలో పంటల వివరాలకు సంబంధించిన జాయింట్ ఇన్స్పెక్షన్ లో భాగంగా ఎన్ఎస్ఎస్ ఓ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్ డి ప్రమోద్, వ్యవసాయ శాఖ ఎడి ఎస్ నీలిమ ,ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయం నుండి ఉపగణంక అధికారి పి.శ్రీనివాస్,హాజరయ్యారు. పంటల నమోదు వివరాలను పరిశీలించినారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఎస్ ఓ కవితా రాణి ,ఎంపీఎస్ ఓ శ్రీకాంత్ రెడ్డి, ఏఈఓ వినిత లు పాల్గొన్నారు.

## పోరాట యోధుల త్యాగాలు చిరస్మరణీయం


ఆలేరు ఆగస్టు 26 ప్రభాతవార్త :



తెలంగాణ సాయుధ పోరాట యోధులు కమ్యూనిస్టు నాయకులు ఆరుట్ల రామచంద్రరెడ్డి త్యాగాలు చిరస్మరణీయం అని సిపిఐ జిల్లా కార్య దర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. రాంచంద్రరెడ్డి 40 వ వర్ధంతి వేడుకలు పురస్కరించుకొని, మంగళవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఐ జెండాను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ సభ్యులు కూడా నేడు ఆరుట్ల ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు విద్య అందిస్తూ కంప్యూటర్ శిక్షణ ఇస్తూ కుట్లు అల్లికలు నేర్పిస్తూ ఉచితంగా కుట్టుమిషన్లు ఇచ్చి ఉపాధి కల్పిస్తూ క్రీడలలో విద్యార్థులను ప్రోత్సహించేందుకు క్రీడ పోటీలు నిర్వహించడం అభినందనీయం వారి వర్ధంతి నాడు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నైజాం నవాబుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం నేడు పాలిక పాలకులు వక్రీకరిస్తూ హిందూముస్లింల మధ్య పోరాటంగా చిత్రీకరించి చరిత్రను తప్పుతోవ పట్టించే ప్రయత్నాన్ని ప్రజలు తెలుసుకోవాలి తెలిపారు. గ్రామ శాఖ కార్యదర్శి పున్నబోయిన రవి, ఏఆర్ కుటుంబ సభ్యులు ఆరుట్ల సుశీల దేవి, శ్రీకాంత్ రెడ్డి, మమత, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, కళ్లెం కృష్ణ, కొల్లూరి రాజయ్య, ఎండి ఇమ్రాన్‌ఉప్పల ముత్యాలు, మండల కార్యదర్శులు చౌడబోయిన కనకయ్య, మారుపాక వెంకటేష్, జిల్లా సమితి సభ్యులు గుర్రం రాజమణి, నాయకులు జల్లి రాములు,మాటూరి జనమ్మ,పోతు బాలయ్య పేరప్పు రాములు చౌడబోయిన పరశురాములు, గిరాబోయిన స్వామి, పోతు ప్రవీణ్, జంగా సరళ, పిట్టల శ్రీదేవి,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మామిడాల నరసింహులు, మాజీసర్పంచ్ మోత్కూర్ ఐలయ్య, దడిగె ఇస్తారి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక చవితి వేడుకలు

తుర్కపల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో మంగళవారం వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మట్టితో చేసిన వినాయకులను ప్రదర్శించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ దశరథ గౌడ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుల్ని నిలిపి పూజించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ప్రతిమ, ఉపాధ్యాయులు లావణ్య, రామ లీల ,రాజేశ్వరి, శైలజ ,శిరీష, కల్పన, స్వీటీ రెడ్డి, కవిత ,నవనీత, విద్యార్థులు పాల్గొన్నారు.

## బంధువుల సెక్టార్ లో గర్భిణీలకు సూచనలు

రాజపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త:

రాజాపేట మండలంలోని బొందుగుల సెక్టార్ పరిధిలో బొందుగుల



గ్రామంలో మంగళవారం 9 నెలలు నిండిన గర్భిణీ స్త్రీల గృహ సందర్శనలు ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణకుమారి, ఎంపీడీవో నాగవేణి, సెక్రటరీ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. వారికి డెలివరీ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తీసుకోవలసిన పోషకాహార పదార్థాల గురించి గర్భిణీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఆశాలు పాల్గొన్నారు.




## క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి వారికి విశేష పూజలు

యాదగిరిగుట్ట ఆగస్టు 26 ప్రభాతవార్త:



శ్రీ లక్ష్మీనృసింహస్వామి క్షేత్రంలో ఆలయ క్షేత్రపాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామికి విశేషంగా ఆకుపూజను అర్చకులు నిర్వహించారు. మంగళవారం శ్రీ ఆంజనేయస్వామికి విశేషమైన రోజు కావడంతో ఉదయం శ్రీఅంజనేయస్వామి వారికి సింధూర క్షేపనం నిర్వహించి లక్ష తమలపాకులతో నాగవల్లి దళార్చన జరిపి శాస్త్రోక్తంగా ఆకుపూజను నిర్వహించారు. కొండపైన పుష్కరిణి వద్ద గల ఆలయంలో ఆకుపూజ ను నిర్వహించగా భక్తులు పాల్గొని దర్శించుకున్నారు. శ్రీ లక్ష్మీనృసింహుని దర్శనార్థం వచ్చిన భక్తులు యాదాద్రి క్షేత్రములో నిర్వహించిన నిత్యపూజలు సుప్రభాతం, అర్చన, అభిషేకం, సుదర్శన నారసింహ హోమం, నిత్యకల్యాణం, పుష్పార్చన, జోడి సేవ తదితర పూజలలో భక్తులు పాల్గొని శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు.

## సెప్టెంబర్ 3 నుండి మండల స్థాయి క్రీడలు: ఎంఈఓ

తుర్కపల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త:



సెప్టెంబర్ మూడు నుండి మండల స్థాయి క్రీడలను నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ మాలతి అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ఆమె మాట్లాడుతూ తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని మోడల్ స్కూల్లో సెప్టెంబర్ 3,4 తేదీల్లో 69వ పాఠశాల క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అండర్ 14 ,17 బాల బాలికల విభాగాల్లో కబడ్డీ ,కోకో, వాలీబాల్టిక్స్ నిర్వహించబడుతుందని, అండర్ 14 విభాగానికి చెందిన బాల బాలికలు 112012 తర్వాత అండర్ 17 విభాగానికి చెందిన బాల బాలికలు 112009 తర్వాత జన్మించిన వారు అర్హులని తెలిపారు. అండర్ 14 అండర్ 17 బాలురకు సెప్టెంబర్ 4వ తేదీన నిర్వహిస్తున్నట్టు తెలిపారూ ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, చంద్రమోళి, కవిత, రామ్మోహన్, ధనలక్ష్మి ,రమేష్ రెడ్డి ,సంధ్య పాల్గొన్నారు.

## రాజాపేట మండలంలో సర్వే ప్రారంభం

రాజపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త:



రాజాపేట మండలంలోని జాతీయ 2వ,నీటి వనరుల గణన, 7వ, చిన్న నీటిపారు దల గణన సూచన సంవత్సరం 2023-24 కి సంబంధించిన గణన ప్రారంభమైంది. సర్వే లో ప్రతి రెవెన్యూ గ్రామం లోనిచెరువులు,కుంటలు, చెక్‌డ్యామ్ లు,ఫామ్ పాండ్‌లు,బోరు బావులు సర్వే కొనసాగిస్తున్నారు. ఈ సర్వే కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరుగుతోందని ఏఎస్ఓ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రం లో ప్రణాళిక శాఖ నోడల్ ఏజెన్సీ గా వ్యవహరిస్తుండగా, ఈ కార్యక్రమం లో నీటి పారుదల శాఖ నుండి ఏ ఈ ఈ గాయత్రి, మండల ప్రణాళిక గణాంక అధికారి శ్రీకాంత్ రెడ్డి బృందం పాల్గొన్నారు, వీరి వెంట లష్కర్ కృష్ణ ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను నాణ్యత ప్రమాణాలతో నిర్మించుకోవాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.



సూర్యాపేట, ఆగస్టు26, ప్రభాతవార్త

:ఇందిరమ్మ ఇండ్లను నాణ్యత ప్రమాణాలతో నిర్మించుకోవాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం ఆయన చివ్వేముల మండలం, గుంపుల తిరుమలగిరిలో పందిరి నవ్య నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇల్లు ను పరిశీలించారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను ఖచ్చితమైన కొలతలతో, ప్రభుత్వం నిర్దేశించిన స్థలములోనే నిర్మించుకోవాలని, స్థానిక మేస్త్రీల తో ఇంటి నిర్మాణాలు చేపట్టాలని, ముందుగా అగ్రిమెంట్ చేసుకోవాలని, ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, దానిని సద్వినియోగం చేసుకొని త్వరగా ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ గుంపుల తిరుమలగిరి లోని ఉన్నత పాఠశాలను, ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.9 వ తరగతి కి వెళ్లి విద్యార్థులతో తెలుగు చదివించారు.ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలని, అప్పుడే మంచి ఫలితం వస్తుందని, కష్టపడే మనస్తత్వాన్ని విద్యార్థి దశ నుండే అలవాటు చేసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు.కష్టపడి చదివితేనే భవిష్యత్తు ఉంటుందని, ఎంత కష్టపడి చదివితే, మనకు అంత ప్రతిఫలం వస్తుందని కావున ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకుని రావాలని అన్నారు.ప్రైమరీ స్కూల్ లో 4,5 తరగతులకు వెళ్లి విద్యార్థులతో ఎక్కాలు చదివించారు, ఇంగ్లీషు, లెక్కలు చేయించారు. పిల్లలు బాగా చదివడం పై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. వంట గదిని పరిశీలించారు.వంట గదిలో వెలుతురు ఉండే విధంగా చూసుకోవాలని, పరిశుభ్రత పాటించాలని కలెక్టర్ అన్నారు.తహసిల్దార్ సంతోష్, ఎంపీడీవో ప్రకాష్ రావు, , ఎంఈఓ కళా రాణి, హెడ్మాస్టర్ బి. శైలజ, హౌసింగ్ ఏఈ ప్రేమలత, పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ పోరుటబాట

తుంగతుర్తి. ఆగస్టు 26. ప్రభాతవార్త

సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ వారు బాటలో భాగంగా మండలం లోని వెంపటి గ్రామంలో మంగళవారం సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ రాష్ట్ర సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు హాజరై మాట్లాడుతూ గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడతామని చెప్పిన నిజమైన లబ్ధిదారులకు ఇల్లు ఇవ్వకుండా కేవలం కాంగ్రెస్ పార్టీ వాళ్లకు సంబంధించిన వారికి మాత్రమే ఇళ్లను ఇవ్వడం జరిగిందని అన్నారు. దీని ద్వారా నిజమైన అర్హత కలిగిన పేద ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు .గ్రామాలలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు వారికి నచ్చిన వాళ్లకు అర్హత లేకున్నా ఇళ్లను ఇచ్చి నిర్మాణం



చేపడుతున్నారని అన్నారు. ఇల్లు రాని కడు పేదలు తీవ్ర మనోవేదనకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంపటి గ్రామంలో జరిపిన సర్వేలో పూర్తిగా ఇల్లు లేకుండా కూలిన గోడలు రేకులతో నిర్మించిన ఇండ్లకు అవకాశం కల్పించలేదని అన్నారు. .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాసు, శాఖ కార్యదర్శి జాజుగల ముత్తయ్య, గోవిందా చారి ,యాదగిరి ,ముత్తయ్య ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## బోధన అబ్యాసన మేళాతో బోధన సులభతరం

సూర్యాపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త:

బోధనాభ్యసన మేళా ద్వారా ప్రాథమిక స్థాయి లో బోదించడం సులభతరం అవుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు.మంగళవారం చివ్వెంల మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మండల స్థాయి బోధనాభ్యసన ప్రదర్శన ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో ఇలాంటి ప్రదర్శన ఏర్పాట్లు చేయడం చాలా సంతోషమని అన్నారు. 37 పాఠశాలల ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించి ప్రతి స్టాల్ లో ప్రదర్శించిన బోధన పరికరాల ను గురించి కలెక్టర్ ఆసక్తిగా అడిగి తెలుసుకొని సంబంధించిన ఉపాధ్యాయులను కలెక్టర్ ప్రశంసించారు. తదుపరి మండల విద్యాధికారి కళారాణి మాట్లాడుతూ మండల స్థాయి నందు 1 నుండి 5 వ తరగతి



వరకు ప్రాథమిక స్థాయి బోధన అభ్యసన ప్రదర్శన నందు 37 ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారని, వీరిలో 4 సబ్జెక్టుల నుండి 10 ఉపకరణాలను ఎంపిక చేసి, జిల్లా స్థాయి ప్రదర్శనకు పంపడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్, ప్రకాష్, ఎంపీడీవో ప్రకాష్ రావు, ఎంఈఓ కళ రాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎర్ర సూర్యుడు సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభ

తిరుమలగిరి ఆగస్టు 26 ప్రభాతవార్త.

తిరుమలగిరి మండల కేంద్రంలో పూలే అంబేద్కర్ చౌరస్తాలో కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభ సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గం ఇన్చార్జి ఎల్లముల యాదగిరి ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ఎర్రజెండా ముద్దుబిడ్డ,ఎర్ర సూర్యుడు పోరాటాల యోధుడని అభివర్ణించారు.ఎంపీపీ కొత్తగట్టు మల్లయ్య, సిపిఐ మండల కార్యదర్శి ఎస్డి ఫయాజ్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాం ప్రభువు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఏక్బాల్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు కందుకూరి ప్రవీణ్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తిపిరాల శ్రీకాంత్, బీసీ పోరాట హక్కుల సమితి తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ బండారు కిరణ్,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు జంపాల మల్లయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి సట్టు నరసయ్య, బోండ్ల వెంకన్న, కందుకూరి రవి,ఆర్ పురుషోత్తం,జంపాల శీను, నాగుల గాని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## పెన్ పహాడ్ లో అట్టహాసంగా టిఎల్ఎం మేళ

పెన్ పహాడ్, ఆగస్టు 26( ప్రభాత వార్త)

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో టిఎల్ఎం మేళాను ఎంఈఓ నకిరేకంటి రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 41 పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొని తాము స్వయంగా తయారు చేసిన బోధనోపకరణాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ తరగతి గదిలో బోధనోపకరణాలను వినియోగించడం వలన విద్యార్థులు సులభంగా అర్థం చేసుకోగలుగుతారు. ప్రతి ఉపాధ్యాయుడు తప్పనిసరిగా టిఎల్ఎం ఉపయోగించాలి" అని సూచించారు.మేళాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన ఉపాధ్యాయులు ప్రథమ బహుమతి డి నాగయ్య, పి సరిత, ఎస్ మహేశ్వరి, జై దుర్గా రెడ్డి, ద్వితీయ బహుమతి పి వాణి, ఆర్ సునీత, ఏ పల్లవి, బి రాంజీ కన్సోలేషన్ బహుమతులు బి గిరిజ, వీ జాకబ్ రాజ్ కుమార్ విజేతలుగా నిలిచారు. జిల్లా స్థాయికి ఎంపికైన ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి వస్రం నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొండ మల్లారెడ్డి, చికూరి అంజయ్య, జిహెచ్ఎం జమాల్ షరీఫ్, పూర్ణ చారి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోడి లింగయ్య, సంధ్యాల వినోద్, అల్లాడి సత్యనారాయణ, నల్లపు శ్రీనివాస్, మామిడి వెంకటయ్య, దశరథ, సుదర్శన్, శ్రీపాద ఉపేందర్, రాంబాబు, వాణి వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## 3మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ

సూర్యాపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త:



మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ అని ప్రజలందరూ మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని అదనపు కలెక్టర్,మున్సిపల్ ప్రత్యేక అధికారి డాక్టర్ పర్స రాంబాబు పిలుపునిచ్చారు. మంగళవారం సూర్యాపేట మునిసిపల్ కార్యాలయంలో బుధవారం జరగబోయే వినాయక చవితి సందర్భంగా కమిషనర్ హన్మంతరెడ్డి,ఆర్డీవో వేణుమాధవ్ రావు ,జిల్లా ఎస్ సి కార్పొరేషన్ ఇడి శ్రీనివాస్ నాయక్ తో కలిసిపలువురికి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ పీవోపీ విగ్రహాలను వదిలి మట్టి విగ్రహాలను మాత్రమే వినియోగించాలన్నారు.పీవోపీ విగ్రహాలు నదులు, చెరువులు, వాగులు, వంకలలో నిమజ్జనం చేయడం వలన జల కాలుష్యం తీవ్ర స్థాయిలో పెరిగి నీటిలో జీవించే చేపలు, ఇతర జంతువులకు ప్రమాదకరమని వివరించారు మున్సిపల్ అధికారులు ఇఇ కిరణ్ కుమార్,డీఇ,సత్యారావు,సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,ఆర్వో కళ్యాణి,టిపిఐ సోమయ్య, పట్టణ వన్ టౌన్ ఎస్ఐ ఏదుకొండలు, ఏఎస్ఐ నరేందర్,మున్సిపల్ మెప్మా సిబ్బంది,వార్డు అధికారులు పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## సిబ్బంది కుటుంబాలకు బాసటగా పోలీసు భద్రత

.తిరుమలగిరి ఆగస్టు 26 ప్రభాతవార్త.

తిరుమలగిరి పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న రమేష్ రాథోడ్ అకాలంగా మృతి చెందినారు. మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ రమేష్ కుటుంబానికి పోలీసు భద్రత స్కీం నగదు చెక్కు ను జిల్లా యస్.పి నరసింహ ఐపిఎస్ బుధవారం నాడు అందజేసినారు. పోలీసు శాఖలో పని చేస్తూ ఆకాలంగా ప్రాణాలు కోల్పోయిన సిబ్బంది కుటుంబాలను పోలీసు శాఖ అన్ని విధాలుగా అదుకుంటుందని, దివంగత సిబ్బంది కుటుంబాలకు పోలీసు భద్రత స్కీమ్ బాసటగా నిలుస్తుంది అన్నారు. రమేష్ కుటుంభం యొక్క సంక్షేమానికి కృషి చేస్తామని యస్.పి తెలిపినారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ అధికారి మంజు భార్గవి, పోలీసు సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎస్సై రామచందర్, బరోసా సెంటర్ మహిళా ఎస్సై మోనిక, సిబ్బంది ఉన్నారు

## మట్టి గణపతి ని పూజించాలి

సూర్యాపేట, ఆగస్టు26, ప్రభాతవార్త:

గణేష్ నవరాత్రి ఉత్సవాలలో మట్టి గణపతి ని పూజించాలని పిల్లలమర్రి శివాలయాల కార్యనిర్వాహణాధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి ఎరకేశ్వర స్వామి దేవాలయం లో దేవాదాయ ధర్మాదాయ శాఖ, కాలుష్య నివారణ, విద్యా శాఖలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో భాగంగా మట్టి విగ్రహాలను పంపిణి చేసి మాట్లాడారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో జల కాలుష్యం అవుతుందన్నారు. కార్యక్రమం లో శరత్ చంద్ర, సైదులు దేవాలయ చైర్మన్ గవ్వ వెంకట కృష్ణా రెడ్డి, అర్చకులు మునగలేటి సంతోష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



## గర్భిణీ స్త్రీలు మానసిక ఒత్తిడికి గురి కావద్దు

*భువనగిరి రూరల్ ఆగస్టు 26 ప్రభాతవార్త:*



,గర్భిణీ స్త్రీలు మానసిక ఒత్తిడికి దూరంగా ఉండాలని భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం భువనగిరి పట్టణంలోని రాంనగర్ లో అమ్మకు భరోసా కార్యక్రమంలో భువనగిరి తహసీల్దార్ అంజిరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొదటి కాన్పుకు సిద్ధంగా ఉన్న గర్భిణీ శరణ్యతో మాట్లాడారు. సమయానికి భోజనం చేయాలని, ఎలాంటి మానసిక ఒత్తిడికి గురి కావద్దని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే పోషకాహారం కిట్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవానికి వెళ్ళాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి తహసీల్దార్ అంజిరెడ్డి, ఏఎన్ఎమ్ ప్రేమలత, ఆశావర్కర్ ఇందిరా, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు సరోజ, రాంనగర్ కు చెందిన గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం

*బీబీనగర్, ఆగస్టు 26 ప్రభాతవార్త:*



వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరు మట్టి గణపతి లను ప్రతిష్టించి పూజించాలని, తద్వారా చెరువులు, నీటి వనరులు కలుషితం కాకుండా చూడాలని, పర్యావరణాన్ని కాపాడాలని తహసిల్దార్ ఈ శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో టైగర్ చారిటబుల్ ట్రస్ట్, సోషల్ వెల్ఫేర్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ పంజల సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయకుల అంబిని కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి సిద్ధమైన పర్యావరణ అనుకూల సహజ రంగులు ఉపయోగించి తయారుచేసిన మట్టి విగ్రహాలను పూజించాలన్నారు. టైగర్ చారిటబుల్ ట్రస్ట్, సోషల్ వెల్ఫేర్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ చైర్మన్ పంజాల సురేష్ గౌడ్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి ప్రజలకు ఎన్నో ప్రయోజకరమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దానిలో భాగంగానే మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్ల గారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, డిప్యూటీ ఎమ్మార్వో భగత్, మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి, పంజాల వెంకటేష్ గౌడ్, ట్రస్ట్ సభ్యులు పంజాల సదానంద గౌడ్, సామ మల్లారెడ్డి, నేదునూరి ముఖేష్, నాయకులు బెండ ప్రవీణ్, టంటం రఘు, సామల వేణు, శ్రీనివాస్, తుమ్మల నర్సింహారెడ్డి, పొట్ట నవీన్ కుమార్, చంద్రగిరి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మానవహక్కుల కమిటీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా సూదగాని హరికృష్ణ గౌడ్

*గుండాల ఆగస్టు 26 ప్రభాతవార్త:*



జాతీయ మానవహక్కుల కమిటీ యాదాద్రి భువనగిరి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా గుండాల మండలానికి చెందిన సూదగాని హరికృష్ణ గౌడ్ నియమిస్తూ జాతీయ మానవహక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు యెల్లంల శ్రీధర్ రెడ్డి మంగళవారం నియామక పత్రం అందజేశారు. తన నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షులు యం.డి యాసీన్ (అడ్వకేట్) రాష్ట్ర అధ్యక్షులు బద్దిపడిగ శ్రీనివాస్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మానవ హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లా జితేందర్ రెడ్డి, పవన్, సాయి, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దివిస్ ల్యాబొరేటరీస్ చేస్తున్న సామాజిక సేవ అభినందనీయం

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ. భాస్కరావు**

*భువనగిరి, ఆగస్టు 26(ప్రభాతవార్త:*

గ్రామాల పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడానికి దివిస్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్ ముందడుగు వేసింది. భువనగిరి కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం ఈ సంస్థ ప్రతినిధులు మొత్తం రూ.4,65,000 విలువ గల 685 బ్లీచింగ్ పౌడర్ బస్తాలు, 685 సున్నం బస్తాలను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన అదనపు కలెక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్ధ్య పనులను మెరుగుపరచడంలో దివిస్ సంస్థ ఎల్లప్పుడూ ముందుండి సహకరిస్తోందన్నారు. గ్రామాల్లో మురికి




కాలువల వద్ద నిల్వ నీటిపై బ్లీచింగ్ చల్లడం ద్వారా దోమల ప్రబలాన్ని తగ్గించవచ్చున్నారు. ప్రతి గ్రామ పంచాయతీ అధికారులు ఈ బస్తాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఇంచార్జి విష్ణువర్ధన్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్ ప్రసాద్, డిపిఎల్ ఓ శ్రీకాంత్ రెడ్డి మరియు దివిస్ ప్రతినిధి, లైజన్ ఆఫీసర్ బి. కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**


*ఆత్మకూరు(ఎం), ఆగస్టు 26 ప్రభాతవార్త:*



మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పెండెం పురుషోత్తం తండ్రి పెండెం లక్ష్మీ నారాయణ, బిఆర్ఎస్ నాయకులు కట్టెకోల ప్రభాకర గౌడ్ ఇటీవల మరణించగా వారి కుటుంబాలను మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మంగళవారం పరామర్శించి ప్రగడ సానిభూతిని తెలియజేశారు. వారితో పాటు తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్, యాస ఇంద్రా రెడ్డి, కోరే బిక్షపతి, బీఆరెస్వి మండల అధ్యక్షులు చంపు నాగరాజు, మహేశ్వరం మధుసూదన్, బెజ్జరబోయిన లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రమోళి గౌడ్ సేవ లు మరువలేనివి

*బొమ్మలరామారం ఆగస్టు 26*



ప్రభాకర్ : మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ స్వర్గీయ మచ్చ చంద్రమోళి గౌడ్ సేవలు మరువలేనివని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు మంగళవారం మండలంలోని చీకటి మామిడి గ్రామంలో స్వర్గీయ మచ్చ చంద్రమోళి గౌడ్ సతీమణి మచ్చ శ్రీదేవి ఆధ్వర్యంలో 56వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు అట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కలిసి పనిచేశామని బొమ్మలరామారం మండలం తో పాటు ఆలేరు నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు చేశారని గతంలో కాంగ్రెస్ పార్టీలో కలిసి పనిచేశామని ఆయన గుర్తు చేశారు ఇప్పుడున్న యువతకు చంద్రమోళి అన్న జీవితం ఒక ఆదర్శ మని అన్న భౌతికంగా లేకపోవడం ఆయనతోపాటు పనిచేయకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ఆయన స్మృతి వనంలో ఆయన సమాధి దగ్గర పూలమాల లేసి ఘన నివాళులర్పించారు. జయంతి సందర్భంగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాజీ జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి మరియు మండల నాయకులు అ ఖిలపక్ష నాయకులు ఆయన విగ్రహానికి పృథ్వి వనంలో పూలమాల లేసి ఘన నివాళులు అర్పించారు

## గణేష్ నవరాత్రులను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి

*మాడుగులపల్లి, ఆగస్టు 26(ప్రభాత వార్త*

ఆది దేవుడిగా కొలుచుకునే గణేష్ నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తి శ్రద్ధలతో, శాంతి యుతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని భారతీయ జనతా పార్టీ యువ మోర్చా నాయకులు కడియం సైదులు అన్నారు. అలాగే ప్రతిఒక్కరూ మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలన్నారు. విగ్రహం ఎంత చిన్నగా ఉన్న వేడుక ఘనంగా ఉండాలని, మండల వ్యాప్తంగా మట్టి విగ్రహాల వినియోగం పెంచేందుకు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి కృషి చేయాలనీ తెలిపారు.

## పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



*బీబీనగర్, ఆగస్టు 26 ప్రభాతవార్త:*

బీబీనగర్ లో ఇళ్ల స్థలాలు లేని పేదలకు స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వద్ద నిరసన తెలియజేసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శి జాకీర్ కు అందజేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ గ్రామసభ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారిలో ఇంటి స్థలం లేని పేదలు సుమారు 150 మంది ఉన్నట్టుగా తేలిందని, వారికి స్థలాలు కేటాయించి వెంటనే ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం చేసి ఇవ్వాలని అన్నారు. పాత మెయిన్ రోడ్ లో గుంతలు వద్ద రోడ్డును, రిజిస్ట్రేషన్ ఆఫీస్ కు వెళ్లే రోడ్డును వెంటనే మరమ్మత్తు చేయాలని డిమాండ్ చేశారు. ఇళ్లు నిర్మాణం చేసుకొని ఇంటి ఆస్తి పన్ను చెల్లించిన వారి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న సంబంధిత అధికారుల పైన జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోకపోవడం శోచనీయం అన్నారు. తక్షణమే అట్టి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయకుంటే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి ఓవల్దాస్ సతీష్, పట్టణ నాయకులు కే శ్రీనివాస్ రెడ్డి, ఓవల్దాస్ హరికృష్ణ, పంజాల జంగయ్య, లోకదాస్ పవన్, బండారి భగత్, ఎస్కే జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

## బిక్కేరు వాగులో పడి వ్యక్తి మృతి

*ఆత్మకూరు(ఎం), ఆగస్టు 26 ప్రభాతవార్త:*

ఆత్మకూరు మండలం పారుపల్లి గ్రామ బిక్కేరు వాగులో ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందాడు. ఆలేరు మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన చిర్ర బాలయ్య (55) పండుగ కోసం ఆత్మకూరు(ఎం) మండలం పారుపల్లిలోని అత్తగారి ఇంటికి వెళుతున్నాడు. ఆలేరు నుంచి మోత్కూర్ వచ్చి పారుపల్లి బిక్కేరు వాగులో చెక్ డ్యాం మీదుగా వెళుతుండగా ప్రమాదవశాత్తు జారి నీళ్లలో పడి పోయాడు. అతనికి ఈత రాకపోవడంతో మృతి చెందాడు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## గంజాయి స్వాధీనం

*మోతె, ఆగస్టు 26 ప్రభాతవార్త:*

.మోతె మండల కేంద్రానికి సమీపంలో రత్నాల కుంట చెరువు కట్టపై దాచిన 1.2 కేజీల గంజాయిని మోతె ఎస్ఐ అజయ్ కుమార్ సిబ్బంది తో కలిసి మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నారు. వారు భద్రాచలం ప్రాంతంలోని ఒడిస్సా వాసి దగ్గర నుండి గంజాయిని కొనుగోలు చేసి, చెరువు కట్టపై దాచినట్లు గుర్తించారు. గంజాయిని తేవడంలో సహకరించిన ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నారనీ, ఐదుగురిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

*తుంగతుర్తి. ఆగస్టు 26 .(ప్రభాత వార్త )*

ప్రభుత్వం రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్ద పీట వేసిందని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు .మంగళవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి ఐదు లక్షల రూపాయల విలువగల ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఆసుపత్రికి విరాళంగా ఇచ్చి ప్రారంభించిన సందర్భంగా ఎంపీ మాట్లాడారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని అన్నారు .సన్న బియ్యం, ఉచిత విద్యుత్తు ,ఉచిత బస్సు సౌకర్యం ,రైతు బంధు ,రుణమాఫీ ,లాంటి పథకాలను ప్రజలకు అందించారని అన్నారు .భువనగిరి పార్లమెంట్ పరిధిలో గల తుంగతుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి జరగాల్సి ఉందని అన్నారు. ప్రాథమిక వైద్యశాలలో అరకొరా వసతులు ఉన్నాయని రానున్న కాలంలో వాటిని పరిష్కరిస్తామని అన్నారు .తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రజాదరణ కలిగిన వ్యక్తి అని అభివృద్ధి పనులు చేయడం లో దిట్ట అన్నారు. రానున్న కాలంలో తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని అన్నారు.తుంగతుర్తి శాసనసభ్యుడు మందుల సామేల్ మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర మంత్రుల సహకారంతో ఇప్పటికే 1600 కోట్ల అభివృద్ధి పనులు మంజూరు చేయించడం జరిగిందని వివిధ రకాల పనులు కొనసాగుతున్నాయని అన్నారు. నియోజకవర్గం గత పది సంవత్సరాల



కాలంలో అభివృద్ధి కుంటుపడిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఏర్పడిన నాటి నుండి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు .నియోజకవర్గం లో విద్య వైద్య రంగాలకు పెద్దపీట వేయాల్సి ఉందని అన్నారు. పేద ప్రజలకు కావాల్సింది ముఖ్యంగా మెరుగైన విద్య మెరుగైన వైద్యం అని అన్నారు. వాటికోసం తాను అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం త్వరితగతిని పూర్తయ్యేందుకు తను కృషి చేస్తానని అన్నారు .రానున్న కాలంలో తుంగతుర్తి నియోజకవర్గం అందరి సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రజలు రాష్ట్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు తాసిల్దార్ దయానంద్ వైద్యాధికారి డాక్టర్ నిర్మల్ కుమార్ ఎంపీడీవో శేషు కుమార్ నాయకులు గుడిపాటి నరసయ్య జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ చింతకుంట్ల వెంకన్న మాచర్ల అనిల్ కాస్తో పెద్ద పోయిన అజయ్ కుమార్ దాసరి శ్రీను లతోపాటు పలు అధికారులు పాల్గొన్నారు.

## ప్రతిభకు దక్కిన గౌరవం మండల కాంగ్రెస్ అధ్యక్షులు తూముల సురేష్ రావు

*పెన్ పహాడ్, ఆగస్టు 26( ప్రభాత వార్త )*

జాతీయస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికైన ఏకైక వ్యక్తి మారం పవిత్ర ప్రతిభకు దక్కిన గౌరవం అని కాంగ్రెస్ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయస్థాయి అవార్డు గ్రహీత మారం పవిత్ర ను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయిలో ఉత్తమ అవార్డు పొంది పాఠశాల కీర్తిని ఢిల్లీ లో మారు మోగే విధంగా పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు మారం పవిత్రను ఆయన అభినందించారు. ఆమె ఎంతో ప్రతిభతో విద్యార్థులకు ఎన్నో ప్రయోగాల ద్వారా పాఠ్యాంశాన్ని బోధించేవారు అని ఆమె ఈ పాఠశాలలో బోధించడం సంతోషకరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మరియు స్థానిక ప్రధానోపాధ్యాయులు నకిరేకంటి రవి, కాంగ్రెస్ నాయకులు గార్లపాటి వెంకట్ రెడ్డి, విజయ్ కుమార్, మహేష్, సాత్విక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### గోపా ఆధ్వర్యంలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్..నాతి సవీందర్ కుమార్ గౌడ్ కు ఘన సన్మానం

*సూర్యాపేట టౌన్, ఆగస్టు 26, ప్రభాతవార్త:*



భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈనెల 15న కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చేతులమీదుగా ఉత్తమ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నాతి సవీందర్ కుమార్ గౌడ్ ను ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా గౌడ ప్రొఫెషనల్స్ అండ్ ఆఫీషియల్స్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సవీందర్ కుమార్ గౌడ్ ను జిల్లా కేంద్రంలో మంగళవారం ఆయనను ఘనంగా సన్మానించారు.అనంతరం గోపా జిల్లా కమిటీ అధ్యక్షులు బూర రాములు గౌడ్ మాట్లాడుతూ బాధితుల పక్షాన నిలబడి వారికి న్యాయం జరిగేలా చేసిన సేవలను గుర్తిస్తూ సవీందర్ కుమార్ కి ప్రశంస పత్రం రావడం అభినందనీయమన్నారు.సీనియర్ న్యాయ వాది,ఒకటో అదనపు కోర్ట్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవీందర్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ న్యాయవాదులు కాలానికి అనుగుణంగా చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల పక్షపాతిగా ప్రభుత్వం తరపున విధులు నిర్వహిస్తానని, తాను అందించిన సేవలకు గుర్తింపుగా ప్రశంసా పత్రం రావడంతో బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి యరగాని లక్ష్మయ్యగౌడ్, సీనియర్ జర్నలిస్టులు అయితగాని రాంబాబు గౌడ్, భూపతి రాములు గౌడ్ ,నామాల గురుమూర్తి గౌడ్, అంతటి విజయ్ గౌడ్, దోరేపల్లి రమేష్ గౌడ్, బెల్లంకొండ పుల్లయ్య గౌడ్,బొమ్మగాని సైదులు గౌడ్, ఖమ్మంపాటి జానయ్య గౌడ్, భూపతి నారాయణ గౌడ్, చీకూరి. లక్ష్మణ్ గౌడ్, బూర సుధాకర్ గౌడ్, కొండా రమేష్ గౌడ్, యరగాని లక్ష్మీ నారాయణ గౌడ్, కొత్త పుల్లయ్య గౌడ్, కోలా సైదులు గౌడ్, కట్ల అంజయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి లో నిర్మించినఅంబేద్కర్ భవనాన్ని వినియోగంలోకి తేవాలి

*తుంగతుర్తి. ఆగస్టు 26..(ప్రభాత వార్త )*



నియోజకవర్గ కేంద్రంలో నిర్మించినటువంటి అంబేద్కర్ భవనం వినియోగంలోకి తీసుకురావాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. మంగళవారం సూర్యాపేటలో అదనపు కలెక్టర్ రాంబాబు కువినతి పత్రం అందించి మాట్లాడుతూ కోటి రూపాయల వ్యయంతో నిర్మించినటువంటి అంబేద్కర్ భవనం ఆర్భాటంగా ప్రారంభించి విద్యుత్ సదుపాయం. నీటి సదుపాయం ప్రహరీ లేక వృధాగా ఉన్నదని వెంటనే విద్యుత్ నీరు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. దళితుల అభివృద్ధి కొరకు నిర్మించినటువంటి అంబేద్కర్ భవనాన్ని సద్వినియోగపర్చాలన్నారు .ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా నాయకులు బొంకూరు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## డిఎంహెచ్వో ఆకస్మిక తనిఖీ

*మోతె, ఆగస్టు 26 ప్రభాతవార్త..*



జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ చంద్రశేఖర్ మంగళవారం మోతె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిహెచ్‌సీ పరిధిలో జ్వర నియంత్రణ చర్యల భాగంగా జరుగుతున్న ఫాగింగ్, స్ప్రేయింగ్ కార్యక్రమాల పురోగతిని సమీక్షి ంచారు. అనంతరం పిహెచ్‌సీలో అమలవుతున్న ఆరోగ్య కార్యక్రమాలు, నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి, సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ యశ్వంత్‌కుమార్‌తో పాటు పిహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

## టి ఎం పి ఎస్ జిల్లా అధ్యక్షులుగా రాజబోయిన శ్రీకాంత్ ముదిరాజ్

*సూర్యాపేట టౌన్, ఆగస్టు 26, ప్రభాతవార్త*



:తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులుగా రాజబోయిన శ్రీకాంత్ ముదిరాజు నియమితులయ్యారు.ఆ సంఘం రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షులు సుంకరబోయిన మహేష్ ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి కోలా కరుణాకర్ ముదిరాజ్ లు హైదరాబాద్ లో నియామక పత్రం ను మంగళవారం అందజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను జిల్లా అధ్యక్షునిగా నియమించిన రాష్ట్ర కమిటీ కి కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజ్ ల అభివృద్ధి కొరకు, వారి సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పరమైన రంజిత్ ముదిరాజ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాషాబోయిన శేఖర్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అటెమ్ రమేష్ ముదిరాజ్ శ్రీను, స్వామి, రాజు, తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ

*మోతె, ఆగస్టు 26 ప్రభాతవార్త.*



.మండల పరిధిలోని విబలాపురం గ్రామం లో ఇటీవలె మృతి చెందిన నిమ్మల శ్రీను కుమారుడు నిమ్మల రాము చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్, ఎస్కే జాని పాషా, మైనంపాటి శ్రీనివాస్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, వీరస్వామి, రామ్మూర్తి, ప్రచార కార్యదర్శి పడిశాల వెంకటేష్, అంజయ్య, నాయిని వెంకన్న, మహేష్, లక్ష్మణ్, మధు, సందీప్ తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మండల వాసికి సేవా రత్న అవార్డు

*నాగారం ఆగస్టు 26 ప్రభాత వార్త*

నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన పందిరి పరశురాములు మదర్ తెరిసా 115వ జయంతి వేడుకలను పురస్కరించుకొని మదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించే సేవా రత్న అవార్డు 2025 కు ఎంపికయ్యారు. ఆయన రాచకొండ కమిషనరేట్ స్పెషల్ బ్రాంచ్ లో సివిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన చేసిన సమాజ సేవకు గుర్తింపుగా సేవా రత్న అవార్డును మదర్ ఫౌండేషన్ సంస్థ అందజేసింది. ఈ అవార్డును మంగళవారం హైదరాబాద్ లకిడికపూల్ లోని రవీంద్ర భారతి మినీ ఆడిటోరియంలో మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ మధుసూదనా చారి సరస్వతి ఉపాసకులు శ్రీ దైవాజ్ఞ శర్మ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మాట్లాడుతూ సేవ రత్న అవార్డు అందుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. సమాజానికి మరింత సేవ చేయడానికి ఈ అవార్డు బలాన్ని చేకూర్చుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో



# గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

## కలెక్టర్ ఎం .హనుమంతరావు



**భువనగిరి ఆగస్టు 26 ప్రభాతవార్త**

గర్భిణీలు పౌష్టికాహారం తీసుకుంటే పుట్టబోయే శిశువు ఆరోగ్యవంతంగా ఉంటారని జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు అన్నారు .మంగళవారం ఆయన భువనగిరి మండలం రెడ్డినాయక్ తండా గ్రామంలో అమ్మకి భరోసా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రెడ్డినాయక్ తండా గ్రామం లోని మొదటి ప్రసవానికి సిద్దంగా ఉన్న పల్లవి అనే గర్భిణీ ఇంటిని కలెక్టర్ సందర్శించి, గర్భిణీ పల్లవి తో ఆప్యాయంగా మాట్లాడారు. వారి బాగోగులు,ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సమయానికి భోజనం చేస్తున్నావా? మందులు వేసుకుంటున్నావా? అంటూ ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. గర్భవతిగా ఉన్న సమయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, సమయానికి ఆహారం తీసుకుంటే పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా ఉండతాడని తెలిపారు. ఆమె కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమయంలో మానసిక ఒత్తిడులు గురికాకుండా ఉండాలని సూచించారు. కుటుంబానికి అవసరమైన పోషకాహారాన్ని అందించేందుకు న్యూట్రిషన్ కిట్‌ను వారికి అందజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం చేసుకోవడం మంచిదని, అనవసర ఖర్చులు లేకుండా ప్రసవం జరుగుతుందని వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సమయంలో తల్లి, బిడ్డకు అవసరమైన మందులు, టీకాలు ఉచితంగా అందించబడతాయని తెలిపారు. ప్రసవించిన తర్వాత 102 వాహన సేవ ద్వారా తల్లిని బిడ్డతో కలిపి ఇంటి వద్ద దింపే సదుపాయం కూడా ఉందని వివరించారు. పల్లవి రక్తశాతం తక్కువగా ఉన్నందున హిమోగ్లోబిన్ శాతం పెంచేందుకు తీసుకోవలసిన ఆహార పదార్థాలపై కూడా కలెక్టర్ గర్భిణి కి అవగాహన కల్పించారు. మెంతికూర, తోటకూర, గోంగూర వంటి ఆకుకూరలను పప్పుతో కలిపి వారానికి కనీసం రెండు సార్లు తినాలని చెప్పారు. అలాగే గ్లాస్ పాలు, కొబ్బరి ముక్కలు (ఎండినవి లేదా తాజా), పల్లీలు బెల్లంతో కలిపి, ఖర్జూరాలు, డ్రైఫ్రూట్స్ తీసుకోవాలని సూచించారు. హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉన్నప్పుడు డాక్టర్ సూచన మేరకు ఐరన్ ట్యాబ్లెట్స్ లేదా ఇంజక్షన్ రూపంలో తీసుకోవడం మంచిదని సూచించారు. ఈ రకమైన ఆహారం ద్వారా గర్భిణిలు శారీరకంగా, మానసికంగా బిడ్డ ఎదుగుదల ఉంటుందన్నారు. కాన్పు అయిన తర్వాత ఒక గంటలోపు ముర్రు పాలను తప్పకుండా ఇవ్వాలనే అంశంపై కూడా గర్భిణికి అవగాహన కల్పించారు. ప్రతి నెలలో ఒక రోజు "అమ్మకు భరోసా" కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకి సూచించారు.

తద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందడంతో పాటు తల్లి,బిడ్డల ఆరోగ్యం పట్ల తగిన శ్రద్ధ చూపాలన్నారు. అదేవిదంగా అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు తరచూ గర్భిణీ ల ఇండ్లను సందర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని వారికీ తగిన సలహాలు ,సూచనలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడండి

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి

**నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 26 :**

వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను ప్రతిష్టించి పూజించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ నల్గొండ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సుమారు 4100 మట్టి వినాయకులను ప్రజలకు ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. వినాయక చవితిని పురస్కరించుకొని ప్రజలందరూ వాతావరణ కాలుష్యం కాకుండా మట్టి వినాయకులను పూజించాలని తెలిపారు. దీనివల్ల వాతావరణ సమతుల్యంతో పాటు, వినాయకులను నిమజ్జనం చేసే చెరువులు కలుషితం కాకుండా ఉంటాయని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారుచేసిన వినాయక విగ్రహాలను వాడడం వల్ల అన్ని రకాలుగా హానికరమన్నారు. అడిషనల్ కలెక్టర్ అమిత్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

# నల్గొండ జిల్లా కోర్టు సంచలన తీర్పు

## ఫోక్సో కేసులో దోషికి 51 ఏళ్ల జైలు శిక్ష

**ఆగస్టు 26 ప్రభాతవార్త తిప్పర్తి**



పోక్సో కేసులో నల్గొండ జిల్లా కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. దోషికి 51 ఏళ్ల కఠిన కారాగార శిక్షను విధించింది. అంతేకాదు.. 85 వేలు జరిమానా విధిస్తూ బాధితురాలికి 7 లక్షల పరిహారం అందించాలని నల్గొండ జిల్లా కోర్టు ఆదేశించింది.నల్గొండ జిల్లా తిప్పర్తి మండలానికి చెందిన బాలికపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడు ఖయ్యూంకి ఈ కఠిన కారాగార శిక్షను కోర్టు విధించింది. క్రైమ్ నం.242/2021, తిప్పర్తి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. (శీ.ది. నం.94/2022)లో, తిప్పర్తి గ్రామం, మండలానికి చెందిన నిందితుడు ఖయ్యూంను ఎస్సీ ఎస్టీ కోర్ట్ జడ్జి రోజా రమణి దోషిగా తేల్చారు.అత్యాచారానికి 20 సంవత్సరాల కారాగార శిక్ష, ఫోక్సో చట్టం కింద మరో 20 సంవత్సరాల కారాగార శిక్ష, ఎస్సీ / ఎస్టి (సంబంధిత సెక్షన్) చట్టం కింద 10 సంవత్సరాల కారాగార శిక్షను విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. వీటితో పాటు.. ఐపీసీ సెక్షన్ 506 కింద ఒక సంవత్సరం కారాగార శిక్షను కూడా విధించారు. బాధితురాలు.. 16 ఏళ్ల బాలిక ( ఎస్టి కమ్యూనిటీకి చెందిన అమ్మాయి).నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి ఆధ్వర్యంలో బలమైన సాక్ష్యాధారాలను తిప్పర్తి ఎస్ఐ శంకర్ దాఖలు చేశారు.జడ్జి రోజా రమణి ఈ తరహా తీర్పును వెలువరించడం ఈ నెలలో(ఆగస్టు 2025) ఇది రెండోసారి. బాలికను అత్యాచారం చంపేసిన వ్యక్తికి నల్గొండ పోక్సో కోర్టు ఉరి శిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. 2013లో ఈ ఘటన జరిగింది. నల్గొండ హైదర్

ఖాన్ గూడలోని ఓ ఇంట్లో ఒంటరిగా ఉన్న 11 ఏండ్ల బాలికపై మాన్యం చెల్కకు చెందిన మహ్మద్ ముక్రం అత్యాచారం చేశాడు. రేప్ చేసిన విషయం ఎక్కడ బయటపడుతుందో అన్న భయంతో బాలిక మెడకు చున్నీ బిగించి హత్య చేశాడు. తర్వాత డెడ్

బాడీని డ్రైనేజీలో పడేశాడు. ఈ ఘటన 2013, ఏప్రిల్ 28న జరిగింది. బాలిక కనిపించకపోవడంతో పేరెంట్స్ నల్గొండ వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశాక విచారించిన పోలీసులు.. 2015లో చార్జిషీట్ దాఖలు చేశారు.పదేండ్ల పాటు సుదీర్ఘ వాదనలు, వాయిదాలు కొనసాగాయి. పోలీసులు సమర్పించిన ప్రూఫ్స్!!తో సెక్షన్ 376ఏ, 302, 201 , లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం 2012లోని సెక్షన్ 6 కింద నిందితుడు ముక్రంను పోక్సో కోర్టు దోషిగా తేల్చింది. దీంతో నిందితుడు ముక్రంకు ఉరిశిక్ష విధిస్తూ పోక్సో కోర్టు ఇన్‌చార్జి జడ్జి జస్టిస్ రోజా రమణి తీర్పు వెలువరించారు. దీంతో పాటు రూ.1.10 లక్షల జరిమానా విధించారు. బాలిక ఫ్యామిలీకి రూ.10 లక్షలు పరిహారం అందించాలని తీర్పులో పేర్కొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలి

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కలెక్టర్

**భువనగిరి రూరల్ ఆగస్ట్ 26 ప్రభాతవార్త :**

గ్రామాలలో పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగించాలని, సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు. మంగళవారం భువనగిరి మండలం బొల్లేపల్లి గ్రామం లో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకి గ్రామంలో చెత్త ,గుంతల్లో నిలిచిన నీరు ఉంటే వెంటనే శుభ్రం చేయాలని, దోమలు వ్యాప్తి చెందకుండా ఉండడానికి ఆయిల్ బాల్స్ వేస్తున్నారా లేదా అని పంచాయతీ సెక్రటరీ ని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు మెడికల్ క్యాంపు లు నిర్వహించారా, ఎవరికి అయినా డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులు వచ్చినట్లయితే వారిని వెంటనే జిల్లా ఆసుపత్రి లో చికిత్స నిమిత్తం తరలించి తగిన వైద్య సేవలు అందించాలని అన్నారు. అధికారులు నిరక్ష్యంగ్ల వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి



## ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి

**అడ్డగూడూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త**

నిరంతరం ప్రజా సమస్యలను గుర్తిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం అడ్డగూడూరు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో సీఎస్ఆర్ నిధులతో నూతనంగా ఏర్పాటుచేసిన ఆర్వో ప్లాంటును ఎమ్మెల్యే మందుల సామేలుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాదిన్నర కాంగ్రెస్ ప్రజాపాలనలో ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రజలకు, ప్రజా సమస్యలకు దూరంగా ఉండలేదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. పదేళ్ల కిందట కొట్లాడి తెచ్చుకున్న సాధించమన్నారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను గత పాలకులు అప్పుల రాష్ట్రంగా మార్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఏ గ్రామానికి వెళ్లిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదన్నారు. రాష్ట్రానికి రావలసిన యూరియా కేంద్ర ప్రభుత్వం అందించలేదన్నారు. ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన అడ్డగూడూరు మండలానికి మౌలిక వసతులు కల్పించలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో త్వరలో మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు, ఇండస్ట్రియల్ పార్కును నిర్మిస్తామన్నారు. తను ఎమ్మెల్యే ఎన్నికైనప్పటి నుండి 17 వందల కోట్ల నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్‌ఓ డా. మనోహర్, మండల వైద్యాధికారి హేమంత్, పీఏసీఎస్ చైర్మన్ నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జోజి, నాయకులు ఇటికాల చిరంజీవి, పూలపల్లి సోమిరెడ్డి, బాలెంల విద్యాసాగర్,బాలెంల సైదులు, కేసరపు శ్రీనివాస్ రెడ్డి, పర్రెపాటి యుగంధర్, చెడె మహేందర్ ఎమ్మార్వో, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో ప్రతిభ చూపి ఉన్నత స్థాయికి ఎదగాలి

మిర్యాలగూడ ఆగస్టు 26 ప్రభాతవార్త



క్రీడాకారులు క్రీడల్లో ప్రతిభ చూపి ఉన్నత స్థాయికి ఎదగాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్)అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో నిర్వహించిన స్కూల్ గేమ్ ఫెడరేషన్ మండల స్థాయి అండర్ 14, 17 బాలబాలికల క్రీడలు మంగళవారం ముగిశాయి. మిర్యాలగూడ మండల విద్యాధికారి లావూరి బాలు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ హాజరై క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో ప్రావీణ్యం పొందాలని, క్రీడలు మానసిక శారీరక వికాసానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులకు అన్ని క్రీడలకు సంబంధించిన బహుమతులను సొంత ఖర్చులతో మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి బహుమతులను బహుకరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణ కాంత్ నాయక్, పి డి లు శ్రీనివాస్ రెడ్డి, శోభారాణి, మనోహరి, వెంకటరత్నం, ఇందిరా,షాహీన్, నరేష్, బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆడావత్ అశోక్, నాగు నాయక్, అశోక్ చారి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడలకు క్రిష్ణవేణి విద్యార్థుల ఎంపిక

రామన్నపేట, ఆగస్టు 26 పభాతవార్త.



క్రీడా పోటీలకు మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన విద్యార్థులు అధిక సంఖ్యలో ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి మంగళవారం తెలిపారు. పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు మండల స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. కబడ్డీలో అండర్ 17 విభాగంలో బి. చైత్ర, కె. వర్షిత , కె.శివ, పి. అక్షయ్, ఎస్. చరణ్, సి హెచ్ సందీప్ , ఖో ఖో విభాగంలో పి.భానుప్రకాష్, కె .శివ, వాలీబాల్ విభాగంలో ఎన్ అనుశ్రీ, అండర్ 14 కబడ్డీ విభాగంలో ఇ. శ్రీవిద్య, పి. నిశిత, బి.శశాంక్, ఎన్.వరుణ్, పి.మత్స్యగిరి, ఖో ఖో విభాగంలో మత్స్యగిరి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను, అందుకు ప్రోత్సహించినా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం . ప్రవీణ్ కుమార్ ను, ప్రిన్సిపాల్ బి. యాదగిరి, డైరెక్టర్ జె. మణి తో ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

## వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

భువనగిరి, ఆగస్టు 26 ప్రభాతవార్త

సిద్దిపేట జిల్లా జగదేవ్ పూర్ మండలం తీగుల్ నర్సాపూర్ గ్రామంలో కొండపోచమ్మ ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం బీర్ల ఫౌండేషన్ సౌజన్యం తో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ని ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య ప్రారంభించారు.ముందుగా కొండపోచమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో ఆశీర్వచనం అందజేయగా ,ఆలయ అధికారులు ప్రసాదం అందజేసారు..అనంతరం వాటర్ ప్లాంట్ ని ప్రారంభించి వచ్చిన భక్తులకు మంచి నీటిని అందజేశారు.



## జేన్నారెడ్డి శ్యాంసుందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ ఎమ్మెల్యే



నూతనకల్... ఆగస్ట్ 26 ప్రభాతవార్త.

... మండల పరిధిలోని ఎర్రబాడు గ్రామానికి చెందిన దేశ్ముఖ్ జేన్నారెడ్డి శ్యాంసుందర్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబాన్ని మంగళవారం భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్యాంసుందర్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి చేరని లోటు అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు లింగాల రామచంద్రయ్య మాజీ సర్పంచ్ గుర్రం సత్యనారాయణ గుగులోత్ కృష్ణ నాయక్ బంటు బద్రి దేవరకొండ సాయి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో యూరియాకు కొరత లేదు.

జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్

సూర్యాపేట, ఆగస్ట్ 26, ప్రభాతవార్త





:జిల్లాలో ,యూరియాకు కొరత లేదని సరిపడా నిల్వలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ తేజాస్ లాల్ పవర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం నందు డీఏఓ శ్రీధర్ రెడ్డి, డి సి ఓ పద్మతో కలిసి మండల వ్యవసాయ అధికారులు, మండల విస్తరణ అధికారులు మరియు కోపరేటివ్ డివిజనల్ అధికారులతో వెబ్ ఎక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా యూరియా సరఫరా పై సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1600 మెట్రిక్ టన్నుల యూరియా ఈ రోజు వరకు అందుబాటులో ఉన్నదని, అదేవిధంగా రాబోవు 2, 3 రోజులలో 1000 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు సరఫరా కానున్నదని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే ఈ నెల వరకు అవసరం అయిన దానికంటే అనగా ఈ రోజు వరకు 29000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటికే 31000 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయటం జరిగిందని రైతులు ఎవరు కూడ ఆందోళన చెందవలసిన అవసరం లేదని వారి అవసరాలకు తగ్గట్టుగా నిరంతరం ఈ సీజన్ పూర్తయ్యే వరకు యూరియా సరఫరా చేయటం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అందువలన యూరియా దొరకదని ఆందోళనతో రైతులు ఎవరు ముందస్తుగా యూరియా కొనుగోలు చేయరాదని, జిల్లాలో 5600 లీటర్ల నానో యూరియా అందుబాటులో ఉన్నదని, యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా మంచి ఫలితాలను ఇస్తుందని తెలిపారు. దీనిని అన్ని రకాల పురుగు మందులలో కలిపి పిచికారి చేయొచ్చని చెప్పారు. వ్యవసాయ అధికారులు నిరంతరం అన్ని సొసైటీలలో మరియు ఎరువుల దుకాణాలలో యూరియా సరఫరాను జాగ్రత్తగా పరిశీలించాలని, కోపరేటివ్ అధికారులు కూడ నిరంతరం యూరియా సరఫరాను పర్యవేక్షి ంచాలని కలెక్టర్ ఆదేశించారు.

## మానవ మనుగడకు మొక్కలే ఆధారం.



నాగారం ఆగస్టు 26 ప్రభాతవార్త

మానవ మనుగడకి మొక్కలే జీవనాధారం అని తహసిల్దార్ హరి కిషోర్ శర్మ అన్నారు. మంగళవారం వన మహోత్సవంలో భాగంగా నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట కస్తూర్బా బాలికల పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి సంరక్షి ంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మారయ్య ఎస్సై ఐలయ్య ఏపీవో రవి ఎస్ ఓ శరీన్ బేగం హెడ్ కానిస్టేబుల్ వెంకన్న పంచాయతీ కార్యదర్శి అంబేద్కర్ ఉపాధ్యాయినిలు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పనిముట్లపై సబ్సిడీ

మోతె, ఆగస్టు 26 ప్రభాత వార్త..

202526 సీజన్ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు బ్యాటరీ లేదా చేతి పంపులు, తైవాన్ స్ప్రేయర్లు, రోటవేటర్లు, కల్టివేటర్లు, వరిగడ్డి కట్టే యంత్రాలు తదితర వ్యవసాయ పనిముట్లను 40!! నుంచి 50!! సబ్సిడీతో అందిస్తున్నాయని మోతె మండల వ్యవసాయ అధికారి అరుణ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, మహిళా మరియు 5 ఎకరాల వరకు రైతులకు 50!! సబ్సిడీ, పెద్ద రైతులకు 40!! వర్తిస్తుంది. కావలసిన రైతులు 06.09.2025 లోగా అవసరమైన డాక్యుమెంట్లతో మోతె మండల వ్యవసాయ కార్యాలయానికి దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె సూచించారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం





నేరేడుచర్ల ఆగస్టు 26 ప్రభాత వార్త..రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు అనుబంధంజిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ గౌరవాధ్యక్షుడు పారేపల్లి శేఖర్ రావు లు పిలుపునిచ్చారు.మంగళవారం నేరేడుచర్ల లో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు యాదవ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించినభవన నిర్మాణ కార్మిక సంఘం మండల 3వ మహాసభ లో మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికుల సంక్షేమ పథకాలు మరిచి కార్మికులను మోసం చేస్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికుల జీవితాలతో ఆటలాడుతుందన్నారు. కార్మికుల సొమ్ము కార్మికులకే ఖర్చు చేయకుండా,వెల్ఫేర్ బోర్డు నిధులను పక్కదోవ పట్టిస్తుందన్నారని.కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పరిష్కరించకపోతే పరిష్కరించుకోవడానికి కార్మికులంతా ఒకే తాటిపై ఉండాలన్నాని అన్నారు,ఈ మహాసభలో ప్రధాన కార్యదర్శి షేక్ సత్తార్, కోశాధికారి గుంజా రవీందర్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్,సిఐటియు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి,గౌరవ సలహాదారులు షేక్ చిన్న ఖాజావలి,భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## మంట పాలకు తరలి వెళుతున్న గణనాథులు

..... మంటపాల ముస్తాబులో నిర్వాహకులు .

...... సందడిగా విగ్రహాల, పూజా సామాగ్రి విక్రయ దుకాణాలు

నేరేడుచర్ల ఆగస్టు 26 ప్రభాతవార్త నేరేడుచర్ల పట్టణము.మండలంలో వివిధ గ్రామాలలో వార్డులలో వీధివీధిన ఏర్పాటు చేసిన గణేష్ మంటపాలకు మంగళవారం నిర్వాహకులు తరలిస్తున్నారు, ఆయా వీధుల్లో అపార్ట్ మెంట్ ల లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడానికి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మంటపాలను పూలమాలలతో విద్యుత్ దీపాలతో అలంకరించడంలో నిమగ్నమైనారు, నేరేడుచర్లలో గణేష్ విగ్రహాల దుకాణాల నుండి మండలము పట్టణము లోని గణపతి నవరాత్రుల నిర్వాహకులు ట్రాక్టర్ పై నుండి, వ్యాన్ల పై నుండి వినాయక విగ్రహాలను తరలిస్తున్నారు, ప్రస్తుత వినాయక చవితి నవరాత్రుల్లో గతంలో కన్నా అధికంగా మట్టి విగ్రహాలపై ప్రజలు ఆసక్తి కనబరిచారు, ప్రభుత్వం , స్వచ్ఛంద సంస్థలుమట్టి గణపతి విగ్రహాలను పత్రీ చేశారు, గణపతి విగ్రహాల విక్రయ దుకాణాలు పూజా సామాగ్రి విక్రయ దుకాణాలు, పూలు పండ్ల దుకాణాలు భక్తులతో నిండి కిటకిటలాడాయి,



## సబ్సిడీపై సాగు పరికరాలు

ఎస్సీ, ఎస్టీ రైతులకు 50 శాతం రాయితీ జనరల్ రైతులకు 40 శాతం రాయితీ చింతలపాలెం (ప్రభాత వార్త) ఆగస్టు 26: ప్రభుత్వం అందించే రాయితీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి శశాంక్ మంగళవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు20252026 సంవత్సరానికి గాను రైతులకు 40 నుంచి 50 శాతం సబ్సిడీపై అందిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ , మహిళా, చిన్న మరియు సన్నకారు (5ఎకరాల లోపు ఉన్న) రైతులకు 50 శాతం సబ్సిడీ ఉంటుందని, పెద్ద రైతులకు 40 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. వ్యవసాయ పనిముట్లు కావలసిన రైతులు 06.09.2025 లోగా దరఖాస్తు ఫారం, పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ జీరక్స్, పాస్ ఫోటోలు, ట్రాక్టరు వస్తువులు ఐతే ఆర్ సీ జీరక్స్ లతో మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండలానికి అందుబాటులో ఉన్న పనిముట్లు: 1. చేతితో లేదా బ్యాటరీ తో మందు కొట్టే పంపులు = 156 (జనరల్117, ఎస్సీ 25, శీగ14)2. పవర్ / తైవాన్ స్ప్రేయర్లు = 25 (జనరల్=18, ఎస్సీ=04, ఎస్టీ=03)3. రోటొవెటర్లు = 07 (జనరల్=05, ఎస్సీ=02)4. సీడ్, ఫెర్టిలైజర్ డ్రిల్ = 01 (జనరల్= 01)5. పవర్ వీడర్=16. బ్రష్ కట్టర్= 02 (జనరల్=01, ఎస్సీ=01)7. పవర్ టిల్లర్ = 02 (జనరల్=01, ఎస్సీ=01)8. మొక్కజొన్న పొట్టు తీసే యంత్రం = 01 (ఎస్సీ =01)9. గడ్డి కట్టే యంత్రం= 03 (జనరల్=03, ఎస్సీ=01)10. ట్రాక్టర్ తో దున్నే పనిముట్లు ( కల్టివేటర్, డిస్క్ హ్యారో, నాగలి, దమ్ము చక్రాలు మొదలైనవి) =11 (జనరల్=08, ఎస్సీ=02, ఎస్టీ=01)11. పొలం గట్లు చెక్కే యంత్రం = 02 (జనరల్=01, ఎస్టీ =01)

## రజక ఫెడరేషన్ ను ఏర్పాటు చేయాలి

*నేరేడుచర్ల ఆగస్టు 26 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ఫెడరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ నియమించాలని రజక సంక్షేమ సంఘం రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు చిలకరాజు శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వాన్ని ఎన్ని సార్లు వినతి ప్రతం అందజేసిన ఇంత వరకు రజక ఫెడరేషన్ చైర్మన్ నునియమించి బడ్జెట్ కేటాయించలేదన్నారు. రజకులు అరకుర దోబిగాటులతో సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్నారని రజక ఫెడరేషన్ కు 1000 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి రజకుల సమస్యలను పరిష్కరించాలని, లేదంటే రజకలంతా కలిసి పోరాంటం చేస్తామని హెచ్చరించారు.

## ఊరచెరువులోని చేపలను దొంగల నుంచి కాపాడాలని కోరుతున్న పెంచికల్ దిన్న మత్స్య సోసైటీ సభ్యులు

### దొంగల బారి నుండి ఊర చెరువును కాపాడాలి

*నేరేడుచర్లఆగస్టు 26 ప్రభాతవార్త*

నేరేడుచర్లమండలం పెంచికల్ దిన్న మత్స్య సోసైటీ పరిధిలోని ఊర చెరువులోని చేపలను దొంగల బారి నుంచి కాపాడాలని మంగళవారం సోసైటీ సభ్యులు అధికారులను కోరారు. గత నలబై సంవత్సరాల నుండి కాంట్రాక్ట్ చెరలో సోసైటీ సభ్యులు బలైనామని, ఈసంవత్సరం సభ్యులమే చేప పల్లలను పోసి పెంచుతున్నామని తెలిపారు. కొంత మంది చేపలను దొంగతనంగా పట్టుకొని పోతున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోసైటీ సభ్యులు ఇంజమూరి వెంకటయ్య,



సిరికొండ మట్టయ్య, నాగయ్య, లచ్చయ్య సోమయ్య, సురేశ్, రాంబాబు, వేణు, చంద్రయ్య, రమణ, సతీష్, శ్రవణ్, సైదులు తదితరులు పాల్గొన్నారు

## మట్టి విగ్రహాలను ప్రోత్సహిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

*గరిడేపల్లి,ఆగస్టు 26, ప్రభాతవార్త*



:మట్టి విగ్రహాలను ప్రోత్సహించి పర్యావరణాన్ని కాపాడుదామని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా,ప్రసన్న కుమారి అన్నారు. మంగళవారం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి మోడల్ స్కూల్ లో పుడమి నాయకులు,పాఠశాల విద్యార్థులు మట్టి గణపతులను తయారు చేసి విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పిఓపి) విగ్రహాలను నదులు చెరువులు కాలువల్లో నిమజ్జనం చేయడం వలన నీటి కాలుష్యం పెరుగుతుందని,చేపలు,జలచర ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తాయన్నారు.పరిశుభ్రమైన వాతావరణాన్ని భవిష్యత్తు తరాలకు అందించడంలో విద్యార్థులు భాగస్వాములు కావాలన్నారు.గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నేత సురవరం సుధాకర్ రెడ్డికి నివాళులు

*హుజూర్నగర్ టౌన్, ఆగస్టు 26, ప్రభాతవార్త :*

మాజీ ఎంపీ ఉత్తమ పార్లమెం టేరియ న్, సిపిఐ జాతీయ మాజీ కార్యదర్శి సురవరం సుధాకర్ రె డ్డి మృతికి కి మంగళవారం హుజూ ర్ నగర్ పట్టణంలో ని జంగిడి సెంటర్ లో జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి ఆధ్వర్యం లో ఆ సంఘం నాయకురాల్లు నివాళులర్పించారు. ఈ సందర్భంగా దివంగత సిపిఐ నేత సురవరం సుధాకర్ రెడ్డి ఫ్లెక్సీకి పూలమా లలు వేసి పార్టీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా దేవరం మల్లీశ్వరి మాట్లాడుతూ కామ్రేడ్ సుధాకర్ రెడ్డి జీవితం నేటి తరాలకి ఎంతో మార్గ దర్శకం అన్నారు. సుధాక ర్ రెడ్డి నిత్యం కార్మిక, కర్షక, ప్రజా సమస్యలపై పోరాడి,వామపక్ష ఉద్యమాలకు బలమైన పునాది వేశారన్నారు. ఈ కార్యక్రమం లో మహిళా



సమాఖ్య నాయకు రా ళ్లు దేవరం సుజాత, సోమగా ని లక్ష్మమ్మ సింగం పుల్లమ్మ, సోమగాని వెంకటమ్మ, సీతమ్మ, వడ్లానపు పుల్లమ్మ, అరుణ, మంగమ్మ లక్ష్మమ్మ, ఎస్ కే ఆశ, నాగమణి, ఫాతిమా, రేణుక, లక్ష్మి మోనిక తదితరులు పాల్గొ న్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామివారికి పంచామృతాభిషేకం

*హుజూర్ నగర్ రూరల్ ,ఆగస్టు 26, ప్రభాతవార్త*

మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రంలో క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి వారికి అర్చకులు పంచామృత అభిషేకము మంగళవారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా స్వామివారికి 108 తమలపాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ముఖ్,ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్. వేముల నరసింహారావు. కోలా కృష్ణ ప్రసాద్. పెనుబెల్లి హనుమంతరావు.



మేరిగా కవిత, ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, పి శ్రీనివాసచార్యులు , దేశ్ముఖ్ ఫణి చరణ్,శ్రీధర్ ,సురభి సైదులు, వెంకటప్పయ్య, వీరేష్, నవీన్, వెంకన్న, ప్రసాద్, పుష్ప,అరుణమ్మ,పిచ్చమ్మ, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## గరిడేపల్లి బస్టాండ్ ను ప్రారంభించాలంటూ సిపిఐ ధర్నా

*గరిడేపల్లి,ఆగస్టు 26, ప్రభాతవార్త*

:నిరుపయోగంగా ఉన్న బస్టాండ్ ని ఉపయోగంలోకి తెచ్చి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోకల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.మంగళ వారం గరిడేపల్లి మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షలాది రూపాయలు ఖర్చు చేసి ఆర్టీసీ బస్టాండ్ నిర్మించిన ఆర్టీసీ సంస్థ వారు పట్టించుకోకపోవడంతో నేడు శిథిలావస్థకు చేరిందని వెంటనే మరమ్మత్తు చేసి ప్రయాణికులకు అందుబాటులో తీసుకురావాలని కోరారు. పోలీస్ స్టేషన్ ఎదురుగా బస్సులు ఆపడం వలన ట్రాఫిక్ జామ్ అయి ప్రమాదాలు జరుగుతున్నాయని దీనివలన ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు.లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్ ను ఉపయోగంలోకి తీసుకు రావలసిన బాధ్యత ఆర్టీసీ అధికారులపై లేదా అని ప్రశ్నించారు.ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు మేల్కొని ఆర్టీసీ బస్టాండ్ ను ఉపయోగంలోకి తీసుకొచ్చి ప్రయాణికులకు అందుబాటులో ఉంచాలని కోరారు. ప్రయాణికులు బయట బస్సులు ఎక్కి దిగటం వలన ఎండ వచ్చిన,వాన వచ్చినా ఇబ్బంది పడుతున్నారని,అదే బస్టాండ్ అయితే ఈ రకమైన ఇబ్బంది ఉండదని ఆయన అన్నారు. ప్రస్తుతం పోలీస్ స్టేషన్ ఎదుట బస్సులు ఆపడంతో ఒక బస్సు ఆగినప్పుడు మరో బస్సు వెళ్లి పరిస్థితి లేకుండా ఉందని దీంతో ట్రాఫిక్ కి అంతరాయం కలుగుతుందన్నారు. అంతేకాకుండా ప్రయాణికులకు పోలీస్ స్టేషన్ ఎదుట నిలువ నీడ లేదని ఎండచిన వానొచ్చినా నిలిచేందుకు అవకాశం లేకుండా ఉందని దీనిని దృష్టిలో పెట్టుకొని అందరికీ అందుబాటులో ఉన్న గరిడేపల్లి బస్టాండ్ ను త్వరితగతిన ప్రారంభించి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. బస్టాండ్ ను ప్రయాణికులకు అనుకూలంగా తీర్చిదిద్ది,బస్టాండ్లోకి బస్సుల రాకపోకలను కొనసాగించకుంటే మునుముందు సిపిఐ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం గరిడేపల్లి ఎస్ఐ చలి కంటి నరేష్ కు వారు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య,ఏఐటీయూసీ జిల్లా నాయకులు సుధాకర్ రెడ్డి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు బిల్లా కనకయ్య,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు,కుందూరు వెంకటరెడ్డి,పోకల ఆంజనేయులు, ప్రతాని సైదులు,పంగ గోవిందు, గోధుమల ఈశ్వర చారి,ముండ్ల కోటయ్య,షేక్ పీర్ సాహెబ్,వేషాల ఆంజనేయులు,ఈదయ్య,నాగచారి,నందిపాటి కాశయ్య,ఏఐవైఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు పంగా సైదులు,మెండే లింగరాజు తదితరులు పాల్గొన్నారు



# యూరియా కష్టాలు.. రైతుల గోడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టదా?

**సిపిఐఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి.**

**నల్గొండ టౌన్ ఆగస్ట్ 26, ప్రభాతవార్త:** రైతాంగం పంట పొలాలను కాపాడుకోవడం కోసం యూరియా సకాలంలో అందించండి అని రోడ్డెక్కి ఆందోళన చేస్తుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు యూరియా కష్టాలు రైతుల గోడు పట్టవా అని సిపిఐఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ధ్వజమెత్తారు. రైతులకు సకాలంలో యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిపిఐఎం కార్యాలయం నుంచి జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం వరకు సిపిఐఎం పార్టీ శ్రేణులు ప్రదర్శన నిర్వహించారు. సకాలంలో రైతులకు యూరియా అందించాలని బ్లాక్ మార్కెట్ కు తరలించకుండా అధికారులు పర్యవేక్షించాలని నినాదాలు చేశారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం ఎదుట రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పదేపదే ప్రభుత్వానికి అధికారులకు సకాలంలో యూరియాను అందించండి పంటల్ని రక్షించాలని రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్న అధికారుల, ప్రభుత్వా స్పందన లేకపోవడంతోనే సిపిఐఎం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు అందించాల్సిన యూరియా కొరతను సృష్టించడానికి ఎవరు కారకులో అందరికీ తెలిసిన విషయమే అయినప్పటికీ పర్యవేక్షించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడమే ఈ పరిస్థితికి దాపరిచిందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి తొమ్మిది వేల లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయాల్సి ఉండగా నామమాత్రంగానే రాష్ట్రానికి కేటాయింపు చేశారు. నల్లగొండ జిల్లాకు 70 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరముందని జిల్లా వ్యవసాయ అధికారులు గుర్తిస్తే ఇప్పటివరకు కేవలం 49 వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే సరఫరా జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి పగలు అని తేడా లేకుండా సహకార సంఘాల ఎదుట వ్యవసాయ కార్యాలయం షాపుల దగ్గర రైతులు పడిగాపులు కాస్తున్న పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. జిల్లాలో యూరియా కొడతలేదని జిల్లా కలెక్టర్ పదేపదే పరకటనలు చేస్తున్నప్పటికీ రైతాంగం రోడ్డెక్కి ఆందోళన చేస్తుంటే సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారుల పైన ఉందని చెప్పారు. రాష్ట్రంలోని మంత్రులు ముఖ్యమంత్రి రాష్ట్రానికి రావలసిన యూరియా కోటాను అందించడంలో కేంద్ర ప్రభుత్వం




నిరక్ష్యాన్ని ఎండగట్టడంలో విఫలమయ్యారన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్రానికి కావలసిన యూరియా వస్తుంది వస్తుంది అని ప్రకటనలు చేస్తూనే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇవ్వాల్సిన కోటాను ఇవ్వడం లేదని పేర్కొంటున్నారు. ఒకసారి వస్తుందని మరొకసారి కేంద్రం ఇవ్వడం లేదని సద్దిగ్నంలో రైతులను ఉంచకుండా రాష్ట్ర మంత్రివర్గ ముఖ్యమంత్రి కలసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రానికి రావలసిన యూరియా కోటాను తెప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రానికి రావలసిన కోటాను తెప్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చేస్తుందని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేసి కృత్రిమ కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని రైతులకు యూరియా సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంకా రాష్ట్రానికి మూడు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కోసం నివేదించాం అని ప్రకటిస్తున్నారు. రాష్ట్రానికి యూరియా తెచ్చేటప్పుడు రైతులకు అందించేది ఎప్పుడు అని అని ప్రశ్నించారు. రైతాంగం రోడ్డెక్కి పాసుబుక్కులు ఆధార్ కార్డులు చెప్పులు పెట్టి క్యూ లైన్లు కడుతున్నారు రైతుల కు సరఫరా యూరియా అందించకుండా ఒకరికి ఒక బస్తా మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని ఐదు నుంచి పదిఏ కరాల పంటలకు ఒక యూరియా బస్తా ఎలా సరిపోతుందని రైతులు జిల్లా వ్యాప్తంగా మండలాల్లో ఆందోళన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగానికి సమాధానం చెప్పాల్సిన అధికారులు బాధ్యతాయుతంగా ఉండడం లేదని యూరియా పక్కదోవ పట్టకుండా పర్యవేక్షించడంలో వైఫల్యం ఉందా? నిజంగా యూరియా సరఫరా అయితే బ్లాక్ మార్కెట్ కు తరలించి వ్యాపారస్తులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారా పర్యవేక్షి ంచాల్సిన బాధ్యత అధికారుల పైన ఉందన్నారు. రైతులకు సకాలంలో వీడియోను అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు యూరియా కొరతతో నల్లగొండ జిల్లా రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని చెప్పారు. వర్షాలు ఒకవైపు పడుతుంటే యూరియా లేకపోవడంతో సేద్యం చేసిన పంటలు తగిన దిగుబడి రాదన్నారు. ఒకవైపు రామగుండం యూరియా కంపెనీ ఉత్పత్తిని ఆపేసిందని ప్రచారం జరుగుతుంది ఎందుకు ఆపేసిందో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధాలు కారణమని ఒకరి మీద ఒకరు సాకులు చెబుతున్నారు. రామగుండం ఫ్యాక్టరీ ద్వారా ఉత్పత్తిని చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం ది కదా? ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. రైతులకు సకాలంలో అందించడంలో ఎందుకు రాష్ట్రంలో ఉన్న కేంద్ర మంత్రులు స్పందించడం లేదని, రామగుండం యూరియా ఫ్యాక్టరీ ఉత్పత్తిని కేంద్ర ప్రభుత్వంమే నిలిపివేస్తే బిజెపి పార్టీ శ్రేణులు ఆందోళనలు చేయడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఎనిమిది మంది ఎంపీలు అందులో ఇద్దరు కేంద్ర మంత్రులు రాష్ట్రానికి రావలసిన యూరియా కోటాను ఇప్పించడంలో ఎందుకు నోరు మెదపడం లేదని, మీకు రైతుల పట్ల బాధ్యత లేదా అని ప్రశ్నించారు. బిజెపి శ్రేణులు గల్లీలో కాదు ధర్నాలు చేయాల్సింది ఢిల్లీలో అని కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు స్పందించి రాష్ట్రానికి రావలసిన యూరియా కోటను రైతులకు అందించాలని కోరుతున్నా మన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సకాలంలో యూరియాను సరఫరా చేయకపోతే సిపిఐఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయ కులు నారీ ఐలయ్య, డి మల్లేష్, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, కందాల ప్రమీల, సయ్యద్ హాశం, చినపాక లక్ష్మీ న్మారాయణ, వీరపల్లి వెంకటేశ్వర్లు, ఎండి సలీం, పి నర్సిరెడ్డి, దండంపెల్లి సత్తయ్య, వెంకులు, వెంకట రమణారెడ్డి, అవిశెట్టి శంకరయ్య, గంజి మురళీధర్, అనురాధ, వినోద్ నాయక్, సైదులు, శ్రీనివాస్, మల్లం మహేష్, తుమ్మల పద్మ, రవి, నరసింహా, కుంభం కృష్ణారెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ ప్రాజెక్టు స్వల్పంగా తగ్గుతున్న వరద ప్రవాహం

**14 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల**

**ప్రాజెక్టు నీటిమట్టం 586 అడుగులకు చేరుకుంది**

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త** ఆగస్టు 26 శ్రీశైలం ప్రాజెక్టుకు వరద



ప్రవాహం స్వల్పంగా తగ్గడంతో ప్రాజెక్టు 5 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల చేస్తున్నారు,మంగళవారం సాయంత్రానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం స్వల్పంగా తగ్గడంతో ప్రాజెక్టు 12 గేట్లు మూసి 14 గేట్లు ఐదు అడుగుల మేర తెలిసి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు, ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో,160,935,క్యూసెక్కుల నీరు వచ్చి చేరు తుంది, అదే విధంగా ప్రాజెక్టు నుంచి దిగువకు ఔట్ ఫ్లో,160,935, క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల అవుతుంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం, 590, అడుగులు,ప్రస్తుతం 586.00 అడుగులుగా ఉంది, ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థం 312.0450,టీఎంసీలు,ప్రస్తుతం నీటి సామర్థం,300.3200,కలిగి ఉంది,ప్రాజెక్టు 14 రేడియల్ క్రస్ట్ గేట్లు ఐదు అడుగుల మేర ఎత్తి107,520,క్యూసెక్కుల నీరు విడుదలవుతుంది. విడుదల అవుతుండగా, ప్రాజెక్ట్ కుడి కాలువ నుంచి 9387, క్యూసెక్కులు,ఎడమ కాలువ కాల్వ ద్వారా, 8807,క్యూసెక్కులు,ప్రాజెక్టు ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 32,521వేల క్యూసెక్కులు,ఎస్ ఎల్ బీసీ ద్వారా 2400, క్యూసెక్కులు,వరద కాలువ ద్వారా 300 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతుంది.

## ప్రభుత్వ హాస్పిటల్‌లో టెండర్లను పిలిచి కనీస వేతనం 26000 ఇవ్వాలి

**ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి**

**నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 26 :** ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ గార్డ్స్ మరియు పేషంట్ కేర్ కార్మికులకు కనీస వేతనం రూ. 26000/ ఇవ్వాలని ఏఐటీయూసీ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నల్లగొండలో జరిగిన మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) జనరల్ బాడీ సమావేశానికి పల్లా దేవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నల్లగొండ జిల్లా హాస్పిటల్ లో ప్రస్తుతం ఉన్న శానిటేషన్ టెండర్ కాలపరిమితి త్వరలో ముగిస్తుండడంతో వెంటనే కొత్త టెండర్లను పిలిచి కనీస వేతనం ప్రతి కార్మికునికి 26,000 వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా కేంద్ర హాస్పిటల్ లో గత కొన్ని నెలలుగా కార్మికుల ఖాతాలో పీఎఫ్ డబ్బులు జమకావటం లేదని తక్షణమే జమ చేయాలని ఆయన కోరారు. కార్మికుల ఖాతాలో పిఎఫ్ డబ్బులు జమ చేయకపోతే ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన




చేపడుతామని పేర్కొన్నారు. సమాజంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెరగకపోవడంతో చాలి చాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కనీస వేతన చట్టాలు సవరించి హాస్పిటల్ కార్మికులకు 26 వేల రూపాయల వేతనం వచ్చే విధంగా కొత్త టెండర్లలో పొందుపరచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని దేవేందర్ రెడ్డి కోరారు. జిల్లా మెడికల్ కళాశాలలో పెరుగుతున్న పేషెంట్లకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలని అన్నారు. బెడ్ల సంఖ్య పెరగడం వలన కార్మికులపై అధిక భారం పడుతుందని ఆరోపించారు. ఈ సమావేశంలో యాదగిరి, టి. పద్మ, పి. ఎల్లమ్మ, ఏ .పద్మ, ఆర్. భాగ్యమ్మ, యాదమ్మ, డి జయమ్మ, సీత, ఇంద్రమ్మ, పి. జీవిత, టీ. సునీత, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపేట గ్రామాన్ని మున్సిపాలిటీ పరిరక్షణలోనే ఉంచాలి

**హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 26:** సిడిఎంఏ, పి ఆర్ కమిషనర్ ల నుండి అధికారిక పత్రాలు వచ్చేదాక హాలియా మున్సిపాలిటీ నుండి వీడిన ఇబ్రహీంపేట గ్రామాన్ని మున్సిపాలిటీ పర్యవేక్షణలో చూడాలని జిల్లా పంచాయతీ అధికారి డిపిఓ వెంకయ్య అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఇబ్రహీంపేట గ్రామపంచాయతీకి మున్సిపాలిటీ నుండి రావాల్సిన ఆస్తులు, సిబ్బంది, రికార్డ్స్ తదితరల గురించి అనుముల మండలం ఎంపీడీవో కార్యాలయానికి



వచ్చారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపేట గ్రామానికి వెళ్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, ఎంపీడీవో సుజాత, ఎంపీ ఓ గణపురం నిరంజన్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జైశ్రీరామ్ ఫౌండేషన్ సాయం

**రాజపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త:**



రాజాపేట గ్రామం లో తిప్పనబోయిన మలమ్మ చెందగా కుటుంబనికి మంగళవారం జై శ్రీరాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో (164వ ) 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమం లో చెలమనపల్లి లక్ష్మన్,సాధనబోయినశంకర్,దోమల అభయ్,కుమ్మరి ప్రవీణ్,చెలమనపల్లి అరుణ్ కుమార్, దొంతి శ్రీకాంత్, తిప్పనబోయిన కర్ణాకర్ ,రాజు బెత్తం అనిల్,కాలనీ వాసులు,ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పాఠశాలకు మైక్ సెట్ బహుకరణ

### విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం



**రాజాపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త:**
రాజాపేట మండలం పారుపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు మంగళవారం ఎంపల్ల బుచ్చిరెడ్డి కేపాల్ ఆర్థిక సహాయంతో అహుజ మైక్ సెట్ అందజేశారు. కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శశికుమార్ అధ్యక్షతన జరిగిన సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం. శశికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక అవసరాల కోసం దాతలు ముందుకు రావడం ఆనందదాయకమని అన్నారు రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి (సెంట్రల్) ఆధ్వర్యంలో డాక్టర్ సుమంత్ రెడ్డి కంటి వైద్యశాల ద్వారా విద్యార్థిని విద్యార్థులు అందరికీ కంటి పరీక్షలు నిర్వహించారు.. దృష్టిలోపాలు గుర్తించిన వారికి ఉచితంగా కంటి అద్దాలు అందించుటకు వివరాలు సేకరించినారు. దాత ఎంపల్ల బుచ్చి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల కనీస అవసరాల కోసం తమ వంతు బాధ్యతను నెరవేరుస్తామని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు బుస్సా రమేష్, పాఠశాలకు కావలసిన ఇతర మౌలిక సదుపాయాలను కూడా వారికి తెలియజేసారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాంప్రసాద్, గోపాలకిషన్ రావు, రజనీ మేడం, రవళిమేడం లు పాల్గొన్నారు. రోటరీ క్లబ్ భువనగిరి తరపున యాదగిరి , ఉపేందర్ రావు, పద్మా రెడ్డి , అశోక్ రెడ్డి , కృష్ణ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు... ఈ కార్యక్రమము పాఠశాల ఉపాధ్యాయులు రవళి వందన సమర్పణతో ముగిసింది.

## ఇంజ నరసయ్య ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం

**రాజాపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త:**
రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెంది నిరుపేద ఇంజ ఎల్లమ్మ దహన సంస్కారాల కు 5,000 రూపాయలు మంగళవారం ఆర్థిక సాయాన్ని చైర్మన్ ఇంజ నరేష్ అందజేసారు. ఈ సందర్భంగా ఇంజ అయిలయ్య, ఇంజ మహేష్, ఇంజ నవిన్ లకు అందజేశారు. దీంతోపాటు బీర్ల ఫౌండేషన్ నుంచి వచ్చే బియ్యాన్ని కూడా వారి కుటుంబానికి త్వరలో అందిస్తామని హామీ ఇచ్చారు. కుటుంబానికి మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కల్లెం పాండు, ఇంజ శ్రీరాములు, ఇంజ స్టీవెన్, చేర్యాల నాగయ్య, ఇంజ బాబు, ఇంజదాస్, చేర్యాల లక్ష్మయ్య, వినోద్, ఇంజ దాస్, చేర్యాల లక్ష్మయ్య, ఇంజ స్వామి, ఇంజ బాబూరావు, ఇంజ నరేష్, వేల్పుల జేయంత్, ఇంజ బబ్లు, కాకల్ల శ్రీకాంత్, సుధాకర్, రఘు, పాల్గొన్నారు.

# గణనాథుడికి కరువైన గూడు

**గట్టుప్పల్, 26ఆగస్టు, ప్రభాతవార్త:**



గట్టుప్పల్ మండలంలోని అంతంపేట గ్రామంలో గత 32ఏళ్లుగా కోటముందు వినాయక చవితి ఉత్సవాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం గ్రామంలోని యువకులు గణేష్ విగ్రహాన్ని ప్రతిష్టించి అంగరంగవైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. కాగా ఈసారి వినాయక మండపానికి షెడ్ నిర్మాణం చెయ్యనీయకుండా ఆపుతున్నారని, గత రెండు మూడురోజులుగా కోతులు ,కుక్కలవల్ల పూజా సామాగ్రీ దెబ్బతినడం జరుగుతుందని రక్షణకోసం షెడ్ నిర్మించాలని యువకులు నిర్ణయించగా, కొందరు అడ్డుకుంటున్నారని వినాయక కమిటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. గత 32ఏళ్ల క్రితం స్టేజి నిర్మించామని, నేడు అదే స్టేజిపై షెడ్ వేస్తున్నామని, దీనివల్ల ఎవరికీ నష్టంలేకున్నా ఆపుతున్నారని ఒక్కరోజే సమయం ఉన్నందున ఈ సమస్యను పరిష్కరించాలని గ్రామ వినాయక కమిటీ సభ్యులు కోరుతున్నారు. మండప నిర్వాహకులే పూజా సామాగ్రి, లడ్డూ ప్రసాదం, అఖండదీపం వాటికి కావలాగా ఉంటూ బాధ్యత వహించాలంటూ ఉత్సవ కమిటీ సభ్యులు మాదగోని నరేష్, వెంకటేష్, ఆంజనేయులు, లెంకలపల్లి నర్సింహచారి, గుర్రప్ప శంకర్, మొగుదాల అనిల్, ప్రవీణ్, జనగాం మహేష్, రోకండ్ల జంగయ్య, మాదగోని మహేందర్, హనుమంతు, గునగంటి శ్రీను, గొడ్డేటి నాగేష్, మాదగోని దామోదర్, చింతకింది ప్రసాద్, ప్రణయ్చారి, నడిక్ల యాదగిరి డిమాండ్ చేశారు.

# అధికారులు ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**చింతపల్లి, 26ఆగస్టు, ప్రభాతవార్త:**
ప్రభుత్వ అధికారులు స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని బిజెపి మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్ అన్నారు. మంగళవారం భారతీయ జనతాపార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో



స్థానిక ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధగ్రామాల్లో మంచినీరు, విద్యుత్, రోడ్డు సమస్యలతోపాటు గ్రామాలలో కోతులు, కుక్కల బెడద ఎక్కువగా ఉందని వాటివల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు స్థానికంగా ఉండి ప్రజలు అందుబాలులో ఉండి సమస్యలు పరిష్క రించాలని బిజెపి చింతపల్లి మండలశాఖ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నా మన్నారు. సమస్యలు పరిష్కారం చేయనియెడల పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేపడతామని సముద్రాల నగేష్ ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కార్యదర్శి చెనమోని రాములు, జిల్లా కార్యదర్శి ఎరిగిశెట్టి అనిత, సీనియర్ నాయకులు కుకుడపు రామకృష్ణ, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఎర్ర వెంకటయ్య, మండల ప్రధాన కార్యదర్శి వెన్నం శేఖర్, మోర వెంకటరమణ, నాళ్ల శివకుమార్, కుంభం శ్రీనివాస్రెడ్డి, నల్ల సైదులు, బొడ్డు మహేష్, కొడిదల శ్రీనివాస్, గజ్జ అభినవ్, పున్న భీమేష్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

**గట్టుప్పల్, 26ఆగస్టు, ప్రభాతవార్త:**



వినాయక చవితి సందర్భంగా గట్టుప్పల్ మండల కేంద్రంలో మట్టి వినాయక విగ్రహాలను మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎండిఓ జూలకంటి మాధవరెడ్డి హాజరై మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని, పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టే మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలని మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు షఫీ, శ్రీనివాస్, వివిధ పార్టీల నాయకులు నామని జగన్నాథం, నామని బుచ్చయ్య, కర్నాటి సుధాకర్, మాదగాని సత్తయ్య, కర్నాటి వెంకటేష్, చెరిపల్లి అంజనేయులు, లక్ష్మయ్య, సత్తయ్య, కోటయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది సురేష్, అంజమ్మ, సైదులు, కృష్ణయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# చిడపారుడు (పిపిఆర్) నివారణ టీకాలను సద్వినియోగపరుచుకోవాలి

**నార్కట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 26**



మేకలు, గొర్రెల్లో వచ్చే చిడపారుడు (పిపిఆర్) నివారణకు ప్రభుత్వం అందిస్తున్న టీకాలను మేకలు గొర్రెలు ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారుడు సద్వినియోగపరుచుకోవాలని మండల పశువైద్యాధికారి డా॥ఎ. రవి, అమ్మనబోలు పశువైద్యాధికారి డా॥భార్గవ్లు అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఈ నెల 26 నుండి సెప్టెంబర్ 9 వరకు పంపిణీ చేయనున్న ఈ టీకాలను గొర్రెలు, మేకలు ఉన్న ప్రతి ఒక్కరూ లబ్దిపొందాలని కోరారు. మొత్తం 3 బృందాలుగా అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మంగళవారం అమ్మనబోలు, తొండల్వాయి, బ్రాహ్మణ వెల్లెంల గ్రామాలలో మొత్తం 21 మంది లబ్దిదారులకు 1422 గొర్రెలు, 292 మేకలకు టీకాలను వేశారు. కార్యక్రమంలో యాదయ్య, ఎండి. రియాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

# మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి.....!!

**ప్రభాతవార్త కేతేపల్లి ఆగస్టు 26**



కేతేపల్లి మండలంలోని ఇనుపాముల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోలి నవీన్ కుమార్ తండ్రిగారైన, గోలి లక్ష్మయ్య, అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు, అనంతరం మండలంలోని ఉప్పలపహాడ్ గ్రామానికి చెందిన కుంచం యాదగిరి ఆకస్మికంగా మరణించగా వారి మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు, తదనంతరం తుంగతుర్తి గ్రామ మాజీ సర్పంచ్ అలుగుబెల్లి సంజీవ రెడ్డి, అనారోగ్యానికి గురై ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా నేడు వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రాచకొండ శ్రీనివాస్, బొబ్బిలి సురేష్, కేతేపల్లి మండల పార్టీ అధ్యక్షులు మారం వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సత్యనారాయణ గౌడ్, మీసాల రాగ్ని, మాజీ సర్పంచ్ జాల వెంకటరెడ్డి, వార్డ్ మెంబర్లు, నాయకులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కోలాట బృందం సభ్యులు గ్రామానికి మంచి పేరు తేవాలి

**నార్కట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 26**
కోలాటం బృందం సభ్యుల తాము నేర్చుకున్న కళలో మంచి నైపుణ్యం సాధించి గ్రామానికి పేరుతేవాలని కోరారు చెర్వుగట్టు మాజీ ఎంపిటిసి మేకల రాజిరెడ్డి. మంగళవారం చెరువుగట్టు గ్రామంలో శివపార్వతి కోలాటబృందం



నూతనంగా నేర్చుకున్న కోలాటం సభ్యులకు చీరలు మరియు గజ్జలను తమ సొంత నిధులతో కమ్మంపాటి వెంకటయ్య గౌడ్తో కలిసి అందజేసి మాట్లాడారు. కోలాట సభ్యులు కోలాటంలో మంచి నైపుణ్యం పొంది చెరువుగట్టు గ్రామానికి మంచిపేరు తేవాలని అన్నారు. కార్యక్రమంలో మేకల కరుణాకర్ రెడ్డి, బాలంబిక్షం, మరుపాకల ప్రభాకర్ రెడ్డి, దొడ్డినర్సింహ్మా, వంపు శివశంకర్ ,గదారి రాంబాబు, పానుగుళ్ల శంకర్, దొడ్డి యాదయ్య, వనం శంకర్, గుంటి నరేష్, గ్రామ ప్రజలు పాల్గొని వారికి అభినందనలు తెలియజేశారు.

# వర్షాలు విరివిగా పడాలని అఖండ దీపం

**నార్కట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 26**
మండలంలోని షాపల్లి గ్రామంలో వర్షాలు పడాలని, విరివిగా పంటలు పండాలని, గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా వర్ధిల్లాలని ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం శ్రావణమాసంలో ఆంజనేయస్వామి అఖండం ప్రారంభమై నేటికీ మండలం (41)రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా ఆంజనేయస్వామికి అభిషేకము, అర్చన, మహా నివేదన, భక్తులకు తీర్థ ప్రసాదములను వంశపారంపర్య అర్చకులు కారంపూడి నరసింహాచార్యులు ఆధ్వర్యంలో అందజేశారు. శ్రీ కమలాద్రి భజన మండలి సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యాదిరెడ్డి ,చంద్రయ్య , ముకుందం, నరసింహ, వెంకన్న ,అంజనేయులు, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

